విజేత కాంపిటీషన్స్

డిసెంబర్ 2006 రూ.15

# కంప్యూటర్ ఎరా

గూగుల్ ఎర్త్

ఎంపీ3 ట్యాగ్స్

లైటింగ్ తక్కువగా ఉందా?



## యూజర్ రైట్స్ పర్మిషన్స్


Avid pinnacle Liquid 7
SIMPLE
POWERFUL
PROFESSIONAL
Video Editing
Includes 650+ Indian Effects
Multi Format Video Editing on single time-line.
MPEG 2 Capturing & Editing.
Plug and Play breakout box has analog, digital component I/O with surround audio support.
HDV Capture with native Real-time HDV Editing.
Multi Camera Editing support.
Simultaneous Editing & Capturing.
New easy interface to minimize.
Rs.39,900/- only
Real-time & Multi Format Editing with SmartRT Powered Real time Effects and integraged VCD/DVD Authoring
iPod Nano
iPod Video
iPod Skin
2 GB
4 GB
30 GB
80 GB
FM Transmitter
Universal Dock Connector
Apple Remote
Avid pinnacle
Events Pro
Version 10
Digital Cameras
I pod shuffle 512
Now Rs.14,000/- Only
Finger Print Door Lock
Day and Night Wireless Vision Cameras
...Into Amazing Movies
Authorised Pinnacle Distributors for A.P & Tamilnadu
MULTIMEDIA SYSTEMS
332, 3rd Floor, Chenoy Trade Centre, Parklane, Secunderabad - 003.
Tel & Fax: 91-40-66318907/8.
#95, Chenoy Trade Centre, Parklane, Secunderabad - 003
Phones: 66382346, 66385729,
Mobile: 98490 43258.
for further details contact
e-mail: sharmachanchal@yahoo.com
pinnacle SYSTEMS
WWW.Pinnaclesys.com/asia
Resellers: Hari Computer Centre, 1-4-192, Kalasiguda, Opp.Kamakshi Temple, Behind Minerva Complex & Swapnalok, Secunderabad - 500 003. Ph: 98490 99125, 27816442.
TOTAL MULTIMEDIA SOLUTIONS

# ఎడిటింగ్ రంగంలో 'సంచలనం'

## ఎడిట్‌పాయింట్



### వారి రియల్‌టైమ్ ఎడిటింగ్ కార్డ్

## SATYA Wedding Pro



తెలుగు వారి కోసం తెలుగుదనం ఉట్టిపడేలా ఎన్నో తెలుగు యానిమేషన్లు, తెలుగు ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్‌లతో మీ ముందుకు వచ్చింది.

**SATYA WEDDING PRO ప్రత్యేకతలు**

1. CD, DVD, MPEG-4, WMV, DVIX, DV-AVI ఇలా 6 రకాల ఫార్మట్‌ని కాప్చర్ చేస్తుంది.
2. VCR, S-VIDEO, DV- ఇన్ మరియు అవుట్
3. మీరు ఏ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వాడినా రియల్ టైమ్ TV OUT
4. రికార్డింగ్ క్వాలిటీ
5. DVD లను మెనూల వారిగా క్రియేట్ చేయడం
6. CD-DVD రియల్ టైమ్
7. ఇంటర్‌నెట్ కోసం వీడియో స్ట్రీమింగ్
8. PAL లేదా NTSC కాప్చర్
9. PAL నుండి NTSC-NTSC నుండి PAL కన్వర్ట్ చేయడం
10. ఆడియో డబ్బింగ్ చేసి CD, DVD, VCR కి అందించడం
11. రెడీమేడ్ సాంగ్ కంపోజ్
12. టైటిల్స్ 3D లో అందించడం
13. ఫుల్ మిక్సింగ్ చేసిన తరువాత రియల్ టైమ్‌కు ఎక్స్‌పోర్టింగ్
14. డ్రాప్ ఫ్రేమ్స్ లేకుండా వీడియో రికార్డింగ్
15. కావలసిన పిక్చర్ కాప్చర్‌లో స్టిల్ చేసుకొనే సదుపాయం

**Special Offer**

1. Intel Mother Board
2. Duble Prosser
3. 512MB X 2 RAM DDR2
4. 400 Watts Cabinet
5. 500GB Seget HDD
6. ATI PCI XPress
7. M.M. Key Board
8. Optical mouse
9. 4:1 4000 sat's Speaker
10. DVD Writer
11. Satya Wedding Pro.

**With LCD Monitor Rs.65000/-**

**HFX 4.0. MATROX, CANOPUS, AVID. 7, STUDIO.9, PREMIER, 1399, FIREWIRE**

యూజర్ కోసం

సరికొత్త ఎఫెక్ట్స్ ...

న్యూ గ్రాఫికల్ యానిమేషన్

**VOL. 6**

**సెల్‌ఫోన్ బ్యాటరీలు**

**ప్యానెల్‌లు, చార్జర్‌లు,**

**DATACABLE**

**అన్ని రకాల స్పేర్ పార్ట్స్**

**ఇప్పుడు హోల్‌సేల్‌గా**

**Rs. 1250/- PAY చేసి మెంబర్ అవ్వండి. ప్రతి నెల HFX NEW CD పొందండి.12 నెలల వరకు**

సలహాలకు - సందేహాలకు - 24 గం॥ 040-66498649, 39108649. www.editpoint.net E-mail : edipoint@india.com Cell: 9849598649

**Edit Point**

Shop No.9, 1st Floor, beside Murali Electronics, Srinath Commercial Complex, Near Chandana Bros., Patney Centre, Secunderabad. Pin:500 003

B.O.: Naidus Kala Nilayam, Opp: Kranthi Transport; H.No.: 46-13-34, Nehru Market Road, Manda Vari Street Dondaparthi, Visakhapatnam - 16.

Ph: 08916668649 Cell: 9849806649 (G. Suresh) Cell: 9849558649 (M. Mallesh)

# కంప్యూటర్ ERA

సంపుటి: 6 సంచిక: 3, డిసెంబర్, 2006, రూ.12/- ఎడిటర్ : బండ్ల లావణ్య
బండ్ల పబ్లికేషన్స్ : 2-2-1133/7/1, న్యూనల్లకుంట, హైదరాబాద్-44. ☎ Off : 27673494, 27626336
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 2-2-1130/24/1/D/1, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్ రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్ - 44.


## ఎక్కడికీ ప్రస్థానం?

పసి మొహాల్లో దోబూచులాడవలసిన ఆనందాతిరేకాలూ.. యువ హృదయాల్ని ఓలలాడించే భావోద్వేగ తరంగాలూ.. అచ్చ తెలుగు ఆడపిల్ల మోములో మెదలాడాల్సిన ముగ్ధత్వం.. పరిపూర్ణతకు మారుపేరుగా నిలవలసిన మధ్యవయస్కుని హుందాతనం.. జీవితపు ప్రతి మజిలీ స్పృశించామన్న ముదుసలుల సంతృప్తి .. ఇంటి లోగిళ్లలో విరబూయాల్సిన నవ్వుల పువ్వులు.. మనుషుల మనసుల్లో మూర్తీభవించాల్సిన మానవత్వం.. పర్వదినాల్లో పరిఢవిల్లవలసిన భక్తిభావం.. గృహస్థు చూపించాల్సిన ఆతిథ్యం.. రాజకీయంలో నైతికత్వం.. వైద్యుల్లో సేవాభావం.. మన మోముపై మెదలాడవలసిన చిరునవ్వు.. అన్నీ.. క్రమేపీ అన్ని అనుభూతులూ హరించుకుపోతున్నాయి. ప్లాస్టిక్ పువ్వులు.. కృత్రిమ నవ్వులు.. హంగులు, ఆర్భాటాలూ.. డాబులూ దర్పాలూ.. మేకపోతు గాంభీర్యాలు.. అపార్థాలు, అహంకారాలు, అభిజాత్యాలు.. ఫాల్స్ ప్రిస్టేజీలు.. ఈర్ష్యలూ.. స్వార్థాలూ.. సకల కల్మషాలూ మనసుల్ని ఆవరిస్తున్నాయి. యంత్రాల మధ్య యంత్రాల్లా పనిచేస్తున్నాం.. మనం మనం సృష్టించుకున్న డబ్బు చుట్టూనే పరిభ్రమిస్తున్నాం.. అనుబంధాలూ.. ఆత్మీయతలు నాలికపైనే నర్తిస్తున్నాయి తప్ప హృదయాంతరాళాల్లో జనించడం లేదు. ఎక్కడైనా మనసున్న మనుషులు ఉంటే వారిని 'చేతగానివారిగా' హేళన చేస్తున్నాం. ఏ ప్రశాంత క్షణమైనా.. మది పొరల్లో ఒదిగిపోయిన జ్ఞాపకాల దొంతరల్లోకి తొంగి చూడండి.. ఎన్ని చట్రాల మధ్య మనల్ని మనం ఇరికించుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నామో? ఆ చట్రాల మధ్య నలిగేటప్పుడు మనసుపడిన మూగవేదనని భౌతిక ప్రయోజనాల కోసం తొక్కిపెట్టుకున్నామో? మనసుని ఇరుకుచేసుకుంటూ మనం కోల్పోయిన మధుర క్షణాల్ని సజీవంగా మళ్లీ అనుభవించగలమా? యాంత్రికమైన జీవితంలో యంత్రాలకు.. మనకూ మధ్య ప్రత్యేకతని చాటడం ప్రస్తుత మన ఆలోచనా విధానంలో, జీవన సరళిలో సాధ్యమా? మస్తిషంలో ముద్రవేసుకుపోయిన కృత్రిమపు విలువలు, ప్రాధాన్యతలు, హంగులను పారదోలగలమా? మనకు మనం అంతర్ముఖులమై ఓసారి మనసు పొరలకు చెదలు దులిపి విశ్లేషించి చూద్దామా...!!

మీ

నల్లమోతు శ్రీధర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
**నల్లమోతు శ్రీధర్**

### విషయసూచిక


- Google Earth -4
- విండోస్ రిజిస్ట్రీ -5
- MP3 Tags ఎడిటింగ్ -8
- సరికొత్త సాఫ్ట్‌వేర్లు -9
- Gmail వాడుతున్నారా -11
- సిస్టమ్ సమస్యలకు విరుగుడు -12
- డిటిపి నేర్చుకుందామా -14
- పాత సంచికలు కావాలా -16
- స్మాల్ థింగ్స్ -19
- యూజర్ ఎకౌంట్లు, పర్మిషన్లు (ప్రత్యేకవ్యాసం) -21
- ఎనీ డౌట్స్ ప్లీజ్ -32
- అడోబ్ ఫొటోషాప్ -34
- లైటింగ్ తక్కువగా ఉందా -36
- పోర్టబుల్ పవర్ -37
- సెల్ కాలమ్ -39
- పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి -41
- మైక్రోసాఫ్ట్ విండోస్ -43
- పిసి ట్రబుల్ షూటింగ్ -45
- పదాలు చెప్పే కథలు -47
- రీడర్స్ టాలెంట్ టెస్ట్ -48



**సంవత్సర చందా రూ. 160/-**
**విడిప్రతి - రూ. 12/-**

సం॥ర చందాదారులకు 65 రూపాయల విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్‌బుక్ ఉచితంగా పంపబడుతుంది.

**చందా పంపవలసిన చిరునామా...**

***BANDLA PUBLICATIONS***
2-2-1130/24/1/D/1, 305, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్ - 44.

Computer Era పేరిట DD/MO పంపవద్దు.

పాత సంచికలు, చందా కట్టడానికి, కాపీ మిస్ అయినపుడు సంప్రదించవలసిన చిరునామా:
2-2-1130/24/1/D/1, 305, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్ - 44. ఫోన్ నెం. 27673494, 98480 43787

సిడిలు, క్లాస్‌ల వివరాల కోసం:
**9848227008**

*Cover Design*
M.R. Choudary



# GOOGLE EARTH

'తాతా కంప్యూటర్లో మన ఇల్లు, పురులు, సూర్యలంక సముద్రపు ఒడ్డు కన్పిస్తున్నాయే' అంటూ ఓ మనుమడు చెబుతుంటే ఆ తాత మొహంలో సంభ్రమం కొట్టొచ్చినట్లు కన్పించింది ఈ మధ్య ఓ ఫంక్షన్‌కి వెళ్లినప్పుడు! Google Earth, Wikipediaల పుణ్యమా ప్రపంచంలోని ఏ మారుమూల ప్రదేశం గురించైనా క్షణాల్లో ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుసుకోవడం సాధ్యపడుతోంది.

## ఎక్కడి లభిస్తుంది, ఎంత సైజ్ ఉంటుంది?

Google Earth అనేది ఓ ఉచిత సాఫ్ట్‌వేర్. 11MB సైజ్‌గల ఈ ప్రోగ్రామ్‌ని http://earth.google.com అనే సైట్ నుండి పొందవచ్చు. ఫ్రీవెర్షన్‌ని డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు ఓ రిజిస్ట్రేషన్ ఫారంని నింపి యూజర్‌నేమ్, లైసెన్స్‌కీలను పొందాలి. Google Earthని నెట్‌కి కనెక్ట్ చేసే సమయంలో వీటిని తెలియజేస్తేనే లాగిన్ అవుతుంది.



## ఎలా ఎక్స్‌ప్లోర్ చేయాలి?

Google Earth ప్రోగ్రాన్‌ని రన్ చేసిన వెంటనే ప్రక్క చిత్రంలోని విధంగా ఓ globe గుండ్రంగా తిరుగుతూ మన ముందుకు వస్తుంది. ఆ గ్లోబ్‌లో ఏ ప్రదేశం వద్ద అయినా మౌస్‌ని ప్రెస్‌చేసి పట్టుకుని మీకు కావలసిన దేశం వచ్చేటంతవరకూ కుడి, ఎడమ వైపులకు మౌస్‌ని డ్రాగ్ చేస్తూ వెళ్లండి. ఇప్పుడు మీకు కావలసిన దేశం వచ్చిన తర్వాత Mapకి క్రింది భాగంలో క్రింది చిత్రంలోని



విధంగా కన్పించే కంట్రోళ్లని ఉపయోగించి ఆ దేశంలోని ఇతర నగరాలు, పట్టణాలని ఎక్స్‌ప్లోర్ చేసుకుంటూ వెళ్లాలి. ఉదా.కు.. ఇండియానే తీసుకుంటే కొద్దిగా జూమ్ చేసినప్పుడు New Delhi, Mumbai, Hyderabad వంటి నగరాల పేర్లు కన్పిస్తాయి. వాటిలో ఏదైనా నగరాన్ని సెంటర్ పొజిషన్‌లోకి తెచ్చుకుని.. ఆ నగరాన్ని జూమ్ చేసుకుంటూ వెళితే ఆ నగరంలోని వివిధ ప్రాంతాల పేర్లు కన్పిస్తుంటాయి. హైదరాబాద్‌ని జూమ్‌చేస్తే హుస్సేన్‌సాగర్, అమీర్‌పేట, ఎల్.బి.స్టేడియం.. వంటి వివిధ ప్రదేశాల పేర్లు వస్తాయి. వాటిలో ఏదైనా ప్రదేశాన్ని ఎంచుకుని జూమ్ చేసుకుంటూ వెళితే ఆ ప్రదేశం పరిసర ప్రాంతాలు, భవనాలు, రోడ్లు ఉపగ్రహచిత్రం రూపంలో చూపించబడతాయి. మన రాష్ట్రంలోని చిన్న చిన్న పట్టణాల రూపురేఖలని సైతం Google Earth ప్రోగ్రామ్ ద్వారా ఎక్స్‌ప్లోర్ చేసుకోవచ్చు.

## చిటికెలో కావలసిన ప్రదేశాన్ని చూడాలా?

Globe బొమ్మని జూమ్ చేస్తూ కావలసిన ప్రదేశానికి చేరుకోవడం కష్టంగా ఉందా.. అయితే Google Earth ప్రోగ్రామ్‌లోని Fly To అనే బాక్స్‌లో మీరు ఏ నగరాన్ని చూడాలనుకుంటున్నారో దాని పేరుని టైప్ చేయండి.




ప్రముఖ ప్రాంతాలని సందర్శించడానికి ఇది సులభంగా ఉంటుంది. ప్రపంచంలోని ప్రముఖ ప్రదేశాలకు సంబంధించిన అదనపు సమాచారాన్ని సైతం Google Earth ద్వారా పొందవచ్చు. ఏదైనా ప్రముఖ ప్రదేశానికి బ్రౌజ్ చేసేటప్పుడు అక్కడికి దగ్గరలో హైవేలు, రెస్టారెంట్లు, లాడ్జ్‌లు, బ్యాంక్‌లు, రిటైల్‌షాప్‌లు, ఫార్మసీలు, పార్క్‌లు వంటి ఎలాంటి వనరులైనా ఉన్నాయేమో తెలుసుకోవడానికి అవకాశముంది. దీనికిగాను Google Earth ప్రోగ్రామ్‌లో Layers అనే ప్రదేశం వద్ద కావలసిన అంశాలని ఎంచుకుంటే సరిపోతుంది. వివిధ ప్రదేశాన్ని బ్రౌజ్ చేసేటప్పుడు పలురకాల సింబల్స్ రూపంలో అవి చూపించబడతాయి.




## థర్డ్‌పార్టీ ప్లగ్‌ఇన్‌లు సైతం లభిస్తున్నాయి..

Google Earth ప్రోగ్రామ్‌లో ఉన్న సదుపాయాలు సరిపోవడం లేదా.. అయితే www.googleearthhacks.com అనే వెబ్‌సైట్‌లో అదనపు మ్యాప్‌లు, ఫొటోలు లభించడంతోపాటు ఈ ప్రోగ్రామ్‌ని ఉపయోగిస్తున్న ఇతర యూజర్ల అభిప్రాయాలూ తెలుసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలను తెలుసుకోవడానికి Google News స్టోరీలు, Earth చిత్రాలు చూసీచూసీ విసిగిపోయి కొద్ది భిన్నంగా వేరే గ్రహం చిత్రాలు చూడాలనుకుంటే Jupiter గ్రహం యొక్క చిత్రాలను చూపించే ప్లగ్‌ఇన్ వంటివి ఎన్నో ఈ సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవడానికి సిద్ధంగా లభిస్తున్నాయి. ●

## Orkutలో చట్టవిరుద్ధమైన కమ్యూనిటీలు

ఇంటర్నెట్‌లోని సమాచారం చట్టబద్ధంగా ఉండాలి. నెట్‌లో పొందుపరచమడే సమాచారం విభిన్న దేశాల్లోని నెట్ యూజర్లచే అప్‌లోడ్ చేయబడడం వలన ఏ దేశపు చట్టాల పరిధిలో ఆ సమాచారం నియంత్రించబడాలన్నది ప్రశ్నార్థకం అవుతోంది. దీనివల్ల అనేక తలనొప్పులు తలెత్తుతున్నాయి. ఉదా.కు.. ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన Orkut ఆన్‌లైన్ కమ్యూనిటీ నెట్‌వర్క్‌నే తీసుకుంటే.. ఇందులో We Hate India పేరిట దాదాపు వందమంది మెంబర్లతో కూడిన గ్రూప్ ఒకటి ప్రారంభించబడింది. ఇందులో భారత జాతీయ పతాకాన్ని తగలబెడుతున్న చిత్రం పొందుపరచబడింది. ఈ విషయం కోర్టు దృష్టికి వెళ్లిన వెంటనే కోర్టు Orkut కమ్యూనిటీ నెట్‌వర్క్‌ని నిర్వహిస్తున్న Googleకి నోటీసు ఇవ్వడం జరిగింది. దానితో ఆ కమ్యూనిటీ గ్రూప్ నుండి ఫొటోని తొలగించారు. ఇలాంటి ఎన్నో సంఘటనలు మన చట్టాలకు వ్యతిరేకంగా ఇంటర్నెట్‌పై తటస్థిస్తుంటాయి. అలాంటి వాటిని అడ్డుకోవడం ప్రభుత్వాలకు పెద్ద సవాల్‌గా మారుతోంది.

**A1 RoboForms వంటి సాఫ్ట్‌వేర్లని ఉపయోగించడం ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఫారాలను సులభంగా నింపి submit చేసుకోవచ్చు.**




విండోస్ రిజిస్ట్రీలోని చిట్టిచిట్కాలు ఇవిగో..

## వివిధ సెర్చ్ ఆప్షన్లని సెట్ చేయాలంటే..

XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో Search ఆప్షన్ ద్వారా మనం ఏదైనా ఫైళ్లని వెదికేటప్పుడు hidden ఫైళ్లని వెదకాలా, case sensitiveని అనుమతించాలా వంటి వివిధ అంశాలని సెట్ చెయ్యడానికి రిజిస్ట్రీలో HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Explorer అనే విభాగంలోకి వెళ్లి కొత్తగా CaseSensitive, IncludeSubFolders, SearchHidden, SearchSlowFiles, SearchSystemDirsల పేరిట ఐదు DWORD వేల్యూలని క్రియేట్ చేసి




ఏయే అంశాలను మీరు ఎనేబుల్ చెయ్యదలుచుకుంటే ఆ అంశానికి 1 అనే విలువను ఇవ్వాలి. హిడెన్ ఫైళ్లనీ, సిస్టమ్ డైరెక్టరీలనూ వెదకబడేలే కూడా పైన సెట్టింగులు ఉన్నాయి చూడండి. చివరిగా పిసి రీస్టార్ట్ చేస్తే మనం చేసిన మార్పులు అమల్లోకి వస్తాయి.

## డివిడి ప్లేయర్‌ని డిసేబుల్ చేయడమిలా..

మనం XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగిస్తున్నట్లయితే ఆల్రెడీ మన సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న డివిడి ప్లేయర్‌ని డిసేబుల్ చెయ్యడానికి.. ఒకవేళ ఆల్రెడీ డిసేబుల్ అయిపోయి ఉన్నట్లయితే దాన్ని మళ్లీ ఎనేబుల్ చెయ్యడానికి రిజిస్ట్రీ ద్వారా ఓ మార్గముంది. రిజిస్ట్రీలో HKEY_CURRENT_USER\Software\Microsoft\MediaPlayer\Player\Settings అనే విభాగంలోకి వెళ్లి EnableDVDUI పేరిట కొత్తగా ఓ స్ట్రింగ్‌వేల్యూని క్రియేట్‌చేయండి. ఇప్పుడు డివిడి ప్లేయర్‌ని డిసేబుల్ చెయ్యలంటే No అనీ.. ఆల్రెడీ డిసేబుల్ చేయబడి ఉన్నదాన్ని ఎనేబుల్ చేయాలంటే Yes అనీ విలువ ఇవ్వండి.




## IEలోని Error Reportingని తీసేయడం

ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు ఆన్‌లైన్ స్క్రిప్టులు, BHOల మూలంగా IE క్రాష్ అయినట్లయితే IEలోని Error Reporting అనే




సదుపాయం ప్రాబ్లెమ్ రిపోర్ట్‌ని మైక్రోసాఫ్ట్‌కి పంపించమంటారా అని కోరుతుంది. ఈ ఫీచర్ వద్దనుకుంటే రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Internet Explorer\Main అనే విభాగంలోకి వెళ్లి IEWatsonEnabled పేరిట DWORD వేల్యూని క్రియేట్‌చేసి దానికి 0 అనే విలువ ఇవ్వండి. అదే ప్రదేశంలో మళ్లీ IEWatsonDisabled పేరిట మరో DWORD వేల్యూని క్రియేట్‌చేసి దానికి 1 అనే విలువని ఇస్తే ఇకపై ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ Error Reporting డిసేబుల్ చేయబడుతుంది. అలాగే మొదటి విలువకు 1 అనీ, రెండు DWORDకి 0 అని ఇస్తే ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్ ఎర్రర్‌రిపోర్టింగ్ సదుపాయం తిరిగి ఎనేబుల్ చేయబడుతుంది.

## EXE ఫైళ్లూ అటాచ్‌మెంట్లుగా పంపేలా..

మీ Gmail ఎకౌంట్ ద్వారా EXE, DLL, OCX, COM, BAT, ZIP, TAR, TGZ, TAZ, .Z, .GZ వంటి ఎక్స్‌టెన్షన్ నేమ్‌లు ఉన్న ఫైళ్లని అటాచ్‌మెంట్లుగా పంపించడానికి వీలుపడదని ఇప్పటికే గ్రహించే ఉంటారు. పై ఎక్స్‌టెన్షన్ నేమ్‌లకు చెందిన ఏదైనా ఫైల్‌లోని మెయిల్ మెసేజ్‌తోపాటు అటాచ్‌మెంట్‌గా జతచేసిన వెంటనే.. ముందు ఆ ఫైల్ GMail సర్వర్‌కి పూర్తిగా అప్‌లోడ్ చేయబడుతుంది. అప్‌లోడింగ్ పూర్తయ్యాక సర్వర్‌లోని ఏంటీవైరస్ ప్రోగ్రామ్ మనం అనుకున్నట్లు ఫైల్ మొత్తాన్నీ స్కాన్ చేయదు. కేవలం ఎక్స్‌టెన్షన్ నేమ్‌ని చూసి అది EXE ఫైల్ అని గుర్తించగానే 'This is an executable file. For security reasons, Gmail does not allow you to send this type of file' అనే మెసేజ్ చూపిస్తుంది. ఆ మెసేజ్ కన్పించగానే నిరుత్సాహపడకండి. మీరు ఏ EXE ఫైల్‌నైతే పంపించదలుచుకున్నారో DOS ద్వారా దాని ఎక్స్‌టెన్షన్ నేమ్‌ని JPGగా మార్చి ఇప్పుడు ఆ ఫైల్‌ని GMail ద్వారా ఎంచక్కా పంపించుకోవచ్చు. WinRARతో కంప్రెస్ చేసిన ఫైళ్లనీ పంపుకోవచ్చు.




USB పోర్ట్‌లకు కనెక్ట్ చెయ్యబడే డిజిటల్ కెమెరా, బ్లూటూత్ వంటి పరికరాలు Safely Remove Hardwareగా పిలవబడతాయి.

## IE నుండి ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అవడం

ఒక నిర్దిష్టమైన సమయం తర్వాత Internet Explorer ప్రోగ్రామ్ నుండి ఆటోమేటిక్‌గా డిస్‌కనెక్ట్ అయ్యేలా రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్ ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చు. రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\System\CurrentControlSet\Services\LanmanServer\Parameters అనే విభాగంలోకి వెళ్లి Autodisconnect పేరిట ఆల్రెడీ ఉండే binaryని వేల్యూని వెదికిపట్టుకోండి. అది లేకపోతే క్రియేట్‌చేయండి.




ఇప్పుడు దానికి ఎంత సమయం తర్వాత డిస్‌కనెక్ట్ అవ్వాలో టైమ్‌ని పేర్కొనండి. Binary విలువలపై అవగాహన లేనివారు hexadecimal సంఖ్యారూపంలో విలువ ఇవ్వడం మంచిది.

## బూట్ డిస్క్ డీఫ్రాగ్‌ని ఎనేబుల్ చేయాలంటే..

సహజంగా WinXP ఆపరేటింగ్ సిస్టమ్‌లో ముఖ్యమైన బూటబుల్ ఫైళ్లనీ, డేటాఫైళ్లు, ఫోల్డర్లని OS బూటింగ్ సమయంలో వేగంగా లోడ్ అయ్యే విధంగా హార్డ్‌డిస్క్‌లోని ముందు భాగాలకు తరలించే




Automatic Bootdisk Optimization అనే సదుపాయం పొందుపరచబడి ఉంటుంది. డీఫాల్ట్‌గా ఇది ఎనేబుల్ చేయబడి ఉండడం వల్ల XP ఇంతకుముందు వెర్షన్ల ఆపరేటింగ్ సిస్టమ్‌ల కన్నా వేగంగా బూట్ అవుతుంటుంది. ఒకవేళ ఇది డిసేబుల్ చేయబడి ఉన్నట్లయితే తిరిగి ఎనేబుల్ చెయ్యడానికి రిజిస్ట్రీలో సెట్టింగ్ లభిస్తోంది. HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Dfrg\BootOptimizeFunction అనే ప్రదేశంలో కుడిచేతి వైపు Enable పేరిట ఓ String ఎంట్రీని క్రియేట్‌చేసి దానికి Y అనే విలువ ఇస్తే సరిపోతుంది. బూటింగ్ ఫైళ్లు వేగంగా లోడ్ చెయ్యబడతాయి.

## అదనంగా ఏమైనా టైమ్ సర్వర్ సెట్ చేయడం

విండోస్ System Trayలో చూపించబడే టైమ్ ఇంటర్నెట్‌పై మనం పేర్కొన్న టైమ్‌సర్వర్లకి కనెక్ట్ అయి అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఆటోమేటిక్‌గా సర్దుబాటు చెయ్యబడేలా కాన్ఫిగర్ చేసుకోవచ్చు. డీఫాల్ట్‌గా time.windows.com, time.nist.gov అనే రెండు టైమ్ సర్వర్లు లభిస్తుంటాయి. అదనంగా ఏమైనా జతచేయాలంటే H




KEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\DateTime\Servers అనే విభాగంలోకి వెళ్లి కొత్తగా ఓ string వేల్యూని క్రియేట్‌చేసి.. modify అనే ఆప్షన్ ద్వారా దానికి మనం జతచెయ్యదలుచుకున్న కొత్త టైమ్ సర్వర్ యొక్క వెబ్‌సైట్ అడ్రస్‌ని ఇవ్వవలసి ఉంటుంది. ఇప్పుడు ControlPanel>Date/Time Settings బాక్స్‌లో మనం జతచేసిన టైమ్‌సర్వర్ పేరు వస్తుంది. ●

### యాక్టివేషన్‌ని బ్యాకప్ తీసుకోవడమెలాగంటే?

ఆల్రెడీ Product Activate చెయ్యబడి ఉన్న XP సిస్టమ్‌ని Repair చెయ్యవలసి వచ్చినప్పుడు repair తర్వాత మళ్లీ యాక్టివేట్ చేయవలసిన పనిలేకుండా ఉండాలంటే, రిపేర్ చెయ్యడానికి ముందే Windows\System32 ఫోల్డర్‌లో ఉండే wpa.dbl అనే ఫైల్‌ని ఫ్లాపీలోకి బ్యాకప్ తీసుకుని XP Repair పూర్తయిన తర్వాత Minimal Safe మోడ్‌లో సిస్టమ్‌ని బూట్‌చేసి Windows\System32 ఫోల్డర్‌లోకి వెళ్లి అందులో ఆల్రెడీ ఉండే wpa.dbl ఫైల్‌ని wpa.noact పేరిట రీనేమ్‌చేసి ఇప్పుడు ఫ్లాపీలో బ్యాకప్ తీసుకున్న wpa.dbl ఫైల్‌ని ఆ windows\system32 లోకి కాపీ చేయండి. దీనితో XPని మరోమారు యాక్టివేట్ చేయవలసిన బాధ తప్పుతుంది.

## మెయిల్ చదివిందీ లేనిదీ తెలుసుకోడమెలా?

మనం మన స్నేహితులకు పంపించే మెయిల్స్‌ని వారు రిప్లై ఇచ్చేవరకూ వారు వాటిని చదివినదీ, లేనిదీ అర్థం కాదు. అయితే ఓ చిన్న చిట్కాని పాటించడం ద్వారా మనం పంపించిన మెయిల్ మెసేజ్‌ని వారు ఎప్పుడు చదివినదీ.. వారికి తెలియకుండానే మనం ఓ రిపోర్ట్ ద్వారా పొందవచ్చు. అదెలాగంటే.. www.statcounter.com అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఉచిత ఎకౌంట్‌ని రిజిస్టర్ చేసుకోండి. ఇప్పుడు install code ఆప్షన్లలోకి వెళ్లి invisible tracking button and HTML only counter అనే ఆప్షన్‌ని ఎంచుకున్న వెంటనే statecounter.com వెబ్‌సైట్ మనకు ఓ HTML image snippetని అందిస్తుంది. ఇప్పుడు మనం Google, Yahoo వంటి మెయిల్ ఎకౌంట్ల ద్వారా మెసేజ్‌ని కంపోజ్ చేసేటప్పుడు HTML ఫార్మేట్‌లో మెసేజ్ పంపబడేలా సెట్ చేసుకుని ఆ HTML పేజీలో ఇంతకుముందు డౌన్‌లోడ్ చేసుకున్న snippetని ఎంబెడ్ చేయండి. అంతే.. మీ ఫ్రెండ్ మీరు పంపిన మెసేజ్‌ని ఓపెన్ చేసిన వెంటనే.. అతనికి ఏమాత్రం అనుమానం రాకుండా మెసేజ్ ఓపెన్‌చేసిన తేదీ, టైమ్ వివరాలు మనకు వచ్చేస్తాయి.

**System Properties ద్వారా హార్డ్‌వేర్ సెట్టింగులు మార్చేటప్పుడు Hardware Profileని అదనంగా కాపీ చేసుకోవడం ఉత్తమం.**


FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్
పోలీస్ - సబ్ ఇన్‌స్పెక్టర్స్ & కానిస్టేబుల్స్
4 BOOKS PACKAGE
విజేతకాంపిటీషన్స్
సబ్ ఇన్‌స్పెక్టర్స్
SUB-INSPECTORS
4 BOOKS PACKAGE
MODEL PAPER
4 BOOKS Rs.499/-
ఇంగ్లీష్
ENGLISH
అర్థమెటిక్
(Arithmetic)
టెస్ట్ ఆఫ్ రీజనింగ్
(Test of Reasoning)
మెంటల్ ఎబిలిటి
(Mental Ability)
జనరల్ స్టడీస్
GENERAL STUDIES
Pages: 1328 Rs.499/-
WORK BOOK
పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్స్
Pages: 832 Rs.269/-
EVER LATEST
కరెంట్ అఫైర్స్
Pages: 192 Rs.39/-
పోలీస్ కానిస్టేబుల్స్
POLICE CONSTABLES
Pages: 416 Rs.169/-
పోలీస్ కానిస్టేబుల్స్
MODEL PAPERS
PREVIOUS PAPERS
HOW TO PREPARE ?
Rs.79/-
పుస్తకాలు అన్ని ప్రముఖ బుక్‌స్టాల్స్‌లో లభించును. పోస్టులో పొందగోరువారు పుస్తకం ఖరీదుతోపాటు రూ.20(పోస్టేజి) అదనంగా ఎమ్.ఓ చేయవలెను.
BANDLA PUBLICATIONS, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell:9848043787

M.R. Choudary



# MP3 Tags ఎడిటింగ్

సిడి ప్లేయర్లో పాటల్ని ప్లే చేసేటప్పుడు ప్లేయర్ యొక్క LCD స్క్రీన్పై పాటపేరు, ఆర్టిస్ట్ పేరు, ట్రాక్ నెంబర్ వంటి వివరాలు స్క్రోల్ అవుతుంటాయి కదా! ఆడియో ఫైల్తోపాటు ఆ టెక్స్ట్ సమాచారాన్ని ఎలా పొందుపరుస్తారన్నది తెలుసుకోవాలనుకుంటున్నారా? పాటలకు సంబంధించిన సమాచారాన్ని క్లుప్తంగా Tag అనే పేరుతో పిలుస్తారు. కొత్త బట్టలకు వాటి ధర, కలర్ వంటి వివరాలతో tag ఎలా తగిలించబడి ఉంటుందో అలా MP3 పాటలకు సంబంధించిన Artist పేరు, Track number, Alubm, Year, Comment, Genre వంటి వివరాలను పాటతోపాటు స్టోర్ చేసుకోవచ్చు. దీనికి కావలసిందల్లా మన హార్డ్డిస్క్లో MP3 పాటలు, MP3-Tag it అనే ఓ 1.5MB సైజ్ గల సాఫ్ట్వేర్! నెట్లో ఇది లభిస్తుంది.

**పాటల కోసం హార్డ్డిస్క్ని స్కాన్ చేయండి..** MP3-Tagit సాఫ్ట్వేర్ని ఓపెన్ చేసిన వెంటనే Tagit అనే విభాగంలో ఎడమచేతి వైపు మన కంప్యూటర్లోని వివిధ డ్రైవ్ల వివరాలు కన్పిస్తుంటాయి.




ఏదైనా ఒక డ్రైవ్లోని అన్ని పాటల tagలను మార్చాలంటే డ్రైవ్లెటర్ని ఎంచుకుని ప్రక్కనే కన్పించే Scan అనే బటన్ని క్లిక్ చేయాలి. ఏదైనా ఒక ఫోల్డర్లోని పాటలకు మాత్రమే tagలను జతచెయ్యదలుచుకుంటే ఆ ఫోల్డర్ని ఎంచుకుని Scan బటన్ క్లిక్ చేయాలి. పాటల కోసం స్కానింగ్ పూర్తయిన తర్వాత ఆ డ్రైవ్/ఫోల్డర్లో కన్పించిన పాటలు, వాటికి ఆల్రెడీ tagలు ఉన్నట్లయితే వాటి వివరాలు క్రింది చిత్రంలోని వి




ధంగా MP3-Tagit ప్రోగ్రామ్లోని క్రింది భాగంలో చూపించబడతాయి. Tagలు ఏ రకంగా ఉన్నాయన్న దాన్ని బట్టి ఈ వివరాలు 4 రంగుల్లో కన్పిస్తాయి. Red కలర్లో ఉన్న పాటలకు tag సెట్ చేయబడి లేదని అర్థం. లైట్బ్లూ కలర్లో ఉండే పాటలు వెర్షన్ 1 Tagని కలిగి ఉన్నవిగా భావించాలి. చిక్కని ఆకుపచ్చ రంగులో ఉన్న పాటలు వెర్షన్ 2 Tagని కలిగి ఉన్నవిగా పరిగణించాలి. ఇక పోతే బ్రైట్గ్రీన్ కలర్లో ఉన్న పాటల్ని రీడ్-ఓన్లీ ఫైళ్లుగా భావించాలి. సిడి/డివిడి డ్రైవ్ల్లో స్టోర్ చేయబడిన ఉన్న పాటలు ఇలా కన్పిస్తాయి. వాటినీ ఎడిట్ చేయడం వీలుపడదు.

**టాగ్లను ఎడిటింగ్కి ఉపక్రమించండి..** డిస్క్ స్కానింగ్ పూర్తయి MP3-Tagit విండో క్రింది భాగంలో పాటల వివరాలు చూపించబడుతున్నప్పుడు.. ప్రతీ సాంగ్టైటిల్ ఎదురుగా ఉండే ఏ ఫీల్డ్లోనైనా మౌస్తో క్లిక్చేసి.. backspace కీ ద్వారా ఆల్రెడీ ఆ ఫీల్డ్లో ఉన్న సమాచారాన్ని డిలీట్చేసి కొత్తగా ఆ ఫీల్డ్కి మనం జతచేయదలుచుకున్న tagని టైప్ చేయాలి. మనం ఎంచుకున్న పాటకి అసలు tag లేకపోతే.. ఖాళీ ఫీల్డ్లలో క్లిక్చేసి కొత్తగా tagలు జతచేయాలి. ఇలా కావలసిన విధంగా tagలను ఎడిట్ చేసిన తర్వాత Save బటన్ని క్లిక్చేస్తే కొత్తగా మనం జతచేసిన సమాచారం పాటతోపాటు సేవ్ చేయబడుతుంది.

**టాగ్ల సెట్టింగులు మార్చడం..** Options అనే విభాగంలో స్క్రీ




న్పై ఏయే ఫీల్డ్లు ప్రదర్శించబడాలన్న సెట్టింగులు ఉంటాయి. అలాగే వెర్షన్ 1 టాగ్లను వెర్షన్ 2గా మార్చుకోవచ్చు కూడా! ●

## Tagల వెర్షన్లకు మధ్య వ్యత్యాసమేమిటి?

MP3 Tagలు (వీటినే ID3 అని కూడా అంటారు) వెర్షన్ 1,2 అని రెండు రకాలుగా ఉంటాయి. వెర్షన్ 1 టాగ్లలో గరిష్టంగా 30 అక్షరాలను మాత్రమే పొందుపరచగలం. అదే వెర్షన్ 2కి ఎలాంటి పరిమితీ లేదు. వెర్షన్ 1లో సాంగ్ టైటిల్, ట్రాక్నెంబర్, ఆర్టిస్ట్, ఆల్బమ్, ఇయర్, కామెంట్, జెనర్ వంటి వివరాలను మాత్రమే జతచేయగలం, అదే వెర్షన్ 2యితే వీటితోపాటు కంపోజర్, లాంగ్వేజ్ వంటి అదనపు డేటానీ జతచేయవచ్చు.

## IE7 ఆటోమేటిక్గా ఇన్స్టాల్ అవకుండా

మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా విడుదల చేసిన Internet Explorer 7 బ్రౌజర్ మరిన్ని అదనపు సదుపాయాలను కలిగి ఉంది. Auto Update ద్వారా మైక్రోసాఫ్ట్ వెబ్సైట్ నుండి తాజా అప్డేట్లని సిస్టమ్లో ఇన్స్టాల్ చేసుకునేటప్పుడు ఇతర patchలు, ఫిక్స్లతోపాటు IE7 కూడా డౌన్లోడ్ చేయబడి మన సిస్టమ్లో ఇన్స్టాల్ అవుతుంది. ఇలా దానంతట అదే మనం కోరకుండానే IE 7 సిస్టమ్లోకి డౌన్లోడ్ చేయబడకూడదనుకుంటే రిజిస్ట్రీలో చిన్నపాటి మార్పు చేయడం ద్వారా దానిని నిరోధించవచ్చు. Start>Run కమాండ్బాక్స్లో regedit అని టైప్చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్లోకి వెళ్లి.. HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Internet Explorer\Setup\7.0 అనే విభాగంలో కుడిచేతి వైపు DoNotAllowIE70 అనే పేరిట ఓ DWORD వేల్యూని క్రియేట్చేసి దానికి 1 అనే విలువను ఇవ్వండి. దీనితో మీరు Windows Update ద్వారా ఎన్నిమార్లు ఇతర ఫిక్స్లను డౌన్లోడ్ చేసుకుంటున్నా, మీ సిస్టమ్లో IE7 లేకపోయినా అది మాత్రం డౌన్లోడ్, ఇన్స్టాల్ చేయబడదు, ఇతర అంశాలు మాత్రమే వస్తుంటాయి.

XPలో Telugu సపోర్ట్ని add చేసుకున్నప్పుడు తెలుగు నుండి ఇంగ్లీష్కి మారడానికి Language Toolbar ఉపయోగపడుతుంది.

# సరికొత్త సాఫ్ట్‌వేర్లు

**పనికొచ్చే పలు సాఫ్ట్‌వేర్లను పరిచయం చేసే శీర్షిక!!**

## పలు ఆపరేటింగ్ సిస్టమ్‌లు ఉన్నప్పుడు..

120GB, 160, 200GB వంటి భారీ కెపాసిటీ హార్డ్‌డిస్క్‌ల వినియోగం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎక్కువమంది WinXP, Server 2003, Linux, Unix వంటి పలు ఆపరేటింగ్ సిస్టమ్‌లను ఉపయోగిస్తున్నారు. ఇలా వేర్వేరు OSలు ఒకే హార్డ్‌డిస్క్‌లో ఉన్నప్పు




డు వాటిలో ఏదీ బూటింగ్ ఆప్షన్ల నుండి మిస్ అవకుండా కాన్ఫిగర్ చేసుకోవడానికి Symantec BootMagic అనే సాఫ్ట్‌వేర్ ఉపయుక్తంగా ఉంటుంది. సిస్టమ్‌ని ఆన్ చేయగానే ఇది ప్రస్తుతం మన సిస్టమ్‌లో లభిస్తున్న ఆపరేటింగ్ సిస్టమ్‌ల పేర్లని చూపిస్తుంది. దీని సాయంతో డీఫాల్ట్ OS, Startup delay సెట్టింగులూ చేసుకోవచ్చు.

## 3GP ఫైళ్లని సాధారణ వీడియో ఫైళ్లుగా

మీవద్ద ఉన్న సినిమాలను 3GP ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకుని సెల్‌ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుని ప్రయాణాల్లో ఫోన్‌లోనే సినిమా




చూడాలనుకుంటున్నారా? అయితే Xilisoft 3GP Video Converter అనే ప్రోగ్రామ్ సాయంతో మీ పిసిలోని MPEG1, MPEG2, MPEG4, WMV, MOV, RM, DV, YUV వంటి అన్ని రకాల ఫార్మేట్లకి చెందిన వీడియో ఫైళ్లని ఈ ప్రోగ్రామ్‌తో 3GP ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకోవచ్చు. ఇకపోతే.. మీరు సెల్‌ఫోన్‌తో రికార్డ్ చేసిన వీడియో క్లిప్‌లను MPEG ఫైళ్లుగా కన్వర్ట్ చేయగలుగుతుంది. కూడా ఈ సాఫ్ట్‌వేర్! ఇలా 3GP ఫైళ్లని MPEGలోకి కన్వర్ట్ చేసుకుని సిడిలోకి ఎక్కించుకుని సిడిప్లేయర్‌లో ప్లే చేసుకోవచ్చు.

## ఆన్‌లైన్ కమ్యూనిటీలు వాడుతుంటారా?

Orkut, Yahoo 360° వంటి ఆన్‌లైన్ కమ్యూనిటీలు విస్తృతంగా వినియోగించబడుతున్నాయి. ఆయా కమ్యూనిటీలో యూజర్లు తమ ఫోటో ఆల్బమ్‌లను ఇతరులతో షేర్ చేసుకుంటున్నారు. ఇలాంటి ఆన్‌లైన్ కమ్యూనిటీలలో మునిగి తేలుతున్నవారికి Corel Snapfire plus అనే సాఫ్ట్‌వేర్ బాగా పనికొస్తుంది. ఇందులో పొందుపరచబడిన




వందలకొద్దీ ఆకర్షణీయమైన టెంప్లేట్ల ఆధారంగా ఫోటోలు, వీడియో క్లిప్‌లను ఆన్‌లైన్ కమ్యూనిటీల్లో షేర్ చేసుకోవచ్చు. ఫోటోల్లో ఉన్న లోపాలను సరిదిద్దుకోవడానికి కొన్ని ఎడిటింగ్ సదుపాయాలు సైతం ఈ ప్రోగ్రామ్‌లో పొందుపరచబడ్డాయి. ట్రై చేసి చూడండి.

## క్యాసెట్లు/సిడిలు డివిడికి..




మీవద్ద VCR, Dazzle, Pinnacle వంటి కేప్చర్‌కార్డ్ ఉంటే వివిధ వీడియో క్యాసెట్లలోని వీడియో డేటాని అత్యంత నాణ్యమైన DVDగా కన్వర్ట్ చేసుకోవడానికి VHS to DVD అనే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. కామ్‌కోడర్, VCR, V, DVD ప్లేయర్ వంటి ఏ ఇన్‌పుట్ నుండైనా DVD మూవీలను క్రియే

## 5 సిడి ప్యాకేజ్ మిస్ అవకండి..

కంప్యూటర్ ద్వారా సాధ్యపడనిదంటూ ఏమీలేదు. ప్రతీ అవసరానికి ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ లభిస్తోంది. ఈ నేపధ్యంలో అనేక రకాల పనులకు ఉపకరించే పలురకాల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములను 'కంప్యూటర్‌ఎరా' విడుదల చేసింది. 'యుటిలిటీస్-1, యుటిలిటీస్-2, సిస్టమ్‌టూల్స్, మల్టీమీడియా, గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్' అనే ఐదు సిడిలుగా తీర్చిదిద్దిన ఈ ప్యాకేజీలో మొత్తం 1175 సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములు ఉంటాయి. స్వంతంగా కంప్యూటర్ ఉన్న ప్రతీ పిసి యూజర్‌కీ వివిధ సందర్భాల్లో ఉపకరించే అనేక ప్రోగ్రాములు ఇందులో ఉన్నాయి. ఒక్కొక్కటి రూ. 250 ధర కలిగిన ఈ సిడిలను, ఐదు సిడిల ప్యాకేజీ క్రింద 'కంప్యూటర్‌ఎరా' రూ.800లకు అందిస్తోంది. ఈ సిడిలు పొందదలుచుకున్నవారు క్రింది చిరునామాకు రూ.800 మనియార్డర్ ద్వారా పంపించడం ద్వారా పొందవచ్చు. విడివిడిగా సిడిలు కావలసిన వారు ఒక్కోదానికి రూ.250 పంపించి మనియార్డర్ ఫారంలో కావలసిన సిడి పేరుని పేర్కొనండి. సిడిలను ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా మాత్రమే ,పంపించడం జరుగుతుంది. ఎం.ఓ పంపవలసిన అడ్రస్: N.Sridhar, 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyderabad-72. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9848227008.

**Windows\System32\AdCache అనే ఫోల్డర్‌లో AdCache అనే పేరుతో KaZaA Media Desktop అడ్వర్‌టైజ్‌మెంట్లు ఉంటాయి.**

ట్ చేయగలుగుతుంది ఈ సాఫ్ట్‌వేర్. www.honestech.com అనే వెబ్‌సైట్ నుండి దీని ట్రయల్ వెర్షన్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## సిస్టమ్‌లోని లోపాలను తొలగించడానికి

అనునిత్యం కొత్త సాఫ్ట్‌వేర్లని, ఫాంట్లని, డ్రైవర్లని ఇన్‌స్టాల్/అన్‌ఇన్‌స్టాల్ చేయడం ద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనం ఎన్నో మార్పులు చేస్తుంటాం. దీనివల్ల ఒక్కోసారి సిస్టమ్‌లో అనవసరమైన డేటా పేరుకుపోయి ఎర్రర్ మెసేజ్‌లు రావచ్చు. Error Killer అనే




ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసుకుంటే అది కంప్యూటర్ రిజిస్ట్రీ, Add/Remove Programs, అప్లికేషన్ పాత్‌లు, ఫాంట్లు, షేర్డ్ ప్రోగ్రామ్ ఫైళ్లు, హెల్ప్ ఫైళ్లు, సర్వీస్‌లు, ఫైల్ అసోసియేషన్లు, VxD ఫైళ్లు, బ్రౌజర్ హెల్పర్ ఆబ్జెక్టులు వంటి వివిధ విభాగాల్లో ఉన్న లోపాలని గుర్తించి వాటిని చిటికెలో పరిష్కరిస్తుంది. www.errorkiller.com అనే వెబ్‌సైట్ నుండి దీని ట్రయల్ వెర్షన్‌ని పొందవచ్చు.

## డేటాని స్పీడప్ చేసే ప్రీఫెచ్చింగ్ ప్రోగ్రామ్

కంప్యూటర్ ఆన్ చేయగానే మనం రొటీన్‌గా చేసే పనులను, మళ్లీ మళ్లీ ఓపెన్ చేసే ప్రోగ్రాములు ఫైళ్లని హార్డ్‌డిస్క్‌లోని వేగంగా లోడ్ అయ్యే ప్రదేశానికి తరలించడం ద్వారా.. మరోమారు ఆయా అంశాలను రన్ చేసినప్పుడు మునుపటి కన్నా వేగంగా అవి లోడ్ అయ్యేలా ఏర్పాటు చేసే ప్రోగ్రామే SystemBooster. Prefetching అనే టెక్నిక్ ద్వారా ఇది డేటా స్పీడ్‌గా లోడ్ అయ్యేలా చూస్తుంది. XPలో డిఫాల్ట్‌గా ఈ prefecthing టెక్నిక్ పొందుపరచబడినా.. అది నిరంతరం పనిచేయకపోవడం వల్ల ఆశించినంత ఫలితం ఉండట్లేదు. అదే System Booster సాఫ్ట్‌వేర్ ఎల్లప్పుడూ సిస్టమ్‌ట్రేలో రన్ అవుతూ మనం పనిచేసే డేటాని వేగంగా లోడ్ అయ్యే హార్డ్‌డిస్క్‌లోని ప్రదేశాలకు తరలిస్తూ రీఅరేంజ్ చేస్తుంటుంది.




## సిడిలకు మెనూలను రూపొందించడానికి

ఫొటోషాప్ వంటి అప్లికేషన్ల Setup సిడిలను సిడిరామ్ డ్రైవ్‌లో ఇన్‌సర్ట్ చేసిన వెంటనే వివిధ ఆప్షన్లతో కూడిన మెనూ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది కదా! అదే విధంగా మనం కూడా సిడిలను రైట్ చేసేటప్పుడు ఆటోమేటిక్‌గా రన్ అయ్యే మెనూలను క్రియేట్ చేసుకోవాలంటే AutoPlay Menu Builder అనే సాఫ్ట్‌వేర్ పనికొస్తుంది. సిడిలను ఇన్‌సర్ట్ చేసిన వెంటనే సిడిలో పొందుపరచబడిన వివిధ అప్లికేషన్లు, డాక్యుమెంట్లు, మూవీలు ప్లే అయ్యేలా ఈ ప్రోగ్రామ్‌తో మెనూలను రూపొందించుకోవచ్చు.




## ఫొటో ఎడిటింగ్ మరింత సులభం..

మీవద్ద డిజిటల్ కెమెరా, సిస్టమ్ ఉండీ.. కెమెరాతో మీరు తీసిన ఫొటోలకు స్పెషల్ ఎఫెక్టులు ఆపాదించడానికి 'ఫొటోషాప్' వంటి ప్రొఫెషనల్ ఫొటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌పై పెద్దగా అవగాహన లేనట్లయితే వర్రీ అవ్వాలిన పనిలేదు. AcdSee Photo Editor అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగించి ఫొటో ఎడిటింగ్ బేసిక్స్ తెలియని వారు కూడా Lens Flare, Glowing Edges, Oil Paint వంటి భారీ




మొత్తంలో స్పెషల్ ఎఫెక్టులను క్షణాల్లో ఫొటోలకు అప్లై చేయగలుగుతారు. వివిధ ఫొటో ఎడిటింగ్ ప్రక్రియలను ఎలా చేయాలన్నది నేరుగా ఈ అప్లికేషన్‌లోనే How-tos పేరిట హెల్ప్ లభిస్తుంది.

## ఫొటోలు, వీడియోపై 3-D టైటిళ్లు కావాలా?

Pinnacle Studio, Sony Vegas, Ulead Video Studio వంటి సాఫ్ట్‌వేర్ల ద్వారా డివిడి వీడియోని రూపొందించేటప్పుడు ఆ వీడియో మీద మీ పేరు గానీ, మీ కంపెనీ పేరు గానీ 3-D ఏనిమేషన్ మాదిరిగా పొందుపరచాలనుకుంటున్నారా? www.blufftitler.us అనే వెబ్‌సైట్‌లో లభించే BluffTitler సాఫ్ట్‌వేర్‌ని ట్రై చేయండి.


## డిటిపి స్పెషల్ సిడి మిస్ అవకండి..

3500 ఆకర్షణీయమైన ఇంగ్లీష్ ఫాంట్లు, 1100 క్లిప్‌ఆర్ట్ ఇమేజ్‌లు, 300 ఫొటోషాప్ ఫిల్టర్లూ, 700లకు పైగా స్కాన్ చెయ్యబడిన లోగోలూ, స్టన్నింగ్ హై రిజల్యూషన్ బ్యాక్‌గ్రౌండ్‌లూ, వందలాది కలర్ ఫొటోలూ, ఇతర సాఫ్ట్‌వేర్లతో ఎక్కడా లభ్యం కాని అరుదైన కలెక్షన్‌గా 'కంప్యూటర్ ఎరా' తమ ప్రియపాఠకుల కోసం 'డిటిపి స్పెషల్' సిడిని విడుదల చేసింది. ఇప్పటికే ఎంతోమంది అత్యద్భుతమైన ఈ కలెక్షన్ స్పెషల్‌ని పొంది ఉన్నారు. డిటిపి, డిజిటల్ ఫొటోగ్రఫీ రంగాల్లో ఉన్నవారికి 100% సంతృప్తిని కలిగించే ఈ సిడిని గనుక మిస్ అయితే మీ వృత్తి, వ్యాపార రంగాల్లో చాలా మిస్ అయినట్లే! వివిధ ఫీల్డ్‌లలో ఉన్న వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డిజైన్ చేసిన ఈ సిడిని పొందగోరువారు వెంటనే రూ. 250/- క్రింది అడ్రస్‌కి M.O (మనియార్డర్) ద్వారా పంపించండి. సిడిలను ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా మాత్రమే పంపించడం జరుగుతుంది. ఎం.ఓ పంపవలసిన అడ్రస్: N.Sridhar, 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyderabad-72. Ph: 9848227008.


వెబ్‌పేజీల్లోని సమాచారం ప్రింట్ చేయాలనుకున్నప్పుడు Printer Friendly Versionగా మార్చుకున్న తర్వాత ప్రింట్ చేసుకోండి.

# GMAIL వాడుతున్నారా?

Gmail ఎకౌంట్ ప్రస్తుతం చాలామందికి ఉంటోంది. ఎకౌంట్‌లోకి లాగిన్ అయి మెయిల్స్‌ని చెక్ చేసుకోవడంతో సరిపెట్టుకోకుండి కొన్ని చిట్కాలను పాటించి Gmail ద్వారా గరిష్ట ప్రయోజనం పొందొచ్చు.

**కొత్త మెయిల్ వచ్చినప్పుడు తెలియజేయబడేలా..**

ప్రతీసారీ ఎకౌంట్‌లోకి లాగిన్ అయి కొత్త మెసేజ్‌లు వచ్చాయే మో చూసుకోవలసిన పనిలేకుండా http://mail.google.com/mail/help/notifier/notifier_windows.html అనే వెబ్‌సైట్ నుండి Gmail Notifier అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. (2000/XPల పైనే పనిచేస్తుందిది) ఇన్‌స్టాల్ చేయబడిన తర్వాత ఇది సిస్టమ్‌ట్రేలో కూ ర్చుని మీ inboxకి కొత్తగా ఏ మెయిల్ మెసేజ్ వచ్చినా ఎవరి నుండి ఆ మెసేజ్ వచ్చింది, subject ఏమిటి.. అన్న వివరాలను క్లుప్తంగా సిస్టమ్‌ట్రే ప్రదేశం వద్ద ప్రదర్శిస్తుంది. Firefox యూజర్లు నేరుగా ఇలాంటి కొత్త మెసేజ్‌ల నోటిఫికేషన్ నేరుగా బ్రౌజర్‌లోనే- కన్పించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. https://addons.mozilla.org/firef ox/173/ అనే వెబ్‌సైట్‌లో లభించే ఓ ఎక్స్‌టెన్షన్‌ని ఇన్‌స్టాల్ చేసుకుంటే బ్రౌజర్‌ని క్లోజ్ చేసినప్పుడు కూడా కొత్త మెయిల్ మెసేజ్ వస్తే ఆ మేరకు సమాచారం కన్పిస్తుంది.




**కీలకమైన ఫైళ్లని ఫ్రీస్పేస్‌లో స్టోర్ చేసుకోవచ్చు**

Gmail ప్రతీ యూజర్‌కీ 2 GB స్పేస్ అందిస్తున్నట్లు ప్రకటించినా సర్వర్‌లో ఫ్రీస్పేస్ లభ్యతను బట్టి ఇంకా ఎక్కువ స్పేసే లభిస్తుంది. ఉదా.కు.. 'కంప్యూటర్‌ఎరా' Gmail ఎకౌంట్‌లో 2.8GB స్పేస్ లభిస్తోంది. ఈ స్పేస్‌ని మన హార్డ్‌డిస్క్‌లోని కీలకమైన సమాచారం స్టోర్ చేసుకోవడానికి కూడా ఉపయోగించుకోవచ్చు. http://www.viksoe.dk/code/gmail.htm అనే వెబ్‌సైట్‌లో లభించే GmailDrive అనే ప్రోగ్రామ్‌ని మీ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని మీ యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌లతో లాగిన్ అయిన వెంటనే మీ సిస్టమ్‌లోని My Computerలో Gmail Drive పేరిట అదనపు డ్రైవ్ ప్రత్యక్షమవుతుంది. ఇక ముఖ్యమైన మీ ఫైళ్లని ఈ డ్రైవ్‌లోకి copy/paste చేసుకుంటే అవి సర్వర్‌లోకి అప్‌లోడ్ చేయబడి సురక్షితంగా ఉంటాయి.




**మెయిల్ ద్వారా రిమోట్ సిస్టమ్‌ని యాక్సెస్ చేసుకోవచ్చు**

మీ ఇంటి వద్ద నుండే ఆఫీస్ కంప్యూటర్‌లోని ఫైళ్లని మీ సిస్టమ్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలనుకుంటున్నారా.. అయితే Radmin, VNC వంటి ఇతర ప్రోగ్రాములతో పనిలేదు. http://www.getbymail.com/en/download/bin/gbm.exe అనే సైట్ నుండి GetbyMail అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని Gmail POP, SMTP అడ్రస్‌లతో కాన్ఫిగర్ చేసుకుంటే సరిపోతుంది. వెంటనే మన సిస్టమ్‌లోని డ్రైవ్‌లు ఒకవైపు, మనం పేర్కొన్న Gmail ఎకౌంట్‌తో లాగిన్ అయి ఉన్న సిస్టమ్‌లోని డ్రైవ్‌లు మరోవైపు అచ్చం ftp ప్రోగ్రాముల ఇంటర్‌ఫేస్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది. ఒక సిస్టమ్ నుండి రెండవ సిస్టమ్‌కి ఫైళ్లు కాపీ చేసుకోవచ్చు.




**బ్రౌజర్‌లోనే అటాచ్‌మెంట్లు చూసుకోవచ్చు**

ఎవరైనా మీ Gmail ఎకౌంట్‌కి DOC, PDF వంటి డాక్యుమెంట్లని అటాచ్‌మెంట్‌గా పంపించినట్లయితే వాటిని డౌన్‌లోడ్ చేసుకోక ముందే ఆ ఫైళ్లని నేరుగా వెబ్‌బ్రౌజర్‌లోనే ఓపెన్ చేసి చదువుకోవచ్చు. అటాచ్‌మెంట్‌కి క్రింది భాగంలో View as HTML అనే బటన్‌ని క్లిక్‌చేస్తే ఆ అటాచ్‌మెంట్ మొత్తం HTML ఫైల్‌గా బ్రౌజర్ విండోలోనే చూపించబడుతుంది. అవసరం అయితేనే మన హార్డ్‌డిస్క్‌లోకి ఆ అటాచ్‌మెంట్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




**Orkut ఎకౌంట్ క్రియేట్ చేసుకోవడానికి మార్గం**

www.orkut.com అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి అల్రెడీ మీకు ఉన్న Gmail ఎకౌంట్ IDతో Orkut ఎకౌంట్‌ని క్రియేట్ చేసుకుని వాడవచ్చు.





COMPUTER ERA Knowledge Base Kb
BECOME MASTER BY MASTERS
HARDWARE & NETWORKING COURSE
-ABSOLUTE PRATICAL ORIENTED TRAINING
-WITH SUBLIME TRAINING TIPS PIONEERED BY OUR FACULTY IN "COMPUTER ERA"Kb
-FERVENT KNOWLEDGE SEEKERS, PLEASE RUSH INTO US BEFORE THE ADMISSIONS FILLED UP. CLASSES at HYDERABAD Only.
Next Batches on Dec 6, Jan 17. Call to confirm your seat. Limited Seats.
9848227008, 9849054379


వివిధ సాఫ్ట్‌వేర్లు ఏవైనా సమస్యలు ఉత్పన్నం అయినప్పుడు ఆటోమేటిక్‌గా log ఫైళ్లు క్రియేట్ చేయబడేలా కాన్ఫిగర్ అయి ఉంటాయి.

# సిస్టమ్ సమస్యలకు విరుగుడు

అధికశాతం మంది కంప్యూటర్ యూజర్లు ఫేస్ చేసే ప్రధానమైన సమస్య.. ఏ కారణం చేతైనా ఆపరేటింగ్ సిస్టమ్ కరప్ట్ అయినప్పుడు హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేయవలసి వస్తే అప్పటివరకూ ఉన్న డేటాని నష్టపోతామన్నది!! క్రమేపీ వైరస్‌లు, Worms, Trojan Horsesల బెడద ఎక్కువైపోతోంది. దీనితో ఏ క్షణాల సిస్టమ్ క్రాష్ అవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఆఫీసుల్లోనూ, ఇంటర్నెట్ మరియు డిటిపి సెంటర్లలోనూ ఉపయోగించే కంప్యూటర్లతోపాటు ఇళ్లలో ఉపయోగించే హోమ్ పిసిల్లో కూడా ఎప్పటికప్పుడు ఎంతో అమూల్యమైన సమాచారాన్ని మనం సిస్టమ్‌లో స్టోర్ చేసుకుంటున్నాం. అలాగే చాలా అరుదుగా లభించే సాఫ్ట్‌వేర్లని సైతం ఇన్‌స్టాల్ చేసుకుంటున్నాం. ఒక్కసారి అకస్మాత్తుగా డ్రైవ్‌ని ఫార్మేట్ చేయవలసి వస్తే వీటి అన్నింటి పరిస్థితి ఏమిటి? రోజుల తరబడి ప్రిపేర్ చేసుకున్న డాక్యుమెంట్లు, వర్క్‌షీట్లు, అన్ని రకాల ఫైళ్లని రక్షణ ఎక్కడ? ఒకసారి ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఫార్మేట్ చేసి మరీ ఇన్‌స్టాల్ చేయవలసి వస్తే ఇంతకుముందు కండిషన్‌కి దాన్ని తీసుకు రావడానికి ఎంత టైమ్ తీసుకుంటుందో మనందరికీ తెలిసిందే! ఈలోపు అన్ని ముఖ్యమైన పనులూ ఆగిపోతాయి. మోడెమ్, నెట్‌వర్క్ ఎడాప్టర్, టివి ట్యూనర్‌కార్డ్ వంటి PCI కార్డ్‌లను, స్కానర్, ప్రింటర్, డిజిటల్ కెమెరా వంటి పలు హార్డ్‌వేర్ కాంపొనెంట్‌లనూ మీరు కలిగి ఉన్నారనుకుందాం. వాటన్నింటి డ్రైవర్లనూ హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేసిన ప్రతీసారీ ఎక్కడ ఉన్నాయో వెదికిపట్టుకుని మరీ ఇన్‌స్టాల్ చేయవలసి ఉంటుంది. అలాగే ఓ పది అప్లికేషన్ ప్రోగ్రాములు లేనిదే మీ వర్క్ ముందుకు సాగదనుకుందాం. ఆయా ప్రోగ్రాముల సిడిలన్నింటినీ వెదికి మరీ ఇన్‌స్టాల్ చేయవలసి ఉంటుంది. అంటే ఒక్కసారి హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేయవలసివస్తే కనీసం పూర్వపు కండిషన్‌కి తీసుకురావడానికి ఒకటి, రెండు రోజుల సమయం పడుతుందన్నమాట. ఈ రిస్క్ భరించడానికి సాహసించక చాలామంది వైరస్‌లు సోకి సిస్టమ్ స్లో అయినా, సిస్టమ్ ఫైళ్లు కరప్ట్ అయినా, ఇంకెలాంటి ఇబ్బందులు తలెత్తినా సిస్టమ్‌ని ఫార్మేట్ చెయ్యకుండా అలాగే నెట్టుకొస్తుంటారు. ఇలాంటి అన్ని సమస్యలకూ పరిష్కారంగా 'కంప్యూటర్‌ఎరా' ఓ మార్గాన్ని కనుక్కొంది. ఒక్కసారి మీ క్యాబినెట్‌ని మీరు మా వద్దకు తీసుకువస్తే చాలు.. ఫార్మేట్ చెయ్యవలసి వచ్చినప్పుడు కేవలం 17-20 నిముషాల వ్యవధిలో (మీ ప్రాసెసర్ స్పీడ్‌గా ఉంటే కేవలం 10 నిముషాల్లోనే) మీ కంప్యూటర్ అప్లికేషన్ ప్రోగ్రాములు, డివైజ్ డ్రైవర్లు, ఇతరత్రా అన్ని అంశాలతో సహా పూర్వపు కండిషన్‌కి వెళ్లేలా ఏర్పాటు చేస్తాం. కేవలం ఒకే ఒక్కసారి మీరు సిస్టమ్‌ని మా వద్దకు తీసుకువస్తే చాలు. మేము మీకు ఇచ్చే సిడిని ఉపయోగించి ఇకపై ఎలాంటి సమస్య వచ్చినా నిముషాల్లో మీ సిస్టమ్ పూర్వపు కండిషన్‌కి వెళుతుంది. జీవితాంతం ఇక ఆపరేటింగ్ సిస్టమ్‌ని, డివైజ్ డ్రైవర్లనీ, అప్లికేషన్ ప్రోగ్రాములనూ ఇన్‌స్టాల్ చెయ్యవలసిన బాధ మీకు తప్పుతుంది. దీనికిగాను ఒక్కో సిస్టమ్‌కి కేవలం రూ. 500/- ఛార్జ్ చేస్తున్నాం. ఒకే ఊళ్లో కనీసం 5 సిస్టమ్‌లు ఉన్నట్లయితే మా ప్రతినిధిని మీ ఊరికి పంపించి ఈ సర్వీస్‌ని అందించడం జరుగుతుంది. ప్రతీ కంప్యూటర్ యూజర్‌కి పర్మినెంట్ సొల్యూషన్ అయిన ఈ సర్వీస్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే.. **9849054379, 9848227008** నెంబర్లలో సంప్రదించగలరు.

# జెన్యూన్ కాంపొనెంట్స్‌తో పిసి

ఒక వస్తువును కొనాలనుకున్నప్పుడు త్వరగా దాన్ని కొనితెచ్చుకోవాలన్న ఉబలాటం సగటు వినియోగదారుడికి సహజం. అయితే కంప్యూటర్ల వంటి విలువైన పరికరాలను కొనుగోలు చేసేటప్పుడు వెనుకాముందూ ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకుంటే జీవితాంతం బాధపడవలసి వస్తుంది. 'కంప్యూటర్‌ఎరా'ని రెగ్యులర్‌గా ఫాలో అయ్యే ఎందరో పాఠకులు నాసిరకం విడిభాగాలతో సిస్టమ్ అసెంబుల్ చేసి ఇచ్చిన ఎందరో టెక్నీషియన్ల మోసాలను గతంలో పలుమార్లు మా దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో కంప్యూటర్ హార్డ్‌వేర్ రంగంలో జరుగుతున్న అన్ని మోసాలను క్షుణ్ణంగా స్టడీ చేసిన తర్వాత కళ్లెదుట యూజర్లకు ఇంత అన్యాయం జరుగుతుంటే.. పాఠకుల పక్షాన నిలిచే పత్రికగా 'కంప్యూటర్ ఎరా' తమ ప్రియపాఠకులకు సాధ్యమైనంత అండగా నిలుద్దామన్న ఉద్దేశ్యంతో ప్రారంభించిన సర్వీసే.. అత్యుత్తమ కాన్ఫిగరేషన్ గల సిస్టమ్‌లను నేరుగా పాఠకులకు అందించడం!!

వేలాది రూపాయలను వెచ్చించి కంప్యూటర్‌ని కొనేటప్పుడు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించవలసి ఉంటుంది. అయితే దురదృష్టవశాత్తు పలువురు వినియోగదారులు 'వారికన్నా మేము తక్కువ ధరకే ప్రొవైడ్ చేస్తాం కదా' అని బుట్టలోపడేసే ఏమాత్రం టెక్నికల్ నాలెడ్జ్ లేని వారి మాయలోపడి లోపభూయిష్టమైన సిస్టమ్‌లను కొంటున్నారు. P4 గానీ, AMDగానీ, సెలెరాన్ గానీ.. ఏ సిస్టమైనా రేటెడ్ సామర్థ్యంతో గరిష్ఠంగా పనిచెయ్యాలంటే.. కలగూరగంపలా ఏ కాంపొనెంట్‌ని పడితే ఆ కాంపొనెంట్‌ని తీసుకువచ్చి బిగిస్తే సరిపోదు. ప్రాసెసర్ మొదలుకుని, మదర్‌బోర్డ్ ఆర్కిటెక్చర్, రామ్ మాడ్యూళ్ల డిజైనింగ్, పవర్‌సప్లై వంటి అనేక అంశాలపై టెక్నీషియన్‌కి పర్‌ఫెక్ట్ నాలెడ్జ్ ఉండి తీరాలి. దురదృష్టవశాత్తు ఇవ్వాళ రాష్ట్రంలోని పలువురు టెక్నీషియన్లకు అదే లోపించింది. తక్కువ ధరలకే ఎక్కువ క్లాక్‌స్పీడ్ గల సిస్టమ్‌లను ఇస్తున్నామంటూ ప్రాసెసర్లని overclock చేసి కస్టమర్‌కి అంటగట్టడం వంటి ఎన్నో అంశాలు అనునిత్యం పాఠకుల నుండి టెలిఫోన్ కాల్స్ ద్వారా 'కంప్యూటర్‌ఎరా' దృష్టికివచ్చాయి.

హార్డ్‌వేర్‌పై, ట్రబుల్‌షూటింగ్‌పై కనీస అవగాహన కూడా లేని టెక్నీషియన్ల వలన ఇబ్బందులు పడుతున్న పాఠకులను దృష్టిలో ఉంచుకుని.. ఇంతకాలం మేగజైన్, టెలిఫోన్ ద్వారానే సేవలు అందిస్తూ వచ్చిన 'కంప్యూటర్‌ఎరా' కంప్యూటర్ కొనాలనుకునే రీడర్స్‌కి స్వయంగా అన్ని విధాలా బెటర్ కాన్ఫిగరేషన్, జెన్యూన్ పార్ట్‌లతో పిసిలను అందించాలని నిర్ణయించుకుంది. మీరు చెయ్యవలసింది.. చాలా సింపుల్! మీరు ఏయే పనులను కంప్యూటర్‌ని వాడబోతున్నదీ తెలియజేస్తే చాలు. మీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. అన్ని రకాలుగా చక్కని కాన్ఫిగరేషన్‌ని మేమే డిజైన్‌చేసి, జెన్యూన్ పార్ట్‌లతో మీకు అందించడం జరుగుతుంది. Cyrix నుండి సెలెరాన్, PIII, P4, AMD Athlon XP వంటి అన్ని రకాల పవర్‌ఫుల్ పిసిలనూ, అత్యంత నాణ్యంగా 'కంప్యూటర్‌ఎరా' ద్వారా మీరు పొందవచ్చు. రాష్ట్రం నలుమూలల్లోని యూజర్లకి ఈ సదుపాయం లభిస్తోంది. మీరు ఉదయాన్నే హైదరాబాద్‌కి వస్తే.. ఆరు గంటల వ్యవధిలో మీ డ్రీమ్ కంప్యూటర్‌ని మీకు అందజేస్తాం.

హాట్ న్యూస్.. ఇప్పుడు రూ. 16,500లకే Celeron-2.4GHz సిస్టమ్, రూ. 28 వేలకు Pentium-4 3.0HT సిస్టమ్ జెన్యూన్ పార్ట్‌లతో పొందవచ్చు. ఈ అవకాశం కొద్దికాలం మాత్రమే! మరింత సమాచారం కోసం ఈ క్రింది టెలిఫోన్ నెంబర్లలో సంప్రదించండి. ఇన్వెస్ట్ చేసేటప్పుడు బెటర్ డెసిషన్ తీసుకోండి!!

**Call: 9849054379, 9848227008**

XPలో గ్రూప్/లోకల్ సెక్యూరిటీ పాలసీలను ఓపెన్ చేయడానికి Start>Run బాక్స్‌లో SECPOL.MSC అనే కమాండ్‌ని ఉపయోగించాలి.

# ఆధ్యాత్మిక భాండాగారం

నిత్యం 'ఆదిత్య హృదయం' చదివితే మనసు ప్రశాంతంగా ఉంటుందని పారాయణం చేసేవారు చాలామంది ఉంటారు. మరికొందరు కార్తీకమాసం వచ్చిందంటే చాలు..లింగాష్టకమ్, బిల్వాష్టకం, విశ్వనాథాష్టకం, ఉమామహేశ్వరస్తోత్రం వల్లేవేస్తుంటారు. నాలిక స్పష్టత లేక కొందరు ఆడియో రూపంలో వాటిని విని తరిస్తుంటారు. పుస్తకాలు, క్యాసెట్లు, సిడిల రూపంలో మాత్రమే ఇంతకాలం లభించిన మన ఆధ్యాత్మిక సంపద ఇప్పుడు ఇంటర్నెట్‌లోనూ పొందుపరచబడి ంది. ఆధ్యాత్మిక ప్రియుల కోసం నెట్‌పై లభించే వివిధ భక్తివెబ్ సైట్ల వివరాలను ఇప్పుడు అందించడం జరుగుతోంది.




ఠి సురార్చిత లింగం
శోభిత లింగం.

www.telugubhakti.com/telugupages/main.htm అనే వెబ్‌సైట్‌లో శివ, విష్ణు, వేంకటేశ్వరస్వామి, అయ్యప్ప, కృష్ణుడు, లక్ష్మీదేవి, దుర్గామాత, విఘ్నేశ్వరుడు, సరస్వతీమాత, రాముడు, హనుమాన్ వంటి వివిధ భగవత్‌స్వరూపాలకు సంబంధించిన శ్లోకాలు, స్తోత్రాలు అచ్చ తెలుగులో స్కాన్‌చేయబడి పొందుపరచబడి ఉన్నాయి. చాలా అరుదుగా లభించే అనేక స్తోత్రాలు ఈ వెబ్‌సైట్‌లో లభిస్తున్నాయి. కొన్ని శ్లోకాలు, స్తోత్రాలు MP3 ఫార్మెట్‌లో ఆడియోగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి సైతం ఈ వెబ్‌సైట్‌లో పొందుపరచబడి ఉండడం విశేషం!

చల్లని మాటలతో భావం మనసులో హత్తుకుపోయేలా వివరించే ఉషశ్రీ కంఠస్వరం చాలామందికి సుపరిచితమే. ఉషశ్రీ స్వరం నుండి జాలువారిన రామాయణం, భాగవతం, మహాభారతాలను వింటుంటే ఎంతవారైనా తన్మయులు కావడం ఖాయం. వీటిని http://surasa.net/music/ushasri-vani/ అనే వెబ్‌సైట్‌లో Real Player ద్వారా నేరుగా వినవచ్చు. www.telugufm.com/modules/music/devotional.aspx అనే వెబ్‌సైట్‌లో నూ,




www.andhravilas.com/devotional.asp, www.raaga.com/channels/telugu/devotional.asp, www.andhrakithcen.com/devmusic.php, telugusongs.allindiasite.com\devo.html, www.ragalahari.com/devotional.asp, devotionalsongs.com, www.telugutoranam.com/devotional/index.php, www.annamayya.org/home.htm, www.shaivam.org/ste.htm వంటి అనేక వెబ్‌సైట్లలో తెలుగు శ్లోకాలు, స్తోత్రాలు ఆడియో రూపంలో వినడానికి సిద్ధంగా లభిస్తున్నాయి. www.teluguone.com/bhakti అనే వెబ్‌సైట్‌లో శ్లోకాలు, స్తోత్రాలు ఆడియో రూపంలో లభించడంతోపాటు, వివిధ పూజలు, వ్రతవిధానం, కాలజ్ఞానం వంటి అనేక అంశాలు సైతం పొందవచ్చు. ●


LASER IMPACT COMPUTERS Pvt. Ltd.

108, Ist Floor, Chandralok, Paradise Circle, Secbad-003

Phone: 66320600, 66320800, Mobile: 9246594946

***A Complete Solutions:***

Laser Toner & Inkjet Cartridge Refilling

***Chiplevel Servicing :***

★ Printers ★ Mother Boards

★ Re manufactural Toner Cartridges

★ Desktops & Laptops

★ Monitors ★ Scanners ★ All Computer Parts

www.laserimpact.co.in email : info@laserimpact.co.in


McAfee ఏంటివైరస్ ఆల్రెడీ మీ కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్నట్లయితే Panda, Norton వంటి ఇతర ఏంటీవైరస్‌లు రావు.

క్లాస్‌రూమ్

# DTP నేర్చుకుందామా?

**ఇంతవరకూ..**
బేసిక్స్ తెలియకుండా ఏ సాఫ్ట్‌వేర్‌ని సమగ్రంగా నేర్చుకోవడం సాధ్యపడదు. అందుకే డిటిపి ఫీల్డ్‌లో అందరూ ఉపయోగించే Pagemaker, QuarkXpress వంటి సాఫ్ట్‌వేర్లలోకి నేరుగా ప్రవేశించే ముందు డిటిపి గురించి ఇంతవరకూ చాలామందికి తెలియని బేసిక్స్‌ని తెలుసుకుంటున్నాం. ఈ క్రమంలో పేజ్‌మేకర్ టైప్ మెనూలోని ఆప్షన్లు నేర్చుకుంటున్నాం.

Paragraph Specifications డైలాగ్‌బాక్స్‌లోని Spacing అనే బటన్‌ని క్లిక్ చేయడం ద్వారా డాక్యుమెంట్‌లో మనం ఎంచుకున్న సమాచారం మేరకు.. పదాలకు, పదాల్లోని వైయుక్తిక అక్షరాల మధ్య ఎంత ఖాళీస్థలం వదిలివేయబడాలన్నది నిర్ణయించుకోవచ్చు. ఈ డైలాగ్‌బాక్స్‌లోని Word Space, Letter Space అనే రెండు విభాగాల్లోనూ డీఫాల్ట్ సెట్టింగులనే అనుసరించడం మంచిది. అంతగా అవసరం అయితే అవగాహన మేరకు వీటిని మార్చుకోండి.

వర్డ్ స్పేస్.. డాక్యుమెంట్‌లో మనం సమాచారాన్ని టైప్ చేసేటప్పుడు ఒక పదం పూర్తికాగానే Spacebar ప్రెస్ చేసినప్పుడు కొంత ఖాళీస్థలం వదలబడుతుంది కదా! ఆ స్పేస్ తర్వాత మరో పదం టైప్ చేస్తుంటాం. ఇలా రెండు పదాలకు మధ్య spacebarచే వదలబడే ఖాళీస్థలాన్ని word space అంటారు. మనం ఎంచుకున్న ఫాంట్ యొక్క spaceband ఎంత ఉంటుందో అంత ఖాళీస్థలం డీఫాల్ట్‌గా word spaceగా సెట్ చేయబడుతుంది. దీనిని 0% నుండి 500% మధ్య అవసమైనట్లు సెట్ చేసుకోవచ్చు.

లీడింగ్ మెథడ్స్.. పేజ్‌మేకర్‌లోని పేరాగ్రాఫ్‌కి leadingని సెట్ చేసేటప్పుడు డీఫాల్ట్‌గా సెట్ చేయబడిన leading methodని అనుసరించే అది వర్తింపజెయ్యబడుతుంది. Type>Paragraph డైలాగ్‌బాక్స్‌లోని Spacing అనే బటన్‌ని క్లిక్ చేసినప్పుడు ప్రత్యక్షమయ్యే S




pacing Attributes అనే డైలాగ్‌బాక్స్‌లో Leading method అనే విభాగంలో Proportional, Top of caps, Baseline అనే మూడు రకాల పద్ధతులు లభిస్తుంటాయి. వీటిలో Proportional అనే లీడింగ్ మెథడ్ డీఫాల్ట్‌గా సెట్ చేయబడి ఉంటుంది. ఈ డైలాగ్‌బాక్స్‌లో కన్పించే Reset అనే బటన్‌ని క్లిక్‌చేస్తే మనం చేసిన మార్పులన్నీ తొలగించబడి డీఫాల్ట్ సెట్టింగులు ప్రత్యక్షమవుతాయి.

## Indents and Tabs డైలాగ్‌బాక్స్




## Adobe PageMaker 6.5

పేజ్‌మేకర్ Type మెనూలో ఉండే Indents/Tabs అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నా కీబోర్డ్‌పై Ctrl+I షార్ట్‌కట్‌ని ఉపయోగించినా ప్రక్క కాలమ్‌లోని చిత్రంలో విధంగా స్క్రీన్‌పై Indents/Tabs పేరిట డైలాగ్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. డాక్యుమెంట్‌ని ఫార్మెట్ చేసేటప్పుడు వివిధ ప్రదేశాల్లో ఇండెంట్‌లు, tabs సెట్‌చేయడానికి ఈ డైలాగ్‌బాక్స్‌లోని ఆప్షన్లని ఉపయోగించాలి.

**Left Tab:** ఏదైనా పేరాగ్రాఫ్‌ని సెలెక్ట్ చేసుకున్న తర్వాత ఈ Indents and Tabs డైలాగ్‌బాక్స్‌ని ఓపెన్‌చేయాలి. Left Tabని సెట్ చెయ్యడానికి క్రింది చిత్రంలో కన్పిస్తున్న విధంగా Left Tab బటన్




ని క్లిక్‌చేసి Position అనే బాక్స్‌లో.. పేరా యొక్క ఎడమచేతి వైపు మార్జిన్ నుండి ఎన్ని అంగుళాల దూరంలో tabని సెట్ చేయాలో ఆ విలువను ఇవ్వాలి. Apply బటన్ ప్రెస్ చేయండి.

**Right Tab:** మనం ఎంచుకున్న టెక్ట్స్ యొక్క కుడిచేతి వైపు మార్జిన్ నుండి ఎంత దూరంలో లోపలికి tabని సెట్ చెయ్యాలనుకుంటున్నామో right tab అనే బటన్‌ని ఉపయోగించి, position అనే ప్రదేశంలో తగిన విలువను పేర్కొని సెట్ చేసుకోవచ్చు.

## మీరూ క్షణాల్లో స్లిమ్‌గా అవ్వొచ్చు..?

'వారం రోజుల్లో 10 కేజీల బరువు తగ్గండి' అంటూ వివిధ వెయిట్ రిడక్షన్, స్లిమ్మింగ్ సంస్థలు ఊరించే ప్రకటనల్లో ఎవరో ఒక వ్యక్తి ఫొటోలని 'ట్రీట్‌మెంట్‌కి ముందు', 'ట్రీట్‌మెంట్‌కి తర్వాత' అంటూ ప్రచురించడం.. వాటిని చూసి చాలామంది తామూ బరువు తగ్గాలని ఆశపడడం సహజమే. ఆయా వ్యక్తుల ఫొటోలని స్కాన్ చేసి Adobe Phtoshop సాఫ్ట్‌వేర్‌లో Filter>Liquify అనే డైలాగ్‌బాక్స్‌లోని Pucker Toolని ఉపయోగించి లావుగా ఉన్నవారి ఫొటోలని చాలా స్లిమ్ అయినట్లు భ్రమ కలిగిస్తుంటారు. అయితే ఇలా ఫొటోషాప్ వంటి ఫొటో ఎడిటింగ్ టూల్స్‌ని ఉపయోగించవలసిన అవసరం లేకుండానే ప్రస్తుతం తాజాగా విడుదల అవుతున్న HP కంపెనీకి చెందిన డిజిటల్ కెమెరాల్లో Slimmiing Effect అనే సరిక్రొత్త ఫిల్టర్ పొందుపరచబడుతోంది. ఈ ఫిల్టర్‌ని ఎంచుకుని ఎవరినైనా ఫొటో తీస్తున్నప్పుడు ఒరిజినల్ ఫొటో ఒక ప్రక్కా, సన్నగా చేయబడిన ఫొటో మరో ప్రక్క LCD ప్రివ్యూ స్క్రీన్‌పై ప్రదర్శించబడుతుంది. ఒకవేళ మరింత స్లిమ్‌గా ఫొటోని మార్చాలంటే స్లిమ్మింగ్ లెవల్‌ని పెంచుకోవచ్చు కూడా!

WINHOSTS అనే ఫైల్‌లో Google Adsense వంటి వెబ్‌సైట్ల అడ్వర్‌టైజ్‌మెంట్ సెట్టింగులు స్టోర్ చేయబడి ఉంటాయి.

Indents/Tabs డైలాగ్‌బాక్స్‌లో Position అనే ప్రదేశం వద్ద మౌస్‌తో క్లిక్‌చేస్తే క్రింది చిత్రంలోని విధంగా డ్రాప్‌డౌన్ మెనూ ప్రత్యక్షమవుతుంది. దీని సాయంతో కావలసిన ప్రదేశంలో కొత్తగా tabని add చేయవచ్చు. అవసరం లేవనుకున్న tabలను సెలెక్ట్ చేసుకుని డిలీట చేయవచ్చు. ఒక ప్రదేశంలో ఉన్న tabని మరో ప్రదేశానికి మూవ్ చేయవచ్చు. tabలను రిపీట్ చెయ్యడానికి ఉపయోగించవచ్చు.




**First Line Indent:** ప్రస్తుతం మనం ఎంచుకున్న పేరాలోని మొదటి లైన్ ఎడమచేతి వైపు మార్జిన్ నుండి మొదలుపెడితే.. ఏ ప్రదేశం నుండి ప్రారంభం అవాలో first line indent ద్వారా సెట్ చేసుకోవచ్చు. క్రింది చిత్రంలో విధంగా ఇండెంట్‌ని సెలెక్ట్ చేసుకుని అప్లై బటన్‌ని క్లిక్ చేసినట్లయితే ఆ ఇండెంట్ సెట్ చేయబడుతుంది.




పేరాలోని ఇతర లైన్ల కన్నా మొదటి లైన్ ప్రత్యేకంగా కన్పించడానికి.. కొన్ని ముఖ్యమైన పాయింట్లని డాక్యుమెంట్‌లో పొందుపరుస్తున్నప్పుడు.. ఆయా పాయింట్లు విభిన్నంగా కన్పించడానికి ఈ first line indentని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు.

**Left Indent:** ఎడమచేతి వైపు మార్జిన్ నుండి లెక్కలోకి తీసుకుంటే ఏ ప్రదేశం వద్ద నుండైతే పేరాగ్రాఫ్‌లోని అన్ని లైన్లని ప్రారంభించదలుచుకున్నామో ఆ ప్రదేశం వద్ద Left Indentని సెట్ చేసుకోవాలి. వివిధ పేరాల మధ్య ప్రస్తుతం మనం ఎంచుకున్న పేరా విభిన్నంగా కన్పించాలంటే ఇది ఉపయుక్తంగా ఉంటుంది. Left Indentని మార్చేటప్పుడు దానితోపాటే First line Indent కూడా స్థానచలనం చెందుతుంటుంది. కేవలం లెఫ్ట్ ఇండెంట్ మాత్రమే మూవ్ అవాలంటే కీబోర్డ్‌పై ఉండే Shift కీని ప్రెస్ చేసి పట్టుకుని Left Indentని కావలసిన ప్రదేశానికి మూవ్ చేయండి.

**Right Indent:** ప్రస్తుతం మనం ఎంచుకున్న పేరాలోని అన్ని లైన్లూ కుడిచేతి వైపు మార్జిన్ దిశలో ఎక్కడి వరకూ అమర్చబడాలో Indents and Tabs డైలాగ్‌బాక్స్‌లోని Right indentని సెట్ చేయడం ద్వారా కాన్ఫిగర్ చేయవచ్చు. Indent, Tabలలో వేటిని సెట్‌చేసినా Apply, OK బటన్లని క్లిక్ చేయాలి. ఏదైనా పేరాగ్రాఫ్‌కి అల్రెడీ సెట్ చేయబడి ఉన్న ఇండెంట్, tabలను తొలగించాలంటే ఈ డైలాగ్‌బాక్స్‌లో కన్పించే Reset అనే బటన్‌ని క్లిక్ చేయవలసి ఉంటుంది. రీసెట్ చేసేటప్పుడు సంబంధిత పేరాని సెలెక్ట్ చేసుకోవడం మర్చిపోకండి. ఎంచుకున్న పేరాకే ఇవి వర్తిస్తాయి.




## Hyphenation సెట్టింగులు

పేజ్‌మేకర్ డాక్యుమెంట్లలో సమాచారం టైప్ చేసేటప్పుడు ఏదైనా ఎక్కువ అక్షరాలు గల పదం ఒక లైన్‌లో ఇమడకపోయినప్పుడు పేజ్‌మేకర్ ఆ పదం లోని కొంత భాగాన్ని తర్వాతి లైన్‌కి తరలిస్తుంది. అలా కొంత పదం ఒక లైన్‌లోనూ మరికొంత పదం వేరొక లైన్‌లోనూ ఉన్నప్పటికీ ఆ పదం అర్థం మారిపోకుండా పేజ్‌మేకర్ జాగ్రత్త తీసుకుంటుంది. ఈ ప్రక్రియనే Hyphenation అని వ్యవహరిస్తారు. పేజ్‌మేకర్ Type మెనూలో ఉండే Hyphenation అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నప్పుడు పై చిత్రంలోని విధంగా స్క్రీన్‌పై డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో వేర్వేరు ఆప్షన్లు లభిస్తుంటాయి. ఈ సదుపాయం వద్దనుకుంటే Hyphenation అనే ప్రదేశం వద్ద Off అనే రేడియో బటన్‌ని క్లిక్ చేయాలి. హైఫనేషన్ ఆన్ చేయబడి ఉన్నప్పుడు మరిన్ని ఆప్షన్లు వస్తాయి:




**Manual only:** ఈ ఆప్షన్ సెట్ చేసినప్పుడు మనకు మనం పదాలను స్వంతంగా విరిచి వేయవలసి ఉంటుంది. పేజ్‌మేకర్ జోక్యం చేసుకోదు. **Manual plus dictionary:** డీఫాల్ట్‌గా ఈ ఆప్షన్ సెట్ చేయబడి ఉంటుంది. మన స్వయంగా పదాలను బ్రేక్ చేసుకోవడానికి అవకాశం కల్పించడంతోపాటు పేజ్‌మేకర్‌లో అంతర్గతంగా పొందుపరచబడిన డిక్షనరీ ఆధారంగా.. పదాల యొక్క అర్థం మారిపోకుండా పేజ్‌మేకర్ లైన్ చివర్లలోని పెద్ద పదాలను బ్రేక్ చేస్తుంది. మరింత సమాచారంతో మళ్లీ కలుద్దాం.

## త్వరలో కొత్త ప్రోగ్రామ్.. Adobe Apollo

PDF ఫైళ్లని ఓపెన్ చెయ్యడానికి Acrobat Reader ప్రోగ్రామ్‌ని ఉపయోగించినట్లే SWF ఎక్స్‌టెన్షన్ నేమ్ ఉండే ఫ్లాష్ ఫైళ్లని ఓపెన్ చెయ్యడానికి Macromedia Flash Player ప్రోగ్రామ్‌ని వాడుతుంటాం. అయితే 2007వ సంవత్సరంలో విడుదల కాబోతున్న Adobe Apollo అనే ప్రోగ్రామ్‌లో ఈ రెండు రకాల ఫైళ్లని ఓపెన్ చేసుకోవచ్చు. HTML సపోర్ట్ కూడా ఈ ప్రోగ్రామ్‌లో కల్పించబడుతోంది. వెబ్‌బ్రౌజర్‌తో సంబంధం లేకుండా standalone ప్రోగ్రామ్‌గా రన్ అవుతుంది ఈ ప్రోగ్రామ్! ప్రస్తుతం Macromedia Flash Playerలో SWF ఫైళ్లని EXE ఫైళ్లుగా కన్వర్ట్ చేసుకోవడానికి projector ప్రోగ్రామ్ లభిస్తున్నట్లు ఈ సరికొత్త Apollo ప్రోగ్రామ్‌లో.. ప్రత్యేకంగా ప్రొజెక్టర్ లభించదు. Apollo Runtime ఎన్విరాన్‌మెంట్‌ని మన సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా SWF ఫ్లాష్ ఏనిమేషన్లని EXE ఫైళ్లుగా కన్వర్ట్ చేసుకోవచ్చు. ఈ ప్రస్తుతం వాడబడుతున్న Macromedia Flash Player ప్రదేశంలో ఈ అపోలో ప్రోగ్రామ్‌ని మాక్రోమీడియా సంస్థ ప్రవేశపెట్టనుంది. మరోవైపు Adobe Reader సైతం యూజర్లకి అందుబాటులోనే ఉంటుంది. దశలవారీగా అపోలో సెల్‌ఫోన్ వెర్షన్ కూడా లభిస్తుంది.

మీరు రూపొందించే వెబ్‌పేజీలో tracker counterలను పొందుపరచడం ద్వారా ఎంతమంది ఆ సైట్‌ని విజిట్ చేసింది తెలుసుకోవచ్చు.

# పాత సంచికలు కావాలా..

'కంప్యూటర్ ఎరా' పాత సంచికలను మిస్ అయ్యామని, వాటిని పొందడం ఎలాగో తెలుపమంటూ అనునిత్యం పెద్దసంఖ్యలో పాఠకులు మా కార్యాలయానికి ఫోన్లు చేస్తున్నారు. కంప్యూటర్ ఎరాని అక్టోబర్-2001లో విడుదల చెయ్యడం జరిగింది. ఇప్పటివరకూ జూలై 2002,04, డిసెంబర్04, జూన్, సెప్టెంబర్, అక్టోబర్05 సంచికలు మినహా అన్నిసంచికలూ వెలువడ్డాయి. ప్రతీ సంచికలోనూ ఏ ఇతర పత్రికలోనూ లభించనంత అమూల్యమైన సమాచారాన్ని అందించడం జరిగింది. సో.. పాత సంచికలు కావలనుకునే వారు, మీకు ఏ సంచిక కావాలో తెలియజేస్తూ, ఈ క్రింది చిరునామాకు ఒక్కో సంచికకు రూ. 12 చొప్పున ఎం.ఓ ద్వారా పంపిస్తే వెంటనే కాపీలు మీ అడ్రస్‌కి చేరవేస్తాం.

**కంప్యూటర్ ఎరా (సర్క్యులేషన్)**

**2-2-1130/23/1/డి/1, ఇండియన్ బ్యాంక్ వెనుక,**

**శివంరోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్. ఫోన్:27673494.**

Bandla Publications పేరిట ఎం.ఓ పంపించండి.

## నవంబర్ 2001 సంచిక హైలైట్స్



కంప్యూటర్ వైరస్‌ల గురించి ప్రత్యేక అనుబంధంతో పాటు, జాబ్స్ పరంగా ఇప్పటికీ కంప్యూటర్స్ ఎలా హాట్ ఛాయిసే, లినక్స్ ప్రోగ్రామింగ్ ఉపాధి అవకాశాలు, ధరలు తగ్గాయి కొనుగోళ్లకు తగిన తరుణం ఇదే, కంప్యూటర్లో టివి ప్రోగ్రాములను ఎలా చూడొచ్చు, సాఫ్ట్‌వేర్ల ఎలా ఇన్‌స్టాల్ చేసుకోవాలి, LAN ఎలా పనిచేస్తుంది?, మీడియా ప్లేయర్లపై టిప్స్, ట్రిక్స్, షార్ట్‌కట్ మెథడ్స్, రెజ్యూమ్ రూపకల్పనలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సి++ గురించి తెలుసుకోవలసిన నిజాలు, ఆధునిక తరం ప్రాసెసర్ పెంటియం 4, మల్టీమీడియా, విజువల్ బేసిక్, విండోస్ 98, డెస్క్‌టాప్ పబ్లిషింగ్, యునిక్స్ మైక్రోసాఫ్ట్ ఆఫీస్ క్లాస్‌రూమ్‌లు, స్మాల్‌థింగ్స్, పదాలు చెప్పే కధలు.. మరెన్నో ప్రయోజనకరమైన వ్యాసాలు, శీర్షికలు ఈ సంచిక ప్రత్యేకం!!

## అక్టోబర్ 2001 సంచిక హైలైట్స్



కంప్యూటర్ నుండి గరిష్ట ప్రయోజనం పొందడం ఎలా? అనే అనుబంధంతో పాటు ఆడియో క్యాసెట్లలోని పాటల్ని కంప్యూటర్లో రికార్డ్ చేసుకోవడం ఎలా, అంతర్జాతీయ గుర్తింపు గల సన్ సర్టిఫికేషన్ కోర్సులు, స్వంతంగా పిసి ఉన్న ప్రతి ఒక్కరూ చెయ్యదగ్గ కొన్ని వ్యాపారాలు, లినక్స్‌కు హార్డ్‌వేర్ అడ్డంకులు తొలిగేదెన్నడు?, కంప్యూటర్ ఉద్యోగానికి అప్లై చేసేవారు కవరింగ్ లెటర్ల ప్రిపరేష న్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు, హార్డ్‌డిస్క్ క్రాష్ నుండి ఎలా కోలుకోవాలి, ఆణిముత్యాల్లాంటి ఇంక్‌జెట్ ప్రింటర్ల సమీక్ష, వెల్లువెత్తుతున్న 'వేర్స్' వెబ్‌సైట్లు, విండోస్‌కు గుండెకాయ సిస్టమ్ రిజిస్ట్రీ, సమర్థుల పాలిట వరం 'ఎంబెడ్డెడ్ సిస్టమ్స్'.

**పాఠకులకు గమనిక: అక్టోబర్ 2001 ప్రారంభ సంచిక కాపీలు అయిపోయాయి. దయచేసి పాతసంచికలు కావలసినవారు ఈ కాపీకి డబ్బులు పంపించవద్దని మనవి చేస్తున్నాం.**

## డిసెంబర్ 2001 సంచిక హైలైట్స్



'ఇంటర్నెట్ ప్రపంచంలో విహరిద్దాం రండి' అనే అనుబంధంతో విడుదలైన ఈ సంచికలో ఇన్‌స్టాల్‌మెంట్‌లో కంప్యూటర్ కొనడం ఎలా, డబ్బునీ/ కాలాన్నీ ఆదా చేసే కంప్యూటర్ టిప్స్, ఎనీ డౌట్స్ ప్లీజ్, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లలో ఉజ్వల భవిత, ఫ్రీవేర్లు అవి దొరికే వెబ్‌సైట్లు, అవసరం లేని సాఫ్ట్‌వేర్లని ఎలా అన్‌ఇన్‌స్టాల్ చేసుకోవాలి, WinAMPలో మీకు తెలియని సదుపాయాలు, రీసైకిల్ బిన్‌లో ఫైళ్లు ఏమవుతాయి, విండోస్ మిలీనియం టిప్స్, ట్రిక్స్, షార్ట్‌కట్ మెథడ్స్, సిడిల్లో వివిధ ఫార్మేట్లు, Direct X డ్రైవర్ల ఉపయోగమేమిటి?, మెయిల్ ఎకౌంట్ ఎలా క్రియేట్ చేసుకోవాలి, మోనిటర్‌లో పరిగణనలోకి తీసుకోవలసిన ముఖ్యాంశాలు, బియస్సీ కంప్యూటర్ సైన్స్ మెటీరియల్ ఇంకా అన్ని టాపిక్స్‌పై క్లాస్‌రూమ్ శీర్షికలు ఉన్నాయి.

## జనవరి 2002 సంచిక హైలైట్స్



కాలం తీరిన సిలబస్‌లు ఇంకెన్నాళ్లు?, డిటిపి ఆపరేటర్ కెరీర్ ప్రొఫైల్, ప్రింటర్ సెలెక్షన్ గైడ్, ఎనీ డౌట్స్ ప్లీజ్, డిటిపి, విజువల్ బేసిక్, హార్డ్‌వేర్, ఎం.ఎస్. ఆఫీస్, మల్టీమీడియా క్లాస్‌రూమ్స్, కాల్ సెంటర్ కెరీర్ ఎలా ఉంటుంది, ఉచిత సాఫ్ట్‌వేర్లు అందించే వెబ్‌సైట్ల వివరాలు, స్టార్ట్ మెనూని నీట్‌గా ఎలా అరేంజ్ చేసుకోవాలి, మీ కంప్యూటర్‌ని రక్షించుకోవడం ఎలా, నెట్‌వర్క్‌లో పనిచెయ్యబోయేటప్పుడు తెలుసుకోవలసిన విషయాలు, డౌన్‌లోడింగ్ ఎలా చెయ్యాలి, పాస్‌వర్డ్ సెక్యూరిటీ, FreeHand Tips&Tricks, హార్డ్‌వేర్ డ్రైవర్లని ఇన్‌స్టాల్ చెయ్యడం ఎలా, బియస్సీ మోడల్ పేపర్స్, విండోస్, యునిక్స్ క్లాస్‌రూమ్స్, పనికొచ్చే యుటిలిటీ ప్రోగ్రాములు, ఫార్మేట్ చెయ్యకుండానే విండోస్ రీఇన్‌స్టాల్ చెయ్యడం ఎలా, పిసి యూజర్లని ఇబ్బందిపెట్టే కామన్ ప్రాబ్లెమ్స్‌పై ప్రత్యేక అనుబంధం.. ఇంకా మరెన్నో వ్యాసాలు.

డిజిటల్ కెమెరా కొనేటప్పుడు డిజిటల్ జూమ్ ఎంత ఎక్కువ ఉన్నా ఉపయోగం లేదు.. ఆప్టికల్ జూమ్ ఎక్కువగా ఉన్నది తీసుకోండి.

## డిసెంబర్ 2002 సంచిక ప్రత్యేకతలు

షేర్డ్ కనెక్షన్ స్పీడ్ ఎలా పెంచుకోవాలి, గేట్‌కీపర్ ఎలా ఉపయోగించాలి, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లను ఎందుకు నమ్మకూడదంటే, ప్రోగ్రాములకు అప్‌డేట్లు అవసరం, Word కష్టాలు, మోడెమ్ ఇన్‌స్టలేషన్/ఇంటర్నెట్ కనెక్షన్, రిజిస్ట్రీ టిప్స్, సరిక్రొత్త సాఫ్ట్‌వేర్లు, పిసి ట్రబుల్‌షూటింగ్, స్మాల్ థింగ్స్, పిసి టిప్స్ అండ్ ట్రిక్స్‌పై ప్రత్యేక వ్యాసం




## జనవరి 2003 సంచిక హైలైట్స్

వారు చెప్పిందే మంచి ప్రోడక్ట్, వర్డ్ కష్టాలు, మెమరీ బాధలు అర్థం చేసుకుందామా, రిజిస్ట్రీ టిప్స్, మైటీ ఫ్యాక్స్ ఎలా ఉపయోగించాలి, పిసి ట్రబుల్‌షూటింగ్, విండోస్ ఎక్స్‌పి టిప్స్ అండ్ ట్రిక్స్,ఎనీ డౌట్స్ ప్లీజ్, స్మాల్ థింగ్స్, 'సిడి-ఇన్‌సైడ్‌స్టోరీ' ప్రత్యేకవ్యాసం.




## ఫిబ్రవరి 2003 సంచిక హైలైట్స్

CompuPic Pro ఎలా ఉపయోగించాలి, కేప్చరింగ్2 కన్వర్షన్, స్పీడప్ యువర్ పిసి, ఫొటోషాప్, విజువల్‌బేసిక్, విండోస్, మైక్రోసాఫ్ట్ వర్డ్ క్లాస్‌రూమ్ శీర్షికలు, గవర్నమెంట్ వెబ్‌సైట్లు, సరిక్రొత్త సాఫ్ట్‌వేర్లు, శక్తివంతమైన సిస్టమ్ సాఫ్ట్‌వేర్, పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి, ఎనీడౌట్స్ ప్లీజ్, 'సి'ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్,'సిస్టమ్ టూల్స్' కవర్‌స్టోరీ!



## మార్చి 2003 సంచిక ప్రత్యేకతలు

కంప్యూటరైజేషన్ అంటే ఇదేనా, సాఫ్ట్‌వేర్‌కి హార్డ్‌వేర్ తాళాలు, రిజిస్ట్రీ టిప్స్, పవర్‌ప్రొటెక్షన్, Photo2VCD ఎలా ఉపయోగించాలి, ఇదెక్కడి అన్యాయం, పిసి ట్రబుల్‌షూటింగ్, స్మాల్‌థింగ్స్, సరిక్రొత్త సాఫ్ట్‌వేర్లు, 'సి' లాంగ్వేజ్, ఇంక్‌జెట్ కాట్రిడ్జ్ రీఫిల్లింగ్, హార్డ్‌వేర్ మాస్టర్ అవండి, SMS ఉపయోగించడం ఎలా, 'బ్రౌజింగ్ బాతాఖానీ' కవర్‌స్టోరీ!




















# CADD DIMENSION

SPECIAL PACKAGES/ DISCOUNTS

CAD/CAM/CAE/GIS/PM

TRAINING/ PLACEMENTS

For Engineers/ Diploma Students/ Professionals

- Weekend Batches
- Free Demo Classes
- Guest Lectures

PROJECT GUIDANCE WITH LIVE PROJECTS

Srigiri Complex, Opp: Dilsukh Nagar Bus Depot, Dilsukh Nagar, Hyderabad

Ph: 55635836, M: 9848733583

స్మాల్‌థింగ్స్

# స్మాల్ థింగ్స్

**చిట్టి చిట్కాలను వివరంగా తెలిపే విశిష్ట శీర్షిక!!**

## ఆన్‌లైన్‌లోనే Flow Charts డ్రా చేసుకోవచ్చు

ఇంజనీరింగ్, ప్రోగ్రామింగ్ వంటి రంగాల్లో flow charts ఎక్కువగా ఉపయోగించబడుతుంటాయి. పిసిపై ఫ్లోఛార్ట్‌లను డిజైన్ చెయ్యడానికి సహజంగా Smart Draw వంటి ఖరీదైన సాఫ్ట్‌వేర్లని వాడుతుంటారు. అయితే అంత ఖర్చుపెట్టనవసరం లేకుండానే ప్రస్తుతం ఉచితంగా నెట్‌పై http://www.cumulatelabs.com/cumulatedraw/ అనే వెబ్‌సైట్‌లో




నేరుగా ఆన్‌లైన్‌పైనే మనకు కావలసిన షేప్‌లను ఎంచుకుని రెడీమేడ్‌గా ఫ్లోఛార్ట్‌లను డిజైన్ చేసుకునే సదుపాయం ఉచితంగా కల్పించబడుతోంది. IE 6, Firefox 1.5/2.0 వెర్షన్ల బ్రౌజర్లలో ఈ ఆన్‌లైన్ డ్రాయింగ్ ప్రోగ్రామ్ రన్ అవుతుంది. ఫ్లోఛార్ట్‌ల డిజైనింగ్ పూర్తయిన తర్వాత JPEG, PNG, SVG, PDF, MMD, FMD వంటి వివిధ ఫార్మేట్లలో మన సిస్టమ్‌లో సేవ్ చేసుకోవచ్చు.

## Orkut ఎకౌంట్ ఉందా.. కొన్ని టిప్స్ ఇవిగో!

స్నేహితులు, సన్నిహితులతో అభిరుచులను పంచుకోవడానికి ఇటీవలి కాలంలో విస్తృతంగా ఉపయోగిస్తున్న Orkut కమ్యూనిటీలో అకౌంట్ కలిగి ఉన్నవారు కొన్ని చిట్కాలను పాటించవచ్చు. Orkut అకౌంట్‌లోకి లాగిన్ అయి ఉండీ కూడా ఇతరులకు invisibleగా కన్పించాలంటే.. edit profile ఆప్షన్‌లోకి వెళ్లి First, Second Nameల స్థానంలో ఆల్రెడీ ఉన్న పేర్లని తొలగించి ALT+0173 (Alt బటన్‌తో పాటు 0173 సంఖ్యలు) అనే షార్ట్‌కట్‌ని టైప్ చేయండి. First, Last Name రెండింటికీ ఇలా చేస్తే మీరు invisible అయిపోతారు. అలాగే మనం పోస్ట్ చేసే మెసేజ్ రివర్స్‌లో mirrorగా పంపించబడాలంటే మెసేజ్‌కి ముందు..




& # 8 2 3 8 అనే కోడ్‌ని టైప్ చేయండి. దీనితో మీరు పోస్ట్ చేసే మెసేజ్ రివర్స్‌లో వెళుతుంది.

## వివిధ వెబ్ మెసెంజర్లనీ వాడుకోవచ్చు..

Yahoo, MSN వంటి మెసెంజర్ ప్రోగ్రాముల్ని వాడడానికి వీల్లేకుండా కొన్ని సంస్థల్లో ఫైర్‌వాల్ ద్వారా ఆయా ప్రోగ్రాములు బ్లాక్ చేయబడుతుంటాయి. అలాంటప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో మెసెంజర్ ద్వారా సన్నిహితులతో కమ్యూనికేట్ చేయాలంటే ఆయా సంస్థలు వెబ్‌సైట్ల ద్వారా అందించే Web Messenger సర్వీసులను ఉ




పయోగించుకోవచ్చు. మీ IE బ్రౌజర్‌లో messenger.yahoo.com/webmsgr.fmsgr.php అనే అడ్రస్‌ని టైప్ చేయడం ద్వారా Yahoo Web Messengerనీ, http://webmessenger.msn.com అనే సైట్ ద్వారా MSN Web Messenger లోనికీ ప్రవేశించవచ్చు. ఈ సర్వీసులు TCP Port 80 ద్వారా రన్ అవడం వల్ల ఫైర్‌వాల్ బ్లాక్ చేయదు.

## IEలో ఫైర్‌ఫాక్స్ మాదిరి సెర్చ్ సదుపాయం




## XML రూపం సంతరించుకోనున్న ఆఫీస్

Office 12 వెర్షన్‌గా పిలవబడే Office 2007 వెర్షన్‌లో భారీ మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. వాటిలో XML ఆధారిత ఫైల్ ఫార్మేట్లు ఓ విప్లవాత్మకమైన పరిణామం! Word వంటి ఏ ఆఫీస్ ప్రోగ్రామ్‌లో అయినా డాక్యుమెంట్లని క్రియేట్‌చేసి Save ఆప్షన్‌ని క్లిక్ చేసిన వెంటనే ఆయా ఫైళ్లు .DOC, XLS, PPT వంటి ఎక్స్‌టెన్షన్ నేమ్‌లకు బదులు .DOCX, .XLSX, PPTX అనే OpenXML ఫార్మేట్లలోకి సేవ్ చేయబడతాయి. పాతతరం DOC, XLS, PPT వంటి ఫార్మేట్లు కావాలంటే ఆ మేరకు SaveAs ద్వారా ఆప్షన్లని ఎంచుకోవలసిందే! ప్రతీ ఎక్స్‌టెన్షన్ నేమ్‌కీ చివర X అనే కొత్త అక్షరం చేర్చబడుతోంది. Office 2007 వాడేవారికి ప్రాబ్లెమ్ లేదు కానీ.. ఏదైనా Office 2007 అప్లికేషన్‌తో రూపొందించబడిన డాక్యుమెంట్‌ని Office 2003, Office XP వంటి పాత వెర్షన్లు వాడేవారికి పంపించినప్పుడే ఇబ్బంది ఏర్పడుతుంది. అలాంటప్పుడు ఆ కొత్త వెర్షన్ డాక్యుమెంట్‌ని పాత వెర్షన్‌లోకి మార్చుకోగలిగేలా కన్వర్టర్‌ని డౌన్‌లోడ్ చేసుకుంటారా అని స్క్రీన్‌పై ఓ మెసేజ్ చూపించబడుతుంది. కొత్త XML ఫార్మేట్ల ద్వారా ఫైళ్లు సాధ్యమైనంత కంప్రెస్ అయి డిస్క్‌లో సేవ్ చేయబడతాయి.

**Epocware File Manager ప్రోగ్రామ్‌ని ఉపయోగించి సిస్టమ్‌లోని ఫైళ్లని ఫోన్‌లోకి, ఫోన్‌లోని వాటిని సిస్టమ్‌లోకి మార్చుకోవచ్చు.**

Mozilla Firefox బ్రౌజర్ ఉపయోగించవారికి అందులో విండోకి క్రింది భాగంలో Find బార్ వస్తుందని తెలిసే ఉంటుంది. అయితే ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్‌లో మాత్రం Ctrl+F కీబోర్డ్ షార్ట్‌కట్‌ని ఉపయోగించినప్పుడు స్క్రీన్ మధ్య భాగంలో అడ్డంగా Find బాక్స్ ప్రత్యక్షమవుతుంది. IEలో కూడా Firefox మాదిరిగానే క్రింది భాగంలో Find బార్ రావాలనుకుంటే http://www.ieforge.com/InlineSearch/HomePage అనే వెబ్‌సైట్ నుండి 'Inline Search' అనే చిన్న ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

## వేర్వేరు వర్డ్ ప్రాసెసింగ్ ఫార్మెట్లలోకి కన్వర్షన్

ఇంతవరకూ మీరు WordStarపైనే పనిచేస్తూ అకస్మాత్తుగా MS Wordకి మారాలనుకున్నారనుకుందాం. పాత 'వర్డ్‌స్టార్' ఫైళ్లని Word సపోర్ట్ చేసే DOC ఫార్మెట్‌లోకి కన్వర్ట్ చేసుకోవాలి కదా! దీనికిగాను WordPort అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. Word, Lotus Notes, InterScript, MS Works, Enable WP, FirstChoice, GeoWrite, Ami Pro వంటి అనేక రకాల పాత, కొత్త వర్డ్ ప్రాసెసింగ్ ఫైల్‌టైప్‌ల్ని సపోర్ట్ చేసే ఈ ప్రోగ్రామ్ ఒక ఫార్మెట్ నుండి మరో ఫార్మెట్‌కి ఫైళ్లని కన్వర్ట్ చేయగలుగుతుంది. www.acii.com సైట్‌లో ట్రయల్ వెర్షన్ లభిస్తుంది.




## ప్యాకేజికి తగ్గ బ్యాండ్‌విడ్త్ ఎలా లభిస్తుంది?

Aksh బ్రాడ్‌బ్యాండ్ వంటి సర్వీసులను ఉపయోగించుకుంటున్న యూజర్లకి 64Kbps unlimited, 2GB Data Transfer వంటి వేర్వేరు ప్యాకేజీలు లభిస్తుంటాయి. మనకు కేటాయించిన స్పీడ్ మాత్రమే ఖచ్చితంగా ఎలా లభిస్తోంది అనే సందేహం చాలామందికి వచ్చే ఉంటుంది. మనం 24 Online వంటి క్లయింట్ ప్రోగ్రామ్‌లో మన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ టైప్‌చేసి.. సర్వర్‌కి కనెక్ట్ అయ్యేటప్పుడు మన వివరాలను తనిఖీచేసి మన సిస్టమ్‌కి ఓ డైనమిక్ IP అడ్రస్‌నీ, పోర్ట్‌ని సర్వర్ కేటాయిస్తుంది. అలాగే మన వివరాలకు తగ్గట్లుగా సర్వర్‌లో Package management, Cache management వంటి విభాగాల్లో మనం ఎంచుకున్న ప్యాకేజీకి తగ్గట్లుగానే బ్యాండ్‌విడ్త్ ప్రసారం చెయ్యబడేటట్లు కాన్ఫిగరేషన్ చేయబడి ఉంటుంది.




## Chatలో అడ్వర్‌టైజ్‌మెంట్లు కన్పించకుండా

Yahoo Messenger ద్వారా Yahoo Chatలోకి ప్రవేశించినప్పుడు మెసేజ్ విండోకి క్రింది భాగంలో వివిధ అడ్వర్‌టైజ్‌మెంట్లు డిస్‌ప్లే అవుతుంటాయి కదా! వాటి స్థానంలో మనకు నచ్చిన పిక్చర్ పొందుపరచబడేలా ఏర్పాటు చేసుకోవచ్చు. అదెలాగంటే.. Start>Run బాక్స్‌లో regedit అని టైప్ చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Yahoo\Pager\yurl అనే ప్రదేశంలో ఎడమచేతి వైపు Chat Adurl పేరిట ఓ స్ట్రింగ్ వేల్యూని క్రియేట్‌చేసి దానికి.. మీరు సెట్ చేయదలుచుకున్న ఇమేజ్ డిస్క్‌లో ఏ ప్రదేశంలో ఉందో ఆ లొకేషన్ యొక్క పాత్‌ని స్పెసిఫై చేయాలి. దీనితో Yahoo Chat విండోకి క్రింది భాగంలో మన పిక్చర్ ప్రదర్శించబడుతుంది. పాత్ ఇవ్వకపోతే ఏమీ డిస్‌ప్లే అవదు.




## సిడి/డివిడి డ్రైవ్‌లను లాక్ చేసుకోవచ్చు..

మీ సిస్టమ్‌లో ఉన్న సిడి/డివిడి డ్రైవ్‌లను ఇతరులు యాక్సెస్ చెయ్యకుండా లాక్ చేసుకోవడానికి CD-Rom Lock అనే సాఫ్ట్‌వేర్ ఒకటి దొరుకుతోంది. XP/2000/NT/2003 ఆపరేటింగ్ సిస్టమ్‌లపై మాత్రమే పనిచేసే ఈ సాఫ్ట్‌వేర్ మన సిస్టమ్‌లో ఉన్న ఏ ఆప్టికల్ డ్రైవ్‌నైనా యాక్సెస్ కాకుండా లాక్ చేసుకోవచ్చు. లాక్ చేయబడిన డ్రైవ్ కనీసం ఎజెక్ట్ కూడా అవకపోవడం విశేషం!




## పిల్లల కోసం ప్రత్యేకంగా సెర్చ్ ఇంజిన్

కావలసిన సమాచారం కోసం వెదకడానికి Google వంటి సెర్చ్ ఇంజిన్‌ని వాడుతుంటాం. అయితే కంటెంట్ ఫిల్టరింగ్ సదుపాయాలు ఉన్నప్పటికీ పిల్లలు పోర్నోగ్రఫీ, అడల్ట్ సమాచారాన్ని వెదకకుండా నిరోధించడంలో ఈ సెర్చ్ ఇంజిన్‌లు విఫలం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా పిల్లల కోసమే ఉద్దేశించబడిన www.zoo.com అనే సెర్చ్ ఇంజిన్‌ని మీ హోమ్ పేజీగా సెట్ చేసుకోండి. పిల్లలను ఆకట్టుకునే జంతువుల బొమ్మలతో కూడిన ఈ సెర్చ్ ఇంజిన్‌లో మీ పిల్లలు సెర్చ్ చేసే సమాచారం పూర్తిగా విజ్ఞానానికి, వినోదానికి సంబంధించినదై ఉంటుంది. ఉదా:కు.. ఎవరైనా పిల్లలు breast cancerఅని కీవర్డ్ టైప్‌చేస్తే దాని గురించి సమస్త సమాచారం లింక్‌ల రూపంలో లభిస్తుంది. అదే breast అని టైప్‌చేస్తే ఎలాంటి రిజల్టూ చూపించబడదు.

ఒకటి కంటే ఎక్కువ బ్రౌజర్లు మన సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్నప్పుడు డిఫాల్ట్‌గా సెట్ చేయబడినదో వాడబడుతుంటుంది.




# యూజర్ ఎకౌంట్లు, పర్మిషన్లు



నల్లమోతు శ్రీధర్

ఒక ఇంట్లో నలుగురు వ్యక్తులు ఉన్నారనుకుందాం. అందరికీ కంప్యూటర్ నాలెడ్జ్ ఉంది. అయితే వాడుకోవలసింది మాత్రం ఒకటే కంప్యూటర్‌ని అయితే.. ఎవరికివారు తమ అవసరాలు, ప్రైవసీని దృష్టిలో ఉంచుకుని కేవలం తమకు మాత్రమే పరిమితం అయ్యే విధంగా అప్లికేషన్లని ఇన్‌స్టాల్ చేసుకోవడం, డాక్యుమెంట్ల సేవింగ్ చేయాలనుకోవడం సహజం. ఒకే కంప్యూటర్‌పై ఇలా ఎవరికి వారికి వేర్వేరు సెట్టింగులు ఎలా సాధ్యపడతాయి.. అన్న సందేహానికి సమాధానమే User Accounts. ప్రతీ యూజర్‌కీ ఓ అకౌంట్, పాస్‌వర్డ్ క్రియేట్ చేస్తే అతను తన ఎకౌంట్‌తో లాగిన్ అయి పనిచేసుకుపోతాడు. అలాగే పలు కంప్యూటర్లతో నెట్‌వర్క్‌లో అనుసంధానం అయి ఉన్న సంస్థల్లో ఒక కంప్యూటర్‌లోని సమాచారం వేరే కంప్యూటర్‌పై ఉన్న ఇతర యూజర్లకి పంచిపెట్టడంలో కూడా.. వారికి ఏ మేరకు మన సమాచారంపై హక్కులు ఇవ్వాలి.. వంటి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. అలాంటప్పుడు ఇతరులకు షేర్ చెయ్యబడుతున్న ఫైళ్లు, ఫోల్డర్లు, ప్రింటర్ వంటి ఇతర వనరుల విషయమై విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో rights, permissionsని నిర్దేశించడానికి వీలుపడుతుంది. వివిధ యూజర్ ఎకౌంట్లని క్రియేట్ చేయడం, వాటికి పాస్‌వర్డ్‌లు సెట్ చేయడం, ఏ యూజర్ ఎకౌంట్‌కి ఏ రైట్స్, పర్మిషన్లు వర్తింపచెయ్యాలన్నది నిర్ణయించడం.. వంటి పలు అంశాలపై పెద్దగా అవగాహన లేని పిసి యూజర్ల కోసం ఈ ప్రత్యేక వ్యాసాన్ని అందించడం జరుగుతోంది. ఒకే కంప్యూటర్‌పై పలు యూజర్ ఎకౌంట్లు సృష్టించుకోదలుచుకున్న వారికి ఇది ఉపయుక్తంగా ఉంటుంది. అలాగే నెట్‌వర్క్‌లోని కంప్యూటర్లలో ఎలా ఫైళ్లు, ఫోల్డర్లు, ప్రింటర్ వంటి ఇతర వనరులు షేర్ చెయ్యబడతాయన్నది ఈ ప్రత్యేకవ్యాసం ద్వారా ఓ అవగాహనకు వచ్చే అవకాశముంది.

ప్రస్తుతం విండోస్ XPని అప్‌డేట్ చేసుకోవాలంటే Genuine Advantage Validation తనిఖీని తప్పనిసరిగా పూర్తి చేయాలి.

Windows XP వాడకం బాగా పెరిగింది. నెట్‌వర్కింగ్ అవసరాలకు, పలు యూజర్ ప్రొఫైల్స్‌ని మెయింటైన్ చెయ్యవలసిన వారు గతంలో Win NT, 2000 వంటి ఆపరేటింగ్ సిస్టమ్‌లను ఉపయోగించేవారు. ప్రస్తుతం XPలో వాటికన్నా మెరుగైన సదుపాయాలు పొందుపరచబడ్డాయి. ఈ నేపథ్యంలో XPలో యూజర్ ఎకౌంట్లని ఎలా క్రియేట్ చేయాలి, పలు రకాల ఎకౌంట్ల గురించి చూద్దాం.

## యూజర్ ఎకౌంట్ల అవసరం ఏమిటి?

శ్రీనివాస్, రాజారాం అనే ఇద్దరు వ్యక్తులు ఒకే కంప్యూటర్‌ని వాడుకోవలసిన పరిస్థితి వచ్చినప్పుడు శ్రీనివాస్ తన స్వంత డాక్యుమెంట్లు, మెయిల్ మెసేజ్‌లు, సాఫ్ట్‌వేర్లు రాజారాంకి వెల్లడి కావడానికి ఇష్టపడడు. అలాగే రాజారాం సైతం అంతే.. అతనికి ప్రైవసీ ఉంటుంది కదా! మరి ఒకరి సమాచారం మరొకరికి తెలియకుండా ఎవరికివారు వేర్వేరు చెయ్యబడుతూ ఒకే పిసిపై పనిచెయ్యాలంటే ఓ మార్గం ఉండాలి కదా. అదే User Accounts. ఇద్దరికీ రెండు ఎకౌంట్లు క్రియేట్‌చేసి పెడితే ఎవరి ఎకౌంట్‌లోకి వారు లాగిన్ అయి ఇతరుల జోక్యం లేకుండా పని చేసుకోగలుగుతారు.

## ControlPanel ద్వారా ఎకౌంట్ క్రియేషన్

XPలోని ControlPanelలో User Accounts ఆప్షన్ ద్వారా వివిధ యూజర్ ఎకౌంట్లని మేనేజ్ చేసుకోవచ్చు. దీన్ని క్లిక్ చేసిన వెంటనే క్రింది చిత్రంలో విధంగా విండో ఓపెన్ అవుతుంది. అందులో




ఆల్రెడీ క్రియేట్ చేయబడి ఉన్న యూజర్ ఎకౌంట్లతోపాటు కొత్త Accountని క్రియేట్ చెయ్యడానికీ ఆప్షన్ లభిస్తుంది. Create a New Account అనే ఆప్షన్‌ని క్లిక్‌చేసి.. వెంటనే ప్రత్యక్షమయ్యే బాక్స్‌లో ఆ ఎకౌంట్ పేరుని పేర్కొనండి. ఆ తర్వాత క్రింది చిత్రంలోని విధంగా మరో ఆప్షన్ వస్తుంది. అందులో Account Type




ని సెలెక్ట్ చేసుకుని Create Account అనే బటన్‌ని క్లిక్ చేయాలి. దానితో windows మనం పేర్కొన్న పేరుతో ఎకౌంట్‌ని సృష్టిస్తుంది.

## ఏ ఎకౌంట్ ఎంత శక్తివంతమైనది?

User Accountని క్రియేట్ చేసేటప్పుడు ఎకౌంట్ పేరు ఇచ్చిన తర్వాత రెండవ డైలాగ్‌బాక్స్‌లో Computer Administrator, Limitedలలో ఏ తరహాకి చెందిన ఎకౌంటో ఎంచుకోమని అడగబడుతుంది కదా! ఈ రెండు రకాల ఎకౌంట్లకి చాలా వ్యత్యాసముంది.

**అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్:** అన్ని ఎకౌంట్లలోకీ అత్యంత శక్తివంతమైనది Administrator ఎకౌంట్! అడ్మినిస్ట్రేటర్ హోదా కలిగిన యూజర్ కంప్యూటర్లో తనకు మాత్రమే పరిమితమయ్యేలా లేదా అందరు యూజర్లకి వర్తించేలా ప్రోగ్రాముల్ని ఇన్‌స్టాల్ చెయ్యగలుగుతాడు, కొత్త హార్డ్‌వేర్ డ్రైవర్లని ఇన్‌స్టాల్ చేయగలుగుతాడు. సిస్టమ్ మొత్తానికీ వర్తించేలా ఏ మార్పులైనా చేయగలుగుతాడు, కొందరు యూజర్లు ప్రైవేట్‌గా పెట్టుకునే ఫైళ్లతో సహా సిస్టమ్‌లోని అన్ని ఫైళ్లనీ యాక్సెస్ చెయ్యగలుగుతారు, కొత్త యూజర్ ఎకౌంట్లని క్రియేట్, డిలీట్ చెయ్యవచ్చు, ఇతరుల ఎకౌంట్ల పాస్‌వర్డ్‌లు మార్చడం వంటి మోడిఫికేషన్లు చేయవచ్చు, తమ స్వంత ఎకౌంట్ పేరుని, typeని మార్చుకోవడానికి కూడా వీలవుతుంది. అంటే పిసిపై సర్వహక్కులూ

## 9x ఆపరేటింగ్ సిస్టమ్‌లు సురక్షితం కాదు

విండోస్ 98/Me వంటి ఆపరేటింగ్ సిస్టమ్‌లు User Accountsకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. కనీసం సిస్టమ్‌లోకి లాగిన్ అవడానికి యూజర్ తప్పనిసరిగా పాస్‌వర్డ్ ఇవ్వాలని కూడా ఆయా OSలు వత్తిడిపెట్టవు. అందుకే బూట్ అయిన తర్వాత logon బాక్స్‌లో కూడా పాస్‌వర్డ్ టైప్ చెయ్యకుండా సింపుల్‌గా Escకీని ప్రెస్ చేస్తే నేరుగా డెస్క్‌టాప్ ప్రత్యక్షమవుతుంది. దీన్నిబట్టి 98, Me ఆపరేటింగ్ సిస్టమ్‌లలో సెక్యూరిటీ ఎంత చిన్నచూపు చూడబడిందో అర్థమై ఉంటుంది. ఒక కంప్యూటర్‌పై ఒక యూజర్ పనిచేసేటప్పుడు ఈ OSలు బాగానే ఉంటాయి కానీ, పలువురు యూజర్లు 'వేర్వేరుగా' పనిచెయ్యడానికి ఇవి అనుకూలం కాదు.

## Firefox తక్కువ మెమరీ వాడుకునేలా..

Mozilla Firefox బ్రౌజర్ వినియోగం క్రమేపీ పెరుగుతోంది. స్వతహాఆ ఉచిత సాఫ్ట్‌వేర్ అవడం, అనేక ఎక్స్‌టెన్షన్లు లభిస్తుండడం వల్ల పలువురు దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారు. మీరూ Fire Fox వాడుతున్నట్లయితే ఆ ప్రోగ్రామ్ మినిమైజ్ చేయబడి ఉన్నప్పుడు RAM తక్కువగా ఉపయోగించబడేలా కాన్ఫిగర్ చేయవచ్చు. అడ్రస్‌బార్‌లో about:config అని టైప్‌చేసి వెంటనే వచ్చే పేజీలో మౌస్‌తో రైట్‌క్లిక్‌చేసి New>Boolean అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. ఇప్పుడు ఆ ఎంట్రీకి config.trim_on_minimize అనే పేరుని ఇచ్చి Trueగా సెట్ చేయండి. ఇప్పుడు FireFox రీస్టార్ట్ చేస్తే ఆ టెక్నిక్ పనిచేయనారంభిస్తుంది. ఇకపోతే FireFox అడ్రస్ బార్‌లో about అని టైప్‌చేస్తే వెర్షన్ నెంబర్, కాపీరైట్ వంటి వివరాలూ, about:config అని టైప్‌చేయడం ద్వారా Configuration Console అనే పేజీ, about:cache అని టైప్‌చేసి మెమరీ, file cache వివరాలూ, about:plugins అని టైప్‌చేసి మన ఫైర్‌ఫాక్స్ ప్రోగ్రామ్‌లో ఆల్రెడీ ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న వివిధ ప్లగ్‌ఇన్‌ల వివరాలూ, about:credits అని టైప్‌చేసి Firefox రూపకల్పనలో పాలుపంచుకున్న పలువురు ప్రోగ్రామర్ల పేర్లూ తెలుసుకోవచ్చు.

Macromedia Captivate అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగించి స్క్రీన్‌పై అంశాలను రికార్డ్ చెయ్యడానికి వీలు పడుతుంది.

Administrator ఎకౌంట్ హోదా కలిగిన వ్యక్తికి ఉంటాయన్నమాట. అయితే మనం చివర చెప్పుకున్నట్లు Administrator తన ఎకౌంట్ టైప్‌ని మార్చుకోవడానికి ఓ పరిమితి ఉంది. సిస్టమ్‌లో రెండు Administrator ఎకౌంట్లు లభిస్తున్నప్పుడు మాత్రమే రెండింటిలో ఒక అడ్మినిస్ట్రేటర్ తన ఎకౌంట్ టైప్‌ని Limited or Standard ఎకౌంట్‌గా మార్చుకోగలుగుతారు. లేకపోతే మారడం కుదరదు.

**లిమిటెడ్ ఎకౌంట్లు:** ఏ యూజర్ ఎకౌంట్ అయితే Limited అనే హోదాలో సృష్టించబడి ఉందో.. ఆ యూజర్ కేవలం తన పాస్‌వర్డ్‌ని మార్చుకోగలడు, పాస్‌వర్డ్ తీసేయగలడు, అలాగే తన ఎకౌంట్‌కి చూపించబబడుతున్న pictureని మార్చుకోగలుగుతాడు. కేవలం ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న డీఫాల్ట్ అప్లికేషన్లతో మాత్రమే పని చేసుకుపోయేలా.. సిస్టమ్‌కి సంబంధించిన ముఖ్యమైన మార్పులు ఏమీ చెయ్యకుండా నియంత్రించడానికి సాధారణ యూజర్లకి ఇలాంటి Limited Accountsని క్రియేట్ చేయడం జరుగుతుంది.

**స్టాండర్డ్ ఎకౌంట్లు:** Administrator, Limited ఎకౌంట్లకి మధ్యే మార్గంగా Standard User అనే మరో ఎకౌంట్ టైప్ ఉంది. ఈ యూజర్లకి కూడా దాదాపు Limited Usersకి ఉన్న పరిమితులే ఉ




ంటాయి. అయితే తమకు కావలసిన సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసుకోవడానికి స్వేచ్ఛ లభిస్తుంది. అయితే ఆల్రెడీ ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న అప్లికేషన్లని uninstall చెయ్యడం మాత్రం కుదరదు. కేవలం network domainలలో మాత్రమే ఈ తరహా Standard User ఎకౌంట్లని క్రియేట్ చేసుకోవడానికి ఆప్షన్ లభిస్తుంది.

**గెస్ట్ ఎకౌంట్:** పేరుకు తగ్గట్లే కంప్యూటర్లో తమకంటూ స్వంతంగా User account లేని గెస్ట్‌లు తాత్కాలికంగా కంప్యూటర్‌ని వాడుకోవడానికి ఉపయోగపడేదే Guest Account. ఈ ఎకౌంట్‌తో




సిస్టమ్‌లోకి లాగిన్ అయిన యూజర్లు ఎలాంటి కంప్యూటర్ సెట్టింగులనూ యాక్సెస్ చెయ్యలేరు, పాస్‌వర్డ్ ప్రొటెక్ట్ చెయ్యబడిన ఉన్న ఫైళ్లని ఓపెన్ చేయలేరు. కేవలం ఇంటర్నెట్ వినియోగం కోసమే ఈ Guest ఎకౌంట్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. డీఫాల్ట్‌గా Guest Account డిసేబుల్ చెయ్యబడి ఉంటుంది. అవసరం అనుకుంటే ControlPanel>User Accounts విండోలో Guest అనే ఐకాన్‌ని క్లిక్ చేసినప్పుడు పై చిత్రంలో విధంగా డైలాగ్‌బాక్స్ వస్తుంది. అక్కడ Turn On the Guest Account అనే బటన్‌ని క్లిక్ చేస్తే Guest ఎకౌంట్ ఎనేబుల్ చెయ్యబడుతుంది. దీన్ని ఎనేబుల్ చెయ్యడానికి ముందు.. సిస్టమ్‌లోని అన్ని యూజర్ ఎకౌంట్లకి పాస్‌వర్డ్‌లు సెట్ చేయడం మర్చిపోకండి. ఏదైనా User accountకి పాస్‌వర్డ్ సెట్ చెయ్యబడి లేకపోయినట్లయితే.. Guest హోదాలో సిస్టమ్‌లోకి లాగిన్ అయిన యూజర్ ఆ యూజర్ ఎకౌంట్ యొక్క My Documents ఫోల్డర్‌లోని ఫైళ్లని ఓపెన్ చేసే చూసే ప్రమాదముంది.

## ఎకౌంట్‌కి పాస్‌వర్డ్ సెట్ చేయడం ఎలాగంటే..

కంట్రోల్ పేనల్ ద్వారా ఏదైనా User Accountని క్రియేట్ చేసిన తర్వాత ఆ ఎకౌంట్‌కి పాస్‌వర్డ్‌ని సెట్ చేయడం ద్వారా కేవలం ఆ యూజర్ మాత్రమే ఆ ఎకౌంట్‌తో లాగిన్ అయ్యేలా సంరక్షించుకోవచ్చు. పాస్‌వర్డ్‌ని సెట్ చెయ్యడానికి User Accountని క్లిక్‌చేసి వెంటనే ప్రత్యక్షమయ్యే మరో విండోలో ఎడమచేతి వైపు ప్రదేశంలో Create a Password అనే ఆప్షన్‌ని క్లిక్ చేయాలి. వెంటనే 24వ పేజీలోని చిత్రంలోని విధంగా Create a password for your account అనే విండో వస్తుంది. అందులో మనం సెట్ చెయ్యదలుచుకున్న పాస్‌వర్డ్‌ని టైప్‌చేసి, దాన్ని confirm చేయాలి. పాస్‌వర్డ్ మర్చి

## హిడెన్ అడ్మినిస్ట్రేటర్ ఎకౌంటూ ఒకటుంటుంది

Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు మనకు తెలియకుండానే XP Administrator అనే పేరుతో ఓ అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్‌ని క్రియేట్ చేస్తుంది. ఇన్‌స్టలేషన్ సమయంలో అడ్మినిస్ట్రేటర్ పాస్‌వర్డ్ టైప్ చేయమని కోరబడుతుంది కదా.. దానర్థం ఆ డీఫాల్ట్ అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్‌కి పాస్‌వర్డ్ ఇవ్వమని అన్నమాట. అయితే ఈ ప్రైమరీ అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్ Welcome స్క్రీన్‌లో కన్పించదు. అందుకే అదొక ఎకౌంట్ ఉందని చాలామంది యూజర్లకి తెలియనే తెలియదు. ఇన్‌స్టలేషన్ పూర్తయిన తర్వాత చివరి దశలో User Accounts క్రియేట్ చేయమని కోరినప్పుడు మనం పేర్కొనే Accounts మాత్రమే వాడుకలో ఉంటాయని మనం భావిస్తూ ఉంటాం తప్ప హిడెన్ ఎకౌంట్ ఒకటి ఉందన్న విషయం అసలు పరిగణనలోకే తీసుకోం!

## మీడియాప్లేయర్ 10లో ప్రైవసీ సెట్టింగులు

మీ సిస్టమ్‌లో Windows Media Player 10 వెర్షన్ ఉన్నట్లయితే అందులోని కొన్ని ఆప్షన్లని సెట్ చేయడం ద్వారా మీరు ఏయే ఫైళ్లని ప్లే చేశారు.. వంటి వివరాలు ఇతరుల కంట పడకుండా జాగ్రత్త వహించవచ్చు. Tools>Options అనే ఆప్షన్ ఎంచుకుని వెంటనే ప్రత్యక్షమయ్యే బాక్స్‌లో Privacy విభాగంలోని Save file and URL history in the player' అనే ఆప్షన్‌ని డిసేబుల్ చేస్తే మీరు ఓపెన్‌చేసిన ఫైళ్ల వివరాలు ఇతరులు గుర్తించలేరు. మనం Media Playerని ఎలా ఉపయోగిస్తున్నామన్న సమాచారం ఎప్పటికప్పుడు మైక్రోసాఫ్ట్ సంస్థకు చేరవేయబడేలా ప్లేయర్‌లో డీఫాల్ట్‌గా సెట్ చేయబడి ఉంటుంది. దీనిని డిసేబుల్ చేయడానికి Tools>Options>Privacy అనే విభాగంలో Customer Experience Improvement Program అనే ఆప్షన్ వద్ద టిక్ తీసేయండి. మనం ప్లే చేసిన సిడిలు, డివిడిల సమాచారం కన్పించకుండా ఉండాలంటే.. Tools>Options>Privacy>History అనే విభాగంలో Clear Caches అనే ఆప్షన్‌ని టిక్ చేయండి. దీనితో అప్పటివరకూ, సిస్టమ్‌లో స్టోర్ అయిన మీరు ప్లే చేసిన సిడి/డివిడి ఫైళ్ల వివరాలు చెరిపి వేయబడతాయి, ఈ చిట్కాలతో మీ ప్రైవసీ కాపాడుకోండి.

వివిధ వెబ్‌సైట్లలో లభించే snippetల సాయంతో మనం రూపొందించే వెబ్‌పేజీల్లో అదనపు సదుపాయాలు ఎంబెడ్ చేయవచ్చు.

పోయినప్పుడు గుర్తు తెచ్చుకోవడానికి వీలుగా 'Type a word or phrase to use as a passwod hint' అనే బాక్స్‌లో ఏదైనా వాక్యాన్ని టైప్ చేయండి. అంటే.. ఆ వాక్యం చూడగానే మీరు సెట్‌చే




సుకున్న పాస్‌వర్డ్ మీకు గుర్తుకు వచ్చే విధంగా అన్నమాట. లాగిన్ బాక్స్‌లో ఈ hint కూడా చూపించబడుతుంటుంది, కాబట్టి మీ hint చూడగానే మీరు సెట్ చేసుకున్న పాస్‌వర్డ్ ఇతరులకు తెలిసిపోయేటంత సులభంగా మాత్రం hint ఇవ్వకండి సుమా! అల్రెడీ సెట్ చెయ్యబడి ఉన్న పాస్‌వర్డ్‌ని మార్చాలంటే User Accountని సెలెక్ట్ చేసుకుని Change My Password అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. పాస్‌వర్డ్‌ని మార్చేటప్పుడు New Password ఫీల్డ్‌ని ఖాళీగా ఉంచినట్లయితే పాస్‌వర్డ్ ఏమీ సెట్ చేయలేదని అర్థం.

## ఎకౌంట్ క్రియేట్ చేసినప్పుడు జరిగే మార్పులు

కొత్తగా User Accountని క్రియేట్ చేసినప్పుడు ఆ ఎకౌంట్ పేరుతో C:\>Documents and Settings అనే ఫోల్డర్‌లో ఓ ఫోల్డర్ క్రింది చిత్రంలో విధంగా (ABCXYZ) క్రియేట్ చేయబడుతుంది.




ఆ ఫోల్డర్‌లో Application Data, Cookies, Desktop, Favorites, Local Settings, NetHood, PrintHood, SendTo, Start Menu, Templates అనే ప్రత్యేకమైన ఫోల్డర్లని సృష్టిస్తుంది. ఆ యూజర్‌కి సంబంధించిన సమస్త సమాచారం వీటిలోనే స్టోర్ చేయబడుతుంది.

## Computer Management టూల్ ద్వారా..

Start>Run కమాండ్‌బాక్స్‌లో compmgmt.msc అని టైప్ చేసినప్పుడు ప్రత్యక్షమయ్యే Computer Management అనే ప్రోగ్రామ్ ద్వారా కూడా యూజర్ ఎకౌంట్లని మేనేజ్ చెయ్యవచ్చు. అందులో System Tools>Local Users and Groups అనే విభాగంలో Users అనే ఫోల్డర్‌లోకి వెళ్లి.. కుడిచేతి వైపు భాగంలో మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి New User అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. వెంటనే ప్రత్యక్షమయ్యే New User బాక్స్‌లో Username, Fullname, Description, Password వంటి అన్ని వివరాలనూ పేర్కొని Create బటన్ క్లిక్ చేస్తే

### అల్రెడీ పాస్‌వర్డ్ ఉందేమో.. జాగ్రత్త!

ఏదైనా యూజర్ ఎకౌంట్‌కి ఆ యూజర్ స్వంతంగా పాస్‌వర్డ్ సెట్ చేసుకుని ఉన్నప్పుడు అడ్మినిస్ట్రేటర్ హోదా కలిగిన వ్యక్తి తిరిగి అదే ఎకౌంట్‌కి పాస్‌వర్డ్ మార్చినట్లయితే ఆ యూజర్‌కి సంబంధించిన ఎన్‌క్రిప్టెడ్ పాస్‌వర్డ్‌లు, సేవ్ చేయబడి ఉన్న ఇంటర్నెట్ సర్టిఫికెట్లు వంటివి యాక్సెస్ అవవు. అందుకే ప్రతీ యూజర్ ఎకౌంట్‌కి Password Reset Diskని క్రియేట్ చేసుకోవడం ద్వారా ఇలాంటి ఇబ్బందులను అధిగమించవచ్చు.

యూజర్ ఎకౌంట్ సృష్టించబడుతుంది. ఈ బాక్స్‌లో Password విభాగం క్రింద మరిన్ని ఆప్షన్లు లభిస్తాయి. వాటి అర్థమేమిటంటే..

**User must change password at next logon:** Computer Magament ప్రోగ్రామ్ ద్వారా అడ్మినిస్ట్రేటర్ ఏదైనా యూజర్ ఎకౌంట్‌ని క్రియేట్‌చేసి New User బాక్స్‌లో ఈ ఆప్షన్‌ని టిక్ చేసిన




ట్లయితే.. ఆ యూజర్ మొదటిసారి సిస్టమ్‌లోకి లాగిన్ అయ్యేటప్పుడు తప్పనిసరిగా తనకుతాను స్వంతంగా పాస్‌వర్డ్‌ని సెట్ చేసుకోవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ సెట్ చేయనిదే లాగిన్ జరగదు.

**User cannot change password:** అడ్మినిస్ట్రేటర్ తాను సెట్‌చేసిన పాస్‌వర్డ్‌ని User మార్చకుండా చేయాలంటే ఈ ఆప్షన్‌ని టిక్ చేయాలి. అడ్మినిస్ట్రేటర్ నిర్ణయించిన పాస్‌వర్డ్‌నే వాడాలన్నమాట.

### ప్రోగ్రాముల ప్రయారిటీ పెంచడం..

మనం రెగ్యులర్‌గా ఉపయోగించుకునే అప్లికేషన్ ప్రోగ్రాములు వేగంగా లోడ్ అవాలని ఆశిస్తుంటాం. ప్రోగ్రామ్ యొక్క ఐకాన్‌ని క్లిక్ చేసిన వెంటనే క్షణాల్లో ఆ ప్రోగ్రామ్ window స్క్రీన్‌పై కన్పించే చాలా రిలీఫ్‌గా ఉంటుంది. మన అవసరాలను దృష్టిలో ఉంచుకుని Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనకు కావలసిన ప్రోగ్రాములు వేగంగా లోడ్ అయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవచ్చు. ముందు మీరు ఏ ప్రోగ్రామ్ ప్రయారిటీని సెట్ చేయదలుచుకున్నారో దానిని రన్ చేయండి, అది రన్ అవుతుండగా Ctrl+Alt+Del కీలను ప్రెస్‌చేస్తే Task Manager వస్తుంది కదా! అందులో Processes అనే విభాగంలోకి వెళ్లి అక్కడ కన్పించే జాబితాలో మీకు కావలసిన ప్రోగ్రామ్ పేరుపై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Set Priority అనే ఆప్షన్ ఎంచుకోండి. వెంటనే స్క్రీన్‌పై Real Time, High, AboveNormal, Normal, BelowNormal, Low అనే వేర్వేరు ఆప్షన్లు కన్పిస్తాయి. మనం ప్రోగ్రామ్ వీలైనంత వేగంగా లోడ్ చేయబడేలా సెట్ చేయాలంటే High అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. మిగిలిన ప్రోగ్రాముల కన్నా బాగా స్లోగా రన్ చేయబడాలంటే Low అనే సెట్టింగ్‌ని సెట్ చేసుకోవడం ఉత్తమం.

http://www.alltooflat.com/geeky/elgoog/m/index.cgi సైట్‌లో గూగుల్ ద్వారా మనం సెర్చ్ చేసే డేటా రివర్స్‌లో కన్పిస్తుంది.

## ఎకౌంట్‌ని తాత్కాలికంగా డిసేబుల్ చేయడం

Computer Management టూల్ ద్వారా ఆల్రెడీ క్రియేట్ చేయబడి ఉన్న ఏదైనా Accountని తాత్కాలికంగా డిసేబుల్ చెయ్యవచ్చు. System Tools>Local Users and Groups>Users అనే ఫోల్డర్‌లో ఏ యూజర్ ఎకౌంట్‌నైతే డిసేబుల్ చెయ్యాలనుకుంటున్నామో దాన్ని డబుల్‌క్లిక్ చేసి వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో General అనే విభాగంలో Account is Disabled చెక్‌బాక్స్‌ని టిక్ చేస్తే సరిపోతుంది. ఇలా డిసేబుల్ చేయడం వల్ల కేవలం ఆ ఎకౌంట్ Welcome స్క్రీన్‌లో చూపించబడదు, అంతేకానీ ఆ ఎకౌంట్ యొక్క సెట్టింగులు ఏమీ డిలీట్ చేయబడవు, సురక్షితంగానే ఉంటుంది.

## యూజర్ ఎకౌంట్ల డిలీషన్..

సిస్టమ్‌లో క్రియేట్ చేయబడి ఉన్న ఏ యూజర్ ఎకౌంట్లయినా అవసరం లేదనుకుంటే Computer Management ప్రోగ్రామ్‌లో System Tools>Local Users and Groups>Users అనే విభాగంలోకి వెళ్లి.. కుడిచేతి వైపు భాగంలో కన్పించే ఎకౌంట్ల నుండి ఏ ఎకౌంట్‌నైతే డిలీట్ చెయ్యదలుచుకున్నామో దాన్ని డబుల్‌క్లిక్ చేసి Delete the Account అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. కేవలం Adminstrator హోదా కలిగిన వ్యక్తి మాత్రమే User Accountsని డిలీట్ చేయగలుగుతాడు. ఎకౌంట్‌తోపాటు ఆ ఎకౌంట్‌కి సంబంధించిన ఫైళ్లు ఉంచాలా, డిలీట్ చెయ్యాలా అన్నదీ నిర్ణయించుకోవచ్చు.

## వివిధ యూజర్లని గ్రూపులుగా వర్గీకరించడం

మీ సిస్టమ్/నెట్‌వర్క్‌లో అనేకమంది యూజర్లు ఉన్నప్పుడు ఒక్కో యూజర్‌కీ విడివిడిగా పర్మిషన్లు, ప్రాపర్టీలు సెట్ చేయడం కన్నా ఒకే స్థాయి కలిగిన యూజర్లని కలిపి ఒక గ్రూప్‌గా నిర్మించడం ద్వారా ఏకంగా ఆ Groupకి పర్మిషన్లు/ప్రాపర్టీలు సెట్ చేస్తే సరి




పోతుంది. డీఫాల్ట్‌గానే WinXP మొత్తం 10 యూజర్ గ్రూప్‌లను క్రియేట్ చేసిపెడుతుంది. Computer Management ప్రోగ్రామ్‌లో System Tools>Local Users and Groups అనే విభాగంలో Groups అనే సెక్షన్‌లో ఆయా గ్రూప్‌లు లభిస్తుంటాయి. Administrators, Backup Operations, Guests, Network Configuration Operators, Power Users, Remote Desktop Users, Replicator, Users, Debugger Users, HelpServicesGroup అనే మొత్తం 10 గ్రూప్‌లు డీఫాల్ట్‌గా లభిస్తుంటాయి. కొత్త గ్రూప్‌లూ క్రియేట్ చేసుకోవచ్చు.

## గ్రూప్‌ని ఆపాదించడం ఎలాగంటే..

ఏదైనా యూజర్ ఎకౌంట్‌ని పైన ఏ User Group పరిధి క్రిందికి తీసుకురావాలన్నా Computer Management>System Tools>Local Users and Groups>Users ఫోల్డర్‌లో ఆ ఎకౌంట్‌పై మౌస్‌తో

## వేగంగా ఒకరి నుండి మరొకరు స్విచ్ కావచ్చు

XPలో పొందుపరచబడిన Fast User Switching అనే సదుపాయం ద్వారా ఒకరి కన్నా ఎక్కువమంది యూజర్లు ఉన్నప్పుడు ఒక యూజర్ నుండి మరొక యూజర్ ఎకౌంట్‌కి వేగంగా switch కావచ్చు. మొదటి యూజర్ logff కావాల్సిన పనిలేకుండానే నేరుగా మరో ఎకౌంట్‌లోకి తాత్కాలికంగా లాగిన్ కావచ్చు, ఆ రెండవ ఎకౌంట్‌లో పని పూర్తయిన తర్వాత తిరిగి వస్తే మొదటి యూజర్ సెట్టింగులు యధాతధంగా ఉంటాయి. మన పిసిలో కనీసం 64MB RAM ఉన్నట్లయితే విండోస్ డీఫాల్ట్‌గా ఈ Fast User Switching సదుపాయాన్ని ఎనేబుల్ చేస్తుంది. అవసరం లేకపోతే దీనిని డిసేబుల్ చేసుకోవచ్చు.




రైట్ క్లిక్‌చేసి Properties ఆప్షన్‌ని ఎంచుకోవాలి. వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో Member Of అనే విభాగంలో ప్రస్తుతం ఆ యూజర్ ఏ Group పరిధిలోకి వస్తున్నాడో వివరంగా ఉంటుంది.




ఆ యూజర్‌ని కొత్తగా ఏదైనా గ్రూప్‌లోకి జత చెయ్యాలనుకుంటే Add బటన్‌ని క్లిక్‌చేసి.. Select Groups అనే డైలాగ్‌బాక్స్‌లో Object Types అనే బటన్ వద్ద Groups అని సెట్ చేయబడి ఉండగా Locations అనే ఫీల్డ్ వద్ద నిర్దిష్టమైన కంప్యూటర్/డొమైన్‌నేమ్ సెట్ చేయబడి ఉండేటట్లు చూడాలి. ఏ గ్రూప్‌కైతే మనం ఆ

## స్క్రీన్‌పై సమాచారం చదవబడాలా?

అంధులను దృష్టిలో ఉంచుకుని XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో Narrator అనే ప్రోగ్రామ్‌ని పొందుపరిచారు. Programs>Accessories>Accessibility>Narrator అనే ఆప్షన్‌ని క్లిక్ చేయడం ద్వారా గానీ, Run కమాండ్‌బాక్స్‌లో narrator అని టైప్‌చేసినా ఈ ప్రోగ్రామ్ రన్ చేయబడుతుంది. ప్రోగ్రామ్ ఓపెన్ అయిన వెంటనే Announce events on screen అనే చెక్‌బాక్స్‌ని టిక్ చేయండి. దీనితో మనం Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగించేటప్పుడు స్క్రీన్‌పై ప్రత్యక్షమయ్యే వివిధ డైలాగ్‌బాక్స్‌లు, విండోలు, షార్ట్‌కట్‌లు, ఎర్రర్ మెసేజ్‌లలోని సమాచారం మనకు స్పీకర్ల ద్వారా మనకు విన్పించబడుతుంది. మనం కీబోర్డ్ ద్వారా టైప్ చేసుకుంటూపోతే ఏమి టైప్ చేస్తున్నామో ఆ అక్షరాలు, పదాలను పైకి చదివి విన్పించిపెట్టే ఆప్షన్ కూడా narratorలో లభిస్తోంది. ఆ ప్రోగ్రామ్‌లోని Read typed characters అనే ఆప్షన్‌ని టిక్ చేసినప్పుడు ఇలా టైప్ చేసిన సమాచారం చదివి విన్పించబడుతుంది. కీబోర్డ్ షార్ట్‌కట్‌ల ద్వారా కూడా దీన్ని వాడవచ్చు. ప్రస్తుతం స్క్రీన్‌పై కన్పిస్తున్న విండోలోని సమాచారం చదవబడడానికి Ctrl+Shift+Spacebarని, టైటిల్‌బార్ కోసం Alt+Home కీని ప్రెస్ చేయండి.

Windows Live OneCare సర్వీస్‌లో గల ఓ లోపం కారణంగా Gmail సర్వీస్‌ని Live OneCare వైరస్‌గా పరిగణిస్తోంది.

యూజర్‌ని Add చెయ్యదలుచుకున్నామో ఆ గ్రూప్ పేరు తెలిసినట్లయితే స్క్రీన్ క్రింది భాగంలోని టెక్స్ట్ ఫీల్డ్‌లో ఆ గ్రూప్‌పేరుని టైప్‌చేసి OK బటన్ ప్రెస్ చేయండి. సిస్టమ్‌లో లభిస్తున్న Groups పేర్లు మీకు గుర్తు లేకపోతే.. Select Groups డైలాగ్‌బాక్స్‌లో Advanced బటన్‌ని క్లిక్‌చేసి Find Now అనే ఆప్షన్‌ని క్లిక్‌చేస్తే ప్రస్తుతం మన సిస్టమ్‌లో లభిస్తున్న గ్రూప్‌ల వివరాలు క్రింది భాగంలో జాబితాగా వస్తాయి. మనకు కావలసిన గ్రూప్ పేరుని ఎంచుకుని OK బటన్ ప్రెస్‌చేస్తే.. ప్రస్తుతం మనం ఎంచుకున్న యూజర్ ఎకౌంట్ ఆ గ్రూప్‌కి ఆటోమేటిక్‌గా add చెయ్యబడుతుంది. ఎవరైనా Userని ఒకటి కంటే ఎక్కువ Groupsలోకి భాగస్వామిని చెయ్యాలంటే Ctrl కీని ప్రెస్ చేసిపట్టుకుని వివిధ గ్రూప్‌లను సెలెక్ట్ చేసుకుని OK బటన్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది.

## డేటాకి పర్మిషన్లు ఇవ్వడం ఇలా..

ఏయే ఫైళ్లు/ఫోల్డర్లు/ప్రోగ్రాములు ఇతరులకు చూపించబడాలి, వేటిని privateగా ఉంచుకోవాలి అన్నది సెట్ చేసుకోవడం ద్వారా మన సమాచారం గోప్యంగా ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవచ్చు.

### ఫైల్ షేరింగ్‌లలో వ్యత్యాసాలు

Win XPలో Simple File Sharing, Standard File Sharing అనే రెండు పద్ధతులు లభిస్తున్నాయి. XP Home వెర్షన్‌లో కేవలం Simple File Sharing మాత్రమే లభిస్తుంది. అదే XP Professionalలో Simple, Standard రెండు రకాలూ లభిస్తాయి. Simple File Sharing ద్వారా కేవలం పరిమితమైన సెక్యూరిటీని మాత్రమే పొందగలం! ఈ తరహా షేరింగ్ డీఫాల్ట్‌గా ఎనేబుల్ చెయ్యబడి ఉంటుంది. దీన్ని డిసేబుల్/రీ-ఎనేబుల్ చెయ్యడానికి Windows Explorerని ఓపెన్‌చేసి Tools>Folder Options డైలాగ్‌బాక్స్‌లోని View మెనూలో Advanced Settings అనే ప్రదేశంలో అన్నింటికంటే చివర పై చిత్రంలోని విధంగా Use simple file sharing అనే ఆప్షన్ కన్పిస్తుంటుంది. దాన్ని టిక్‌చేస్తే ఎనేబుల్ అవుతుంది. మన సిస్టమ్‌లో వందల సంఖ్యలో ఫైళ్లు ఉన్నట్లయితే ఈ ఆప్షన్ ఎనేబుల్ అవడానికి కొన్ని నిముషాల టైమ్ పడుతుంది.




### సింపుల్, స్టాండర్డ్ ఫైల్ షేరింగ్‌లకు తేడా?

My Computerలో ఏదైనా ఫోల్డర్ యొక్క Propertiesని చూపించే డైలాగ్‌బాక్స్‌లు సింపుల్ ఫైల్ షేరింగ్ ఎనేబుల్ చేయబడినప్పుడు క్రింది చిత్రంలో మాదిరిగానూ, సింపుల్ ఫైల్ షేరింగ్ డిసేబుల్ చెయ్యబడినప్పుడు ఈ క్రింది చిత్రంలో మాదిరిగానూ ఉంటాయి. దీన్నిబట్టే అది enable/disable కండిషన్‌ని తెలుసుకోవచ్చు.







Simple File Sharing ఎనేబుల్ చేయబడి ఉన్నప్పుడు మనకు 3 స్థాయిల్లో యాక్సెసింగ్, మన నెట్‌వర్క్‌కే కనెక్ట్ అయి ఉన్న ఇతర యూజర్లకి 2 స్థాయిల్లో యాక్సెసింగ్ అందించబడుతుంది. ఆయా యాక్సెసింగ్ స్థాయిలు ఏమిటో క్లుప్తంగా తెలుసుకుందాం.

## సిస్టమ్‌లో సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు..




Administrator హోదా కలిగిన వ్యక్తి మాత్రమే XP కంప్యూటర్లో వివిధ సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసే అధికారం కలిగి ఉంటాడన్నది చెప్పుకున్నాం. Administrator ఏదైనా ప్రోగ్రామ్ యొక్క Setupని డబుల్‌క్లిక్ చేసిన వెంటనే పై చిత్రంలోని విధంగా Anyone who uses this computer, Only for me అనే రెండు ఆప్షన్లు ప్రత్యక్షమవుతాయి. వాటిలో మొదటిదాన్ని ఎంపిక చేసుకుంటే మనం ఇన్‌స్టాల్ చేసే ప్రోగ్రామ్ ఇతర యూజర్లకు సైతం అందుబాటులోకి వస్తుంది. ఒకవేళ కేవలం మనకు మాత్రమే ఆ ప్రోగ్రామ్ చాలనుకుంటే రెండవ దాన్ని ఎంచుకోవాలి.

## Google Desktop తాజా వెర్షన్ సంగతులు

మన కంప్యూటర్ హార్డ్‌డిస్క్, సిడి, డివిడి, ఫ్లాపీల వంటి స్టోరేజ్ మాధ్యమాల్లో భద్రపరచిన సమాచారాన్ని వెదికిపెట్టడంతోపాటు, మనం కోరిన కీవర్డ్ కోసం ఇంటర్నెట్‌ని సైతం జల్లెడలా వెదికే Google Desktop అనే ప్రోగ్రామ్‌ని తాజాగా 4.5 వెర్షన్‌గా నెట్‌పై లభిస్తోంది. వివిధ రంగాల గురించి మనం కోరుకున్న అంశాలని నెట్ నుండి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి చూపించే Sidebar ట్రాన్స్‌పరెంట్‌గా కన్పిస్తుంది ఈ తాజా వెర్షన్‌లో! కాలెండర్, టివి, గేమ్స్, మీడియా ప్లేయర్లు, వెదర్ రిపోర్ట్ వంటి అనేక అంశాలకు సంబంధించిన సెట్టింగులు ఈ desktop barలో పొందుపరచబడ్డాయి. కీవర్డ్లను వెదికేటప్పుడు అల్రెడీ డిలీట్ చేయబడిన ఫైళ్లు సెర్చ్ రిజల్ట్‌గా చూపించబడకుండా remove deleted items అనే ఆప్షన్ లభిస్తోంది. అయితే మీ సిస్టమ్‌లో Google Talk ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చేయబడి ఉన్నట్లయితే ఈ లేటెస్ట్ Google Desktopని అప్‌డేట్ చేసుకున్న తర్వాత మీ Google Talk కాంటాక్ట్‌లు మాయమైయ్యే ప్రమాదం ఉంది, కాంటాక్ట్‌లు జాగ్రత్త..!




విండోస్‌లో స్క్రీన్ రిజల్యూషన్ ఎంత పెంచితే అంత ఎక్కువ సమాచారం కంప్యూటర్ స్క్రీన్‌పై ప్రదర్శించబడుతుంది.

**Level 1:** ఒక యూజర్‌గా మీరు My Documents ఫోల్డర్‌నికానీ, దాన్ని సబ్-ఫోల్డర్లని గానీ Privateగా సెట్ చేసినప్పుడు ఆయా ఫోల్డర్లని Administrator ఎకౌంట్ టైప్‌కి చెందిన యూజర్లతో సహా, ఏ ఇతర యూజర్ యాక్సెస్ చెయ్యలేడు. ప్రైవేట్ ఫోల్డర్లని యాక్సెస్ చేస్తున్నప్పుడు క్రింది విధంగా ఎర్రర్ మెసేజ్ చూపించబడుతుంది.




**Level 2:** ఏదైనా User Accountని క్రియేట్ చేసినప్పుడు ఆ అకౌంట్ యొక్క My Documents, దాని సబ్‌ఫోల్డర్లని కేవలం ఆ యూజర్ మరియు అడ్మినిస్ట్రేటర్ మాత్రమే యాక్సెస్ చెయ్యగలుగుతారు. దీనినే Level 2 ప్రైవసీ సెట్టింగ్‌గా పరిగణిస్తారు.

**Level 3:** ఈ లెవల్ కేవలం Shared Documents ఫోల్డర్‌కి మాత్రమే ఉద్దేశించబడింది. ఆ పిసి యూజర్, అడ్మినిస్ట్రేటర్లకు Shared Documents ఫోల్డర్‌పై పూర్తి నియంత్రణ లభిస్తుంది, అదే Limited Account హోదా కలిగిన ఇతర యూజర్లు ఆ ఫోల్డర్‌లోని ఫైళ్లని రీడ్ చెయ్యగలుగుతారు తప్ప రైట్/డిలీట్ చేయలేరు.

**Level 4:** ఏదైనా ఫోల్డర్ Properties డైలాగ్‌బాక్స్‌లోని Sharing అనే విభాగంలో Share This Folder on the Network అనే ఆప్షన్‌ని ఎనేబుల్ చేసినప్పుడు మనం Level 4 సెక్యూరిటీ ఆపాదించినట్లవుతుంది. నెట్‌వర్క్‌లోని యూజర్లు ఆ ఫోల్డర్‌లోని ఫైళ్లని రీడ్ చెయ్యగలుగుతారు తప్ప వాటిని మోడిఫై చేయలేరు.

**Level 5:** Properties>Sharing బాక్స్‌లోనే Share This Folder on the Network ఆప్షన్‌తోపాటు Allow Network Users to Change My Files ఆప్షన్‌ని కూడా టిక్ చేయడం వల్ల ఆ ఫోల్డర్‌లోని ఫైళ్లని రీడ్ చేయవచ్చు, మోడిఫై చేయనూవచ్చు. అన్నింటి కంటే బలహీనమైన సెక్యూరిటీ లెవల్ ఇది.

## అత్యంత సురక్షితం.. స్టాండర్డ్ ఫైల్ షేరింగ్

కేవలం XP Professional వెర్షన్‌లో మాత్రమే లభించే 'స్టాండర్డ్ ఫైల్ షేరింగ్' ద్వారా ప్రతీ ఫైల్, ఫోల్డర్‌కి సాధ్యమైనంత పూర్తిస్థాయి రక్షణ కల్పించవచ్చు. హోమ్ పిసి యూజర్లకి ఇది పెద్దగా అవసరం ఉండదు. అదే భారీ మొత్తంలో కంప్యూటర్లు అమర్చబడి ఉన్న నెట్‌వర్క్‌లలో ఏ ఫోల్డర్‌కి ఎటువంటి యాక్సెసింగ్ కేటాయించాలన్నది అత్యంత ముఖ్యమైన అంశం కాబట్టి అలాంటి సందర్భాల్లో Standard file sharing ఉపయుక్తంగా ఉంటుంది. Folder Options డైలాగ్‌బాక్స్ ద్వారా 'స్టాండర్డ్ ఫైల్ షేరింగ్'ని ఎనేబుల్ చేసుకోవాలి. ఈ తరహా ఫైల్ షేరింగ్‌ని ఎనేబుల్ చేసుకున్న వెంటనే ఏదైనా ఫోల్డర్ యొక్క Properties బాక్స్‌లో Sharing అనే విభాగానికి తోడు Security అనే మరో విభాగమూ వస్తుంది. Security విభాగంలో ప్రస్తుతం నెట్‌వర్క్ ద్వారా మన పిసికి కనెక్ట్ అయి ఉన్న యూజర్ల వివరాలు, Virtual Private Network (VPN), Remote Desktop వంటి టెక్నాలజీల ద్వారా వేరే ప్రదేశం నుండి మన పిసికి కనెక్ట్ అయి ఉన్న యూజర్ల వివరాలు చూపించబడతాయి. ఏదైనా యూజర్ పేరుని సెలెక్ట్ చేసుకుని.. ప్రస్తుతం మనం ప్రాపర్టీలు సెట్ చేస్తున్న ఫైల్/ఫోల్డర్‌ని యాక్సెస్ చెయ్యడం విషయంలో ఆ యూజర్‌కి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వాలి అన్నది క్రింది చిత్రంలో




### అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్లతో ఏమైనా చేయొచ్చు

Simple File Sharing ద్వారా ఏదైనా ఫోల్డర్లని Privateగా సెట్‌చేసుకున్నంత మాత్రాన మనం 'నిజంగా' సురక్షితంగా ఉన్నట్లుకాదు. మీ private ఫోల్డర్లని యాక్సెస్ చెయ్యడానికి Administrator హోదా కలిగిన యూజర్‌కి దొంగదారులు కూడా ఉన్నాయి. అడ్మినిస్ట్రేటర్ ఏ యూజర్ ఎకౌంట్ యొక్క పాస్‌వర్డ్‌నైనా మార్చగలడు కదా! అలాగే మీ యూజర్ ఎకౌంట్ పాస్‌వర్డ్‌ని మార్చివేసి దాని ద్వారా మీ private ఫోల్డర్లని యాక్సెస్ చెయ్యగలడు. నెట్‌వర్క్‌లో వందల సంఖ్యలో సిస్టమ్‌లు ఉన్నప్పుడు Super Administrator మన జోలికి వచ్చినా రాకపోయినా.. Administrators గ్రూప్‌కి చెందిన, అలాంటి హక్కులు కలిగిన ఇతర యూజర్లు యాక్సెస్ చేయగలుగుతారు.

### మీరు ఐటి నైపుణ్యతలు కలిగి ఉన్నారా?

పాఠకులకు సాధ్యమైనంత సేవ చెయ్యడానికి ముందుండే 'కంప్యూటర్‌ఎరా' డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్, నెట్‌వర్కింగ్, ప్రోగ్రామింగ్, వెబ్ డిజైనింగ్ వంటి అన్ని కంప్యూటర్ విభాగాల్లో నిపుణులైన అభ్యర్థులకు గ్రోయింగ్ ఐ.టి సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉపకరించడానికి పూనుకుంది. నిష్ణాతులైన అభ్యర్థులు ఈ క్రింది చిరునామాకు రెజ్యూమ్‌ని పంపించండి. మీ అర్హతకు తగిన ఉద్యోగం పొందడంలో 'కంప్యూటర్‌ఎరా' అండగా ఉంటుంది. మా దృష్టికి ఉద్యోగావకాశాలు వచ్చినప్పుడు మీకు మెయిల్ పంపిస్తాం. మీ రెజ్యూమ్‌లలో నూటికి నూరుశాతం వాస్తవాలనే పేర్కొనండి. ఆయా రంగాలపై పర్‌ఫెక్ట్ నాలెడ్జ్ ఉంటేనే రెజ్యూమ్‌లో 'స్కిల్స్' విభాగంలో పేర్కొనాలి. గమనిక: మాకు చేరే ప్రతీ రెజ్యూమ్ ఉద్యోగానికి అర్హమవుతుందని భావించవద్దు. రెజ్యూమ్ పంపించడానికి ఎలాంటి రుసుమూ చెల్లించవలసిన పనిలేదు. మాకు సాధ్యమైనంత వరకూ ప్రతీ అర్హులైన అభ్యర్థులకు అవకాశం చూడడానికి ప్రయత్నిస్తాం. ఏ కారణం వల్లయినా మేము ఎలాంటి సాయం చేయలేకపోయే దానికి 'కంప్యూటర్‌ఎరా' బాధ్యత వహించదు. Computer Era Employment, 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyderabad.

సాధారణ సందర్భాల్లో ఒక కంప్యూటర్ 100 Watts బల్బ్‌కి ఎంత విద్యుత్ అవసరం అవుతుందో అంత కరెంట్‌ని వాడుకుంటుంది.

## ఏ తరహా పర్మిషన్లకి ఏయే హక్కులు లభిస్తాయంటే..

| పర్మిషన్/ హక్కు | ఫైల్ పేర్లు, సబ్‌ఫోల్డర్లు చూడడం | సబ్‌ఫోల్డర్లు నేవిగేట్ చేయడం | ఫైళ్లలోని డేటా చూడడం | ఫైళ్లు, సబ్ ఫోల్డర్లూ చేర్చడం | ఫోల్డర్‌లోని ఫైళ్లని మార్చడం | ఫోల్డర్, దానిఫైళ్లు డిలీషన్ | ఫోల్డర్ పర్మిషన్లు మార్చడం | ఫోల్డర్,ఫైళ్ల ఓనర్‌షిప్ తీసుకోవడం |
|---|---|---|---|---|---|---|---|---|
| Full Control | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ |
| Modify | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✗ | ✗ |
| Read&Execute | ✓ | ✓ | ✓ | ✓ | ✗ | ✗ | ✗ | ✗ |
| List Folder Contents | ✓ | ✓ | ✗ | ✗ | ✗ | ✗ | ✗ | ✗ |
| Read | ✓ | ✓ | ✓ | ✗ | ✗ | ✗ | ✗ | ✗ |
| Write | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✓ | ✗ | ✗ |

మాదిరిగా పర్మిషన్లని సెట్ చేయవచ్చు. Read, Write, Modify, Full Control వంటి పర్మిషన్లలో వేటిని కేటాయిస్తామో ఆ మేరకు మాత్రమే ఆ యూజర్ యాక్సెస్ చెయ్యగలుగుతాడు.

### షేర్డ్ ఫైళ్ల Caching సెట్టింగులు

వేరే ప్రదేశం నుండి remoteగా కంప్యూటర్ నెట్‌వర్క్‌కి కనెక్ట్ అయి పనిచేసే యూజర్లు ఎవరైనా ఉన్నట్లయితే వారు సర్వర్‌లోని ఫైళ్లని ఆఫ్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని తమ సిస్టమ్‌పై పనిచేసుకునేటట్లు XP వెసులుబాటు కల్పిస్తోంది. నెట్‌వర్క్‌లోని వివిధ యూజర్ల వద్ద ఆఫ్‌లైన్ ఫైళ్లుగా కాన్ఫిగర్ చేయబడిన ఫైళ్లు ఏవైనా ఉంటే వాటిని data cacheగా XP స్టోర్ చేస్తుంది.




మీ సిస్టమ్‌లోని ఏదైనా ఫోల్డర్‌కి ఈ సదుపాయాన్ని ఎనేబుల్ చెయ్యాలంటే.. ఆ shared ఫోల్డర్‌పై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో Sharing విభాగంలోకి వెళ్లి 'Caching' బటన్‌ని క్లిక్ చేయాలి. ఆ వెంటనే 'Allow Caching of Files in This Shared Folder' అనే బటన్‌ని క్లిక్ చేసిన తర్వాత Setting అనే ప్రదేశంలో Caching టైప్‌ని ఎంచుకోవాలి.

### అడ్మినిస్ట్రేటర్‌గా ప్రొటెక్టెడ్ ఫైళ్ల యాక్సెసింగ్

Administrator ఎకౌంట్ హోదా కలిగిన యూజర్ తన స్వంత ఫైళ్లతోపాటు ఇతర యూజర్లు ప్రొటెక్ట్ చేసుకున్న ఫైళ్లనీ ఓపెన్ చేయగలుగుతారని చెప్పుకున్నాం కదా! అదెలాగంటే.. 'అడ్మినిస్ట్రేటర్' హోదాలో నెట్‌వర్క్‌లోకి లాగిన్ అయి Windows Explorer ద్వారా ప్రొటెక్ట్ చేయబడి ఉన్న ఫోల్డర్ వద్దకు చేరుకుని, మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Sharing and Securityలో Security అనే విభాగంలో Advanced అనే బటన్‌ని క్లిక్ చేసినట్లయితే Advanced Security Settings అనే డైలాగ్‌బాక్స్‌లో Permissions విభాగం కన్పిస్తుంది. ఇప్పుడు.. Add బటన్‌ని క్లిక్‌చేసి వెంటనే వచ్చే బాక్స్‌లో Advanced అనే విభాగంలోకి వెళ్లండి. ఇక్కడ Find Now అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి వెంటనే వచ్చే యూజర్ల జాబితాలో మీ యూజర్‌నేమ్‌ని ఎంచుకుని రెండుసార్లు OK బటన్‌ని క్లిక్ చేస్తే క్రింది చిత్రంలోని విధంగా Permission Entry బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో Full Control అనే పర్మిషన్‌ని ఎంచుకోవడం




ద్వారా ఆ ప్రొటెక్టెడ్ ఫోల్డర్‌పై మీకు సర్వహక్కులూ లభిస్తాయన్న మాట. OK బటన్ ప్రెస్ చేసిన తర్వాత Advanced Security Settings బాక్స్‌లోకి వెనక్కి వచ్చిన తర్వాత.. Replace Permission Entries on All Child Objects అనే బాక్స్‌ని టిక్‌చేస్తే ఆ ప్రొటెక్టెడ్ ఫోల్డర్‌లోని సబ్‌ఫోల్డర్లపై కూడా 'సంపూర్ణ హక్కు లభిస్తుంది.

### కేవలం NTFS ఫైల్ సిస్టమ్‌లో మాత్రమే లభ్యం!

XPలోని ఫైల్‌షేరింగ్, పర్మిషన్లు అనే సదుపాయాలు NTFS ఫైల్ సిస్టమ్‌లో ఫార్మేట్ చెయ్యబడిన డ్రైవ్‌లలో మాత్రమే పనిచేస్తాయి. ఒకవేళ మీరు డ్రైవ్‌లను ప్రస్తుతం FAT32 ఫైల్ సిస్టమ్‌లో కలిగి ఉన్నట్లయితే Start>Run బాక్స్‌లో Command అని టైప్‌చేసి డాస్ ప్రాంప్ట్ వద్దకు వెళ్లి convert <drive letter>: /fs:ntfs అనే కమాండ్ ఇస్తే drive letter అనే ప్రదేశం వద్ద మనం పేర్కొన్న డ్రైవ్ (C, D, E..) ఆటోమేటిక్‌గా NTFSలోకి మార్చబడుతుంది.

### డిస్పోజబుల్ మెయిల్ ID కావాలా?

స్నేహితులు, సన్నిహితుల నుండి మెయిల్ మెసేజ్‌లు అందుకోవడానికి, పంపుకోవడానికి క్రియేట్ చేసుకున్న మన ప్రధానమైన మెయిల్ IDని కొన్ని వెబ్‌సైట్లు, ఫోరమ్‌ల వంటి వాటిలో రిజిస్ట్రేషన్ చేసుకోవలసి వచ్చినప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని వెల్లడించవలసి వస్తోంది. ఇంకేముంది.. మన మెయిల్ అడ్రస్ తెలిసిందే తడవుగా ఆయా సైట్లు spam మెసేజ్‌లతో మన inboxని నింపేస్తుంటాయి. ఈ బాధలన్నీ లేకుండా వాడిపారేసే ఓ డిస్పోజబుల్ మెయిల్ ID ఉంటే బాగుణ్ను అనుకునేవారు www.2prong.com అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లండి. సైట్ ఓపెన్ అయిన వెంటనే ఓ ఇ-మెయిల్ అడ్రస్ మీ విండోస్ clipboardలోకి కాపీ చేయబడుతుంది, ఇక వివిధ ఫోరమ్స్‌లో రిజిస్టర్ చేసుకునేటప్పుడు ఆ మెయిల్ అడ్రస్‌ని ఇస్తే సరిపోతుంది. ఒకవేళ రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తయ్యే ప్రాసెస్‌లో భాగంగా ఆయా ఫోరమ్‌లు activation లింక్‌లను పంపిస్తే ఆ లింక్‌లు సైతం ఈ సైట్‌లో లభిస్తాయి. ఈ సైట్ ద్వారా మనం క్రియేట్ చేసుకునే అడ్రస్‌లు ban చెయ్యబడకుండా ఉండడం కోసం ప్రతీ 48 గంటలకోసారి ఈ సైట్ తన డొమైన్ నేమ్‌ని మార్చుకుంటుంది సుమా!

**Power Management డ్రైవర్లు కరప్ట్ అయినా, మదర్‌బోర్డ్ సపోర్ట్ చెయ్యకపోయినా Hibernate ఆప్షన్ లభించదు.**

## డేటాని గుర్తించి వేరే సిస్టమ్‌కి ట్రాన్స్‌ఫరింగ్

కంప్యూటర్లలో డేటాని సురక్షితంగా ఉంచుకోవడానికి యూజర్ ఎకౌంట్లని క్రియేట్ చేయడం, వాటికి పర్మిషన్లని కేటాయించడంతోనే సరిపెట్టుకోకుండా.. క్లిష్టపరిస్థితుల్లో ఆయా కంప్యూటర్లలోని డేటాని బ్యాకప్/మైగ్రేట్ చేసుకోవడానికి ఏం చేయాలో కూడా నేర్చుకోవాలి. సహజంగా డేటా క్రింది ప్రదేశాల్లో స్టోర్ చేయబడుతుంటుంది:

- My Documents, అందులోని సబ్ ఫోల్డర్లు
- డెస్క్‌టాప్, దానిపైన ఉండే ఇతర సబ్‌ఫోల్డర్లు
- వివిధ ప్రోగ్రాములు స్వయంగా క్రియేట్ చేసుకునే ఫోల్డర్లు
- యూజర్లు ప్రత్యేకంగా క్రియేట్ చేసుకునే ఫోల్డర్లు

### Documents and Settings ఫోల్డర్ నుండి..

Win XPలోని Documents and Settings అనే ఫోల్డర్‌లో వివిధ అప్లికేషన్లకి సంబంధించిన డేటా ఫైళ్లతో పాటు, కంప్యూటర్‌లో క్రియేట్ చేయబడి ఉన్న ప్రతీ యూజర్ ఎకౌంట్ యొక్క వ్యక్తిగత ఫోల్డర్లు, సెట్టింగులు పొందుపరచబడి ఉంటాయి. ఏదైనా యూజర్ ఎకౌంట్‌తో లాగిన్ అయినప్పుడు ఆ యూజర్ యొక్క Start Menuలో ఏయే అంశాలు ఉండాలి, అతని Internet Explorer ప్రోగ్రామ్‌లోని Favorites మెనూలో కన్పించవలసిన వెబ్‌సైట్ లింక్‌లు మొదలైన సమాచారం మొత్తం ఈ ప్రదేశంలోనే ఉంటుంది. విండోస్ కరప్ట్ అయి.. అదే హార్డ్‌డిస్క్‌లో వేరే పార్టీషన్‌లోకి కొత్తగా WinXPని ఇన్‌స్టాల్ చేసినప్పుడు.. ఈ Documents and Settings అనే ఫోల్డర్‌లో ఉండే సబ్‌ఫోల్డర్లని ఆ కొత్త పార్టీషన్‌లోకి కాపీ చేయడం ద్వారా డేటా నష్టపోకుండా జాగ్రత్త తీసుకోవచ్చు.

### యూజర్ సృష్టించుకున్న సమాచారం

Documents and Settings ఫోల్డర్‌తోపాటు యూజర్లు తమ వద్ద ఉన్న ముఖ్యమైన సమాచారాన్ని స్టోర్ చేసుకోవడానికి స్వయంగా ఇతర ఫోల్డర్లని క్రియేట్ చేస్తుంటారు. సిస్టమ్ క్రాష్ అయినప్పుడు ఆయా ఫోల్డర్లని గుర్తించి బ్యాకప్/మైగ్రేట్ చేసుకోవాలి. అలాగే ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు మనం ముఖ్యమైనవిగా భావించి బుక్‌మార్క్ చేసుకున్న favoritesనీ, cookiesనీ బ్యాకప్ తీసుకోవాలి. సిస్టమ్ క్రాష్ అవడం వల్ల యూజర్ యొక్క ముఖ్యమైన సమాచారం దేనికీ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలి.

### Files and Settings Transfer Wizard ద్వారా

ఇలా సమాచారాన్ని వేర్వేరుగా బ్యాకప్ తీసుకోవడం కష్టమని భావించేవారికి XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో పొందుపరచబడిన Files and Settings Transfer Wizard అనే సదుపాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. విండోస్ స్టార్ట్‌మెనూలో Accessories>System Tools>Files and Settings Transfer Wizard అనే ఆప్షన్‌ని క్లిక్ చేయడం ద్వారా ఈ ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసుకోవచ్చు. ఈ సదుపాయాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలంటే ఏ కంప్యూటర్ నుండి ఏ కంప్యూటర్‌కైతే ఫైళ్లని, సెట్టింగులను ట్రాన్స్‌ఫర్ చెయ్యదలుచుకున్నామో ఆ రెండు సిస్టమ్‌ల మధ్య కనీసం డైరెక్ట్ కేబుల్ కనెక్షన్ ఉంటే బాగుంటుందని మైక్రోసాఫ్ట్ రికమండ్ చేస్తుంది. ఫ్లాపీల ద్వారా కూడా డాక్యుమెంట్లు, సెట్టింగులను ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు కానీ భారీ సైజ్‌లో ఉన్న సమాచారాన్ని ఎన్ని ఫ్లాపీల ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసుకోవడం సాధ్యపడుతుందో ఆలోచించండి. ఈ ప్రోగ్రామ్‌ని రన్‌చేసిన తర్వాత మనం ప్రస్తుతం ఏ కంప్యూటర్లో ఉన్నదీ తెలియజే




### రెండు గ్రూపుల్లో రెండు రకాల పర్మిషన్లుంటే

యూజర్ల సంఖ్య భారీగా ఉన్నప్పుడు ప్రతీ యూజర్‌కీ వేర్వేరుగా పర్మిషన్లు సెట్ చేయడం కష్టం కాబట్టి వివిధ యూజర్లని Groupsగా చేసి వారికి.. ఆయా గ్రూప్‌లోని యూజర్లందరికీ వర్తించేలా పర్మిషన్లు ఇస్తుంటారు. అలాంటి సందర్భాల్లో A అనే యూజర్ రెండు వేర్వేరు గ్రూపుల్లో సభ్యుడై ఉండి ఒక గ్రూప్‌కి ఫోల్డర్ యాక్సెసింగ్ allow చేయబడీ, మరొక గ్రూప్‌కి deny చేయబడీ ఉంటే..అలాంటప్పుడు అతనికి పర్మిషన్ denyనే అవుతుంది.

### షేరింగ్ వాడుకునే యూజర్ల సంఖ్యకి పరిమితి

నెట్‌వర్క్‌లో ఒక ఫైల్‌ని షేర్ చేసినప్పుడు.. ఒకేసారి అనేకమంది యూజర్లు దాన్ని వాడుకోవడం ప్రారంభించినట్లయితే బ్యాండ్‌విడ్త్ పరంగా, ఇతరత్రా కారణాల వల్ల సమస్యలు ఉత్పన్నం కావచ్చు. అందువల్ల ఒకవేళ మీ నెట్‌వర్క్‌లో పెద్ద సంఖ్యలో యూజర్లు ఉన్నప్పుడు.. షేర్ చేసే ఫైళ్లు/ఫోల్డర్లకి 'ఒకేసారి ఎంతమంది ఫైల్‌ని వాడుకోవచ్చు' అన్న విషయమై పరిమితి విధించవచ్చు. ఏదైనా ఫోల్డర్‌ని రైట్‌క్లిక్ చేసి Sharing and Security ఆప్షన్ ఎంచుకుని.. వెంటనే ప్రత్యక్షమయ్యే బాక్స్‌లో Allow this number of users అనే ప్రదేశం వద్ద టిక్ చేసి ఏకకాలంలో ఆ ఫోల్డర్‌ని యాక్సెస్ చేయగల యూజర్ల సంఖ్యని ఎంచుకుంటే సరిపోతుంది.




### Limited యూజర్లు సిడి బర్న్‌చేయకుండా

పలువురు యూజర్లు ఒకే కంప్యూటర్‌ని వాడుతున్నప్పుడు వేర్వేరు User Accounts క్రియేట్ చేయవచ్చని చెప్పుకున్నాం కదా! అడ్మినిస్ట్రేటర్ ఎకౌంట్ హోదాలో ఉన్న వ్యక్తి Limited Accounts కలిగిన యూజర్లకి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వాలో నిర్ణయించే అధికారం ఉంటుంది. ఈ నేపథ్యంలో మీ కంప్యూటర్‌లో సిడి రైటర్ ఉండీ.. దానిని కేవలం అడ్మినిస్ట్రేటర్ హోదాలో ఉన్న మీరు మాత్రమే ఉపయోగించి సిడిలను రైట్ చేసుకునేలా, limited ఎకౌంట్లు కలిగిన ఇతర యూజర్లు వాడడానికి వీల్లేకుండా పరిమితులు విధించవచ్చు. XP ఆపరేటింగ్ సిస్టమ్‌లోని డీఫాల్ట్ సిడి-బర్నింగ్ ప్రోగ్రామ్‌ని నియంత్రించడానికే ప్రస్తుతం మనం చెప్పుకునే చిట్కా పనికొస్తుంది. Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అనిటైప్ చేసి రిజిస్ట్రీ ఎడిటర్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows NT\CurrentVersion\Winlogon అనే విభాగంలో కుడిచేతి వైపు AllocateDASD అనే ఎంట్రీని వెదికిపట్టుకుని దానికి 2 అనే విలువను ఇవ్వండి. Local Security Policyలో Security Settings\Local Policies\Security Options\Devices:Allowed to format and eject ఆప్షన్‌ని సైతం వాడవచ్చు.

**ప్రస్తుతం విడుదల అవుతున్న అన్ని కొత్త సాఫ్ట్‌వేర్లూ Windows 2000, XPలపై మాత్రమే ఇన్‌స్టాల్ అయ్యేలా రూపొందించబడుతున్నాయి.**

యాలి. తర్వాత స్క్రీన్ నుండి Direct Cable, Home or Small Office Network, Floppy Drive or Other Removable Drive, Other (Removable or network drive) అనే నాలుగు మార్గాల్లో ఏ మార్గం ద్వారా డాక్యుమెంట్లు, సెట్టింగుల్ని ట్రాన్స్‌ఫర్ చెయ్యదలుచుకుందీ ఎంచుకోవాలి. ఆ తర్వాత ముందు పేజీలోని చిత్రంలో విధంగా ఏయే అంశాలని ఈ పాత కంప్యూటర్ నుండి కొత్త సిస్టమ్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యదలుచుకున్నారో ఎంచుకోవాలి. ఇక్కడ Settings only, Files only, Both files and settings అనే ఆప్షన్లు లభిస్తుంటాయి. వాటిని ఎంచుకున్న తర్వాత Next>Finish బటన్లని క్లిక్ చేస్తే.. ఫైళ్ళు, సెట్టింగులు ట్రాన్స్‌ఫర్ చేయబడతాయి.

## నెట్‌వర్క్‌లో ప్రింటర్‌ని షేర్ చేయడం

ఒకటి కంటే ఎక్కువ కంప్యూటర్లు కలిగిన నెట్‌వర్క్‌లో ఏదైనా సిస్టమ్‌కి ప్రింటర్ కనెక్ట్ చెయ్యబడి ఉన్నప్పుడు ఆ ప్రింటర్‌ని నెట్‌




వర్క్‌లోని ఇతర సిస్టమ్‌లు కూడా ఉపయోగించుకోగలిగే విధంగా కాన్ఫిగర్ చేయవచ్చు. ఇలా చేయడం వల్ల ఇతర సిస్టమ్‌లు ప్రత్యేకంగా ప్రింటర్ అమర్చుకోవలసిన పనిలేకుండానే ఈ నెట్‌వర్క్ ప్రింటర్ ద్వారా ప్రింట్‌లను తీసుకోగలుగుతాయి. Win XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఇలా ఏదైనా ప్రింటర్‌ని నెట్‌వర్క్ ప్రింటర్‌గా కాన్ఫిగర్ చెయ్యాలంటే.. ControlPanel>Printers> అనే ఫోల్డర్‌లోకి వెళ్లి ఏ ప్రింటర్‌నైతే Network Printerగా షేర్ చెయ్యదలుచుకున్నామో ఆ ప్రింటర్ ఐకాన్‌పై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Sharing అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. వెంటనే Shared As అనే డైలాగ్‌బాక్స్‌లో ప్రింటర్ పేరు ఇవ్వాలి. దీంతో ప్రింటర్ ఇతర సిస్టమ్‌లకీ లభిస్తుంది.

## షేర్డ్ ఫోల్డర్, ప్రింటర్‌ని యాక్సెస్ చేయడం

నెట్‌వర్క్‌లో ఇతర యూజర్లకి సైతం ఉపయోగపడేలా షేర్ చేయబడుతున్న ఫోల్డర్లు, ప్రింటర్లని యాక్సెస్ చెయ్యాలంటే డెస్క్‌టాప్




పై గానీ, Start మెనూలో గానీ కన్పించే My Network Places అనే ఆప్షన్‌ని డబుల్‌క్లిక్ చేసి వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో ఎడమచేతి వైపు విభాగంలో Search Active Directory అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. అక్కడ Find ఆప్షన్‌కి ప్రక్కనే ఉండే డ్రాప్ డౌన్ లిస్ట్ నుండి Printers and Shared Folders అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. వెంటనే ప్రస్తుతం మనం ఉన్న నెట్‌వర్క్‌లో ఏవైనా షేర్డ్ ఫోల్డర్లు, ప్రింటర్లు లభ్యమవుతున్నట్లయితే అవి డిస్ప్లే చేయబడతాయి. ఒకవేళ కంప్యూటర్ పేరు, ఆ కంప్యూటర్ షేర్ చేస్తున్న ఫోల్డర్/ప్రింటర్ల వివరాలు మీకు తెలిసి ఉన్నట్లయితే వాటిని Start>Run కమాండ్‌బాక్స్‌లో నేరుగా టైప్ చేయవచ్చు కూడా!

## యూజర్ ఎకౌంట్ల విషయంలో జాగ్రత్తలు

XP ఆపరేటింగ్ సిస్టమ్‌పై ఎన్ని యూజర్ ఎకౌంట్లనైనా క్రియేట్ చేసుకోవడం వీలవుతుంది కదా అని.. అవసరం ఉన్నా లేకపోయినా భారీ మొత్తంలో User Accountsని క్రియేట్ చేయడం మంచిది కాదు. మనం క్రియేట్ చేసే ప్రతీ యూజర్ ఎకౌంట్ పెద్దమొత్తంలో హార్డ్‌డిస్క్‌లో స్థలం ఆక్రమించుకుంటుంది. అనవసరంగా అదనపు ఎకౌంట్లని క్రియేట్ చేయడం ద్వారా చాలా స్పేస్‌ని నష్టపోవలసి వస్తుంది. అలాగే User Accounts సంఖ్య పెరిగేకొద్దీ సిస్టమ్ బూటింగ్‌కి కూడా అధిక సమయం పడుతుంది. అడ్మినిస్ట్రేటర్ హోదాలో యూజర్ ఎకౌంట్లని క్రియేట్ చేసేటప్పుడు ఏ యూజర్‌కి ఎటువంటి ఎకౌంట్ క్రియేట్ చేయాలన్నది నిర్ధారించుకున్న తర్వాతే Limited, Administrator ఎకౌంట్ టైప్‌లను ఎంచుకోండి. ఈ ప్రత్యేకవ్యాసంపై మీ అభిప్రాయాలు తెలియజేయగలరు.

### యూజర్ ఎకౌంట్ ఐకాన్‌ని మార్చడం

విండోస్ XP ఆపరేటింగ్ సిస్టమ్‌లోకి ప్రవేశించేటప్పుడు Welcome స్క్రీన్ వద్ద సిస్టమ్‌లో ఉన్న ప్రతీ యూజర్ ఎకౌంట్‌కీ ఓ పిక్చర్ చూపించబడుతుంటుంది కదా! ఆ ప్రదేశంలో మీ ఎకౌంట్ వద్ద మీ స్వంత ఫొటోని సెట్ చేసుకోవడానికి అవకాశముంది. Control Panel>User Accounts డైలాగ్‌బాక్స్‌లో మీ ఎకౌంట్ పేరుని సెలెక్ట్ చేసుకుని ఎడమచేతి వైపు కన్పించే ఆప్షన్లలో Change My Picture అనే ఆప్షన్‌ని ఎంపిక చేసుకోవాలి. అడ్మినిస్ట్రేటర్ హోదాలో వేరెవరి ఎకౌంట్ పిక్చర్‌నైనా మారుస్తున్నట్లయితే ఇక్కడ Change My Pictureకి బదులుగా Change the Picture అని కన్పిస్తుంది. వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో XP డీఫాల్ట్‌గా అందిస్తున్న వివిధ బొమ్మలు కన్పిస్తాయి. హార్డ్‌డిస్క్‌లో వేరొకచోట స్టోర్ చేయబడి ఉన్న మీ స్వంత పిక్చర్‌ని సెట్ చేయదలుచుకున్నారు కాబట్టి Browse for more pictures అనే బటన్ ద్వారా మీకు కావలసిన పిక్చర్‌ని ఎకౌంట్‌కి సెట్ చేసుకోవచ్చు.

### Files and Settings సపోర్టెడ్ ప్రోగ్రామ్స్

Windows XPలోని Files and Settings Transfer Wizard అనే సదుపాయం ద్వారా ఆల్రెడీ వివిధ ప్రోగ్రాములు, ముఖ్యమైన ఫైళ్లు ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న సిస్టమ్ నుండి ఆ కీలకమైన డేటాని కొత్తగా మనం ఇన్‌స్టాల్ చేసిన Windows XP సిస్టమ్‌లోకి డేటాకి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చని తెలుసుకున్నాం కదా.. వాస్తవానికి కేవలం మైక్రోసాఫ్ట్ ప్రోగ్రాములైన MS-Office, Visual Basic వంటివి మాత్రమే కాకుండా థర్డ్ పార్టీ ప్రోగ్రాములైన Acrobat Reader, AOL, Eudora Pro, ICQ, Lotus SmartSuite, MusicMatch Jukebox, Photoshop, Prodigy, QUicken, QuickTime, Real Jukebox, WinZip, Yahoo Messenger, Word Perfect Office వంటి ప్రోగ్రాములకు చెందిన కాన్ఫిగరేషన్ సెట్టింగులను సైతం పాత కంప్యూటర్ నుండి కొత్త కంప్యూటర్‌కి ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి ఇది వీలుకల్పిస్తుంది.

PicBlock అనే సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ సాయంతో మీ కంప్యూటర్‌పై పోర్నోగ్రఫిక్ నీలి చిత్రాలు ఓపెన్ అవకుండా అడ్డుకోవచ్చు.


విజేతకాంపిటీషన్స్
పోస్టులో పొందగోరేవారు
పుస్తకం రేటుతో
అదనంగా రూ.15 ఎం.ఓ చేయండి.
విజేతకాంపిటీషన్స్
PERSONALITY DEVELOPMENT SERIES
మీ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే మా పుస్తకాలు
Rs.99
LEADERSHIP
Rs.79
మెమొరీ ఇంప్రూవ్‌మెంట్
Rs.49
సీక్రెట్స్ ఆఫ్ సక్సెస్
Rs.79
Rs.39
గ్రేట్ కొటేషన్స్
GREAT QUOTATIONS
Rs.39
Rs.79
సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్
SELF IMPROVEMENT
Rs.29
విజయం మీదే
పరిపూర్ణతవైపు పయనం
A JOURNEY TOWARDS PERFECTION
Rs.39
SPOKEN ENGLISH SERIES
మీ కెరీర్ సూపర్ సక్సెస్‌కి విజేత ఇంగ్లీష్ సిరీస్
1
SPEAK ENGLISH
Rs.99
2
ఇంగ్లీష్ గ్రామర్
COMMUNICATIVE ENGLISH GRAMMAR
Rs.99
3
Words often confused & Misused
Rs.49
4
Rs.49
5
Rs.39
6
Classified Vocabulary
Rs.49
7
హాయిగా ఇంగ్లీష్ మాట్లాడండి
SPEAK ENGLISH JOYFULLY
Rs.99
8
SYNONYMS & ANTONYMS
Rs.49
9
Improving Skills in English Usage
Rs.49
10
Usage of Key Words
Rs.69
11
Grammar Spoken English
Rs.69
BANDLA PUBLICATIONS, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta,
Hyderabad-500 044. Ph: 27673494, Cell: 98480 43787

M.R. Choudary




**మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్**

**ANY DOUBTS PLEASE**

**303, Sai Pavan Nivas, NavodayaColony, Kukatpalli, Hyd.**

ఫోన్/మెయిల్ ద్వారా డౌట్స్ నివృత్తి చేయబడట్లేదు.

## ఎప్పుడూ డ్రాఫ్ట్‌లో ఉండేలా చేయలేమా?

◆మావద్ద HP Deskjet 3550 ప్రింటర్ ఉంది. టోనర్‌ని ఆదా చేసుకోవాలన్న ఉద్దేశంతో ప్రింట్ తీసుకునే ప్రతీసారీ రిజల్యూషన్‌ని Normal నుండి Draftగా మార్చుకుంటున్నాం. ఎప్పుడూ Draftలోనే ఉండేలా సెట్ చేయడానికి మార్గమేదైనా ఉందా?

**- ప్రమోద్‌కృష్ణ, కోయిలకుంట్ల**




- మీ సిస్టమ్‌లో ControlPanel>Printers> HP Deskjet 3550 ప్రింటర్‌పై రైట్‌క్లిక్ చేసి Properties డైలాగ్‌బాక్స్‌లోకి వెళ్లి.. Paper/Quality అనే విభాగంలోకి వెళ్లండి. అక్కడ Print Quality అనే ప్రదేశంలో FastDraft అని సెట్ చేసుకోండి. దీనితో ఇకపై మీరు ప్రింట్ తీసే అన్ని డాక్యుమెంట్లు ఈ రిజల్యూషన్‌లోనే ప్రింట్ చేయబడతాయి. ఇక్కడ మనం చేసే సెట్టింగ్ డీఫాల్ట్ రిజల్యూషన్‌గా ఎంచుకోబడుతుందన్నమాట. కావాలంటే మార్చుకోవచ్చు.

## ముఖ్యమైన పాయింట్లు హైలైట్ అయ్యేలా..

◆నేను రెగ్యులర్‌గా MS Word సాఫ్ట్‌వేర్‌తో బ్రోచర్లు, కవరింగ్‌నోట్‌ల వంటి వాటిని ప్రిపేర్ చేస్తుంటాను. ఆయా డాక్యుమెంట్లలో అతి ముఖ్యమైన కొన్ని పాయింట్లు హైలైట్ అవాలంటే ఎలా?

**- ఆర్. జగన్నాథం, బెల్గాం**




- Wordలో లభించే Blinking Background అనే ఆప్షన్ ద్వారా మీ ముఖ్యమైన పాయింట్లని హైలైట్ చేసుకోవచ్చు. ఏ టెక్స్ట్‌నైతే హైలైట్ చెయ్యాలనుకుంటున్నారో దాన్ని సెలెక్ట్ చేసుకుని Format> Font మెనూలో ఉండే Text Effects అనే విభాగంలోకి వెళ్లండి. Office 97లో ఇది Animation అనే విభాగంలో ఉంటుంది. ఇక్కడ Blinking Background అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే.. మనం సెలెక్ట్ చేసుకున్న టెక్స్ట్ ఎల్లప్పుడూ బ్లింక్ అవుతూ ప్రత్యేకంగా కన్పిస్తుంది.

## రిపీటెడ్ అప్లికేషన్లని సర్వీస్‌గా మార్చవచ్చా?

◆మేము సిస్టమ్ ఆన్ చేసిన వెంటనే పేజ్‌మేకర్ ప్రోగ్రామ్ ఓపెన్ చేస్తుంటాం. ప్రతీసారీ పనిగట్టుకుని దాన్ని ఓపెన్ చేయడం ఇబ్బందిగా ఉంది. ఆ ప్రోగ్రామ్ XP స్టార్టప్‌లో ఆటోమేటిక్‌గా రన్ అయ్యే సర్వీస్‌గా మార్చుకోవడానికి వీలవుతుందా?

**- శివకుమార్ గౌడ్, హైదరాబాద్**

- అప్లికేషన్ ప్రోగ్రాముల్ని బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అయ్యే సర్వీస్‌లుగా మార్చుకోవడానికి అనేక ప్రోగ్రాములు లభిస్తున్నాయి. www.firedaemon.com సైట్ నుండి FireDaemon అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని అందులో మీ పేజ్‌మేకర్ ప్రోగ్రామ్‌ని ఓ సర్వీస్‌గా కాన్ఫి




గర్ చేయండి. దీనితో స్టార్టప్‌లోనే ఆ సర్వీస్ ఆటోమేటిక్‌గా రన్ చేయబడుతుంటుంది. అయితే NT, 2000, XP, Server 2003 వంటి నెట్‌వర్క్ ఆపరేటింగ్ సిస్టమ్‌లలోనే ఈ ప్రోగ్రామ్ పనిచేస్తుంది.

## బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌లో బ్రౌజింగ్ స్పీడ్ కావాలి

◆నా సిస్టమ్‌కి 512Kbps బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ ఉంది. నెట్ బ్రౌజింగ్ కోసం Firefox బ్రౌజర్‌ని వాడుతున్నాను. అంత స్పీడ్ కనెక్షన్ అయినా వెబ్‌సైట్లు మాత్రం ఆశించిన స్థాయిలో ఓపెన్ కావడం లేదు. స్పీడ్ బ్రౌజింగ్ కోసం ఏమైనా సాఫ్ట్‌వేర్లు ఉన్నాయా?

**- రాజేంద్రప్రసాద్, తిరుపతి**

- వేరే ఏ సాఫ్ట్‌వేర్ అవసరం లేదు. మీ Firefox బ్రౌజర్‌లోని అడ్రస్‌బార్‌లో about:config అని టైప్‌చేసి వెంటనే స్క్రీన్‌పై ప్రత్యక్షమయ్యే వివిధ కాన్ఫిగరేషన్ సెట్టింగులలో network.http.max-conne

## పురాతన వార్తాపత్రికల కథనాలు కావాలా?

హిందూ, వాషింగ్టన్‌పోస్ట్ వంటి సుదీర్ఘనేపథ్యం కలిగిన వార్తాపత్రికల్లో గతంలో ప్రచురించబడిన అంశాలను Google సంస్థ news.google.com\archivessearch అనే సైట్ ద్వారా అందిస్తోంది. ఈ వెబ్‌సైట్ ద్వారా వెదుక్కుంటూ పోతే చరిత్ర గురించి అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూస్తాయి. ఉదాకు.. పాకిస్తాన్ ఒక దేశంగా 1947లో రూపుదాల్చినప్పటికీ 'పాకిస్తాన్' అనే పదం 1900వ సంవత్సరంలోని వార్తాపత్రికల్లోనే తారసపడింది. అలాగే మనం 2000వ సంవత్సరం తర్వాత మాత్రమే Windows XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగిస్తున్నాం కదా.. మరి ఈ Windows XP అనే పదం మొట్టమొదటిసారి ఎప్పుడు వార్తల్లోకి ఎక్కిందో తెలుసా.. 1985లో! ఇలా చెప్పుకుంటూ పోతే ఈ న్యూస్ ఆర్కైవ్స్‌లోని వివిధ పాత వార్తాపత్రికల కథనాలను అధ్యయనం చేసుకుంటూ పోతే మనకు తెలియని చరిత్రలో మరుగునపడిపోయిన ఎన్నో వాస్తవాలను తెలుసుకోవచ్చు. Google సెర్చ్ ఇంజిన్‌లో మాదిరిగానే ఏ కీవర్డ్‌నైనా ఆర్కైవ్స్‌లో వెదికి చదువుకోవచ్చు.

ScrapBoy అనే మెసెంజర్ క్లయింట్ ప్రోగ్రామ్‌తో Orkut యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లతో లాగిన్ అవవచ్చు.

ctions అనే సెట్టింగ్‌కి 48 అనే విలువనూ, network.http.max-connections.per.serverకి 24 విలువా, network.http.max.persistent.connections.per.proxy అనే సెట్టింగ్‌కి 12నీ, network.http.max.persistent.connections.per.server అనే సెట్టింగ్‌కి 6 అనే విలువనూ, net




work.http.pipelining సెట్టింగ్‌ని trueగానూ, network.http.pipelining.maxrequestsకి 32 అనే విలువా, network.http.proxy.pipelining సెట్టింగ్‌ని trueగానూ సెట్‌చేసి Firefox ప్రోగ్రామ్‌ని రీస్టార్ట్‌చేసి చూడండి. మునుపటి కన్నా మీ బ్రౌజింగ్ స్పీడ్ పెరుగుతుంది.

## పైరేటెడ్ ప్రొడక్ట్ కీలను గుర్తించవచ్చా?

◆మా హార్డ్‌వేర్ టెక్నీషియన్ ఇన్‌స్టాల్ చేసిన XP ద్వారా windows updateని యాక్సెస్ చేస్తుంటే పైరేటెడ్ product key అనే మెసేజ్ వస్తోంది. ఏ కీ పైరేటెడ్ అన్నది గుర్తించడం ఎలా సాధ్యం?

- ఎ. శ్రీనివాసరావు, మంచిర్యాల




-My Computerపై రైట్ క్లిక్ చేసి Properties అనే ఆప్షన్‌ని ఎంచుకుని System Properties డైలాగ్‌బాక్స్‌లో కన్పించే 20 అక్షరాల Product IDని గమనించండి. ఆ 20 అక్షరాల్లో క్రింది సిరీస్‌లకు చెందినవి పైరేటెడ్ ఐడిలుగా మైక్రోసాఫ్ట్ పరిగణిస్తుంది. మీ సిస్టమ్‌లో అవి ఉన్నట్లయితే మీరు Windows Update చేసుకోలేరు. ఆ సిరీస్ ఇది:

| | |
|---|---|
| ?????-640-0000356-23??? | ?????-640-2001765-23??? |
| ?????-640-643718?-23??? | ?????-641-309376?-23??? |
| ?????-642-064580?-23??? | ?????-642-464364?-23??? |
| ?????-643-334701?-23??? | ?????-644-081772?-23??? |
| ?????-644-451265?-23??? | ?????-644-874896?-23??? |
| ?????-644-933704?-23??? | ?????-644-962396?-23??? |
| ?????-645-833254?-23??? | ?????-645-994962?-23??? |
| ?????-646-031843?-23??? | ?????-646-031843?-23??? |
| ?????-646-104081?-23??? | ?????-646-105103?-23??? |
| ?????-647-318838?-23??? | ?????-647-592029?-23??? |
| ?????-647-677834?-23??? | ?????-648-301691?-23??? |
| ?????-648-819992?-23??? | ?????-649-106765?-23??? |
| ?????-649-941392?-23??? | ?????-650-292312?-23??? |

పైన చెప్పిన ప్రొడక్ట్ ID సిరీస్‌లో మీ Windows XP సిస్టమ్ కూడా ఉన్నట్లయితే ఒరిజినల్ వెర్షన్‌ని కొనుగోలు చేసుకోవాలి.

## ఫ్లాపీలోని ఫైళ్లు ఓపెన్ కావడం లేదు..

◆మావద్ద నాలుగైదు సంవత్సరాల క్రితపు ఎక్సెల్ ఫైళ్లు ఫ్లాపీల్లో స్టోర్ చేయబడి ఉన్నాయి. ఇటీవల అవి ఓపెన్ కావడం లేదు.

- ఎం. ప్రీతమ్‌రెడ్డి, అనంతపురం



- మీరు ఫ్లాపీల్లోని Excel ఫైళ్లని నేరుగా ఫ్లాపీ నుండే ఓపెన్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లయితే అక్కడి నుండి ఓపెన్ కావడానికి కావలసినంత ఖాళీస్పేస్ ఫ్లాపీలో లేకపోతే మీరు చెప్పిన విధంగా ప్రాబ్లెమ్ వస్తుంది. కాబట్టి ముందు ఫ్లాపీల్లోని మీ excel ఫైళ్లని హార్డ్‌డిస్క్‌లోకి కాపీచేసుకుని హార్డ్‌డిస్క్ నుండి ఓపెన్ చేసుకోండి. ఫ్లాపీలు ఎలక్ట్రోమాగ్నటిక్ ప్రభావానికి సులభంగా లోనవడం వల్ల వాటిలోని డేటా అంత సురక్షితం కాదు. ఆ డేటా కరప్ట్ అయి ఉన్నట్లయితే ఇలా ఫైళ్లు ఓపెన్ అవలేవు.

## Dropper.Agent ట్రోజాన్ ఇన్‌ఫెక్ట్ అయింది..

◆నా సిస్టమ్‌ని AVG ఏంటీవైరస్‌తో స్కాన్‌చేస్తే ఇంపార్టెంట్ సిస్టమ్ ఫైల్‌కి Dropper.agent.8.B' అనే ట్రోజాన్ ఇన్‌ఫెక్ట్ అయినట్లు ఆటోమేటిక్‌గా క్లీన్ చేయబడినట్లు మెసేజ్ వచ్చింది. సిస్టమ్‌ని రీస్టార్ట్ చేసిన తర్వాత మళ్లీ కొత్తగా రెండు సిస్టమ్ ఫైళ్లకి ఇన్‌ఫెక్ట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. పర్మినెంట్‌గా పోవాలంటే ఎలా?

- ఆర్. ప్రదీప్‌కుమార్, వరంగల్




- మీ సిస్టమ్‌ని Safe Modeలో బూట్‌చేసి AVGతో స్కాన్ చేయండి. స్కానింగ్ పూర్తయ్యాక Start>Run బాక్స్‌లో sfc /scannow అనే కమాండ్‌ని ఉపయోగించి కరప్ట్ అయిన సిస్టమ్ ఫైళ్లని తిరిగి రిస్టోర్ చేసుకుని, సిస్టమ్‌ని నార్మల్‌గా బూట్ చేయండి. ●

## Skype మాటలని రికార్డ్ చేయవచ్చు..

వాయిస్ ఛాటింగ్ నిమిత్తం ఇప్పటికీ ఎక్కువమంది Yahoo Messengerని ఉపయోగిస్తున్నప్పటికీ మాటల్లో మరింత స్పష్టత పొందడం కోసం కొంతమంది Skype వైపు మొగ్గు చూపిస్తున్నారు. దీనిద్వారా టెలిఫోన్ ఇంటర్వ్యూలు, పానెల్ డిస్కషన్స్, కాన్ఫరెన్స్‌లు వంటివి నిర్వహించబడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. Skype ద్వారా ఇతరులతో మనం మాట్లాడేటప్పుడు ఆ సంభాషణని రికార్డ్ చేసుకోవడానికి ఆ ప్రోగ్రామ్‌లో ఎలాంటి ఆప్షన్ పొందుపరచబడలేదు. ఆప్షన్ లేదు కదా అని నిరుత్సాహపడవలసిన పనిలేదు.. Skype ద్వారా మీరు జరిపే సంభాషణని కొన్ని థర్డ్‌పార్టీ సాఫ్ట్‌వేర్లని ఉపయోగించి MP3, WAV, WMA వంటి ఆడియో ఫార్మేట్లలోకి రికార్డ్ చేసుకోవచ్చు. అదెలాగంటే.. www.kishkish.com/downloads.php అనే వెబ్‌సైట్ నుండి KishKish SAM అనే చిన్న ప్లగ్‌ఇన్ డౌన్‌లోడ్ చేసుకుని మీ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేయండి. అంతే ఇక మీ Skype ప్రోగ్రామ్‌కి వచ్చే ఏ ఇన్‌కమింగ్ కాల్‌నైనా ఈ ప్లగ్‌ఇన్ ఆటోమేటిక్‌గా రికార్డ్ చేస్తుంది, అలాగే ఔట్‌గోయింగ్‌కాల్ చేసేటప్పుడు ఫోన్ ఎత్తిన వెంటనే రికార్డింగ్ మొదలవుతుంది.

ఇంటర్నల్ మోడెమ్ ఉన్నప్పుడు అది System>Hardware అనే విభాగంలో PCI Simple Communication Deviceగా కన్పిస్తుంది.




## ఇంతవరకూ

ఆకర్షణీయమైన మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో ఉపయోగించే వివిధ వీడియో, ఆడియో, ఇమేజ్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ల గురించి, ప్రసిద్ధిగాంచిన ఇమేజ్ ఫైల్ ఫార్మేట్ల గురించి, మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో కీలకభూమిక పోషించే విభిన్న అంశాల గురించి, Adobe Photoshop ఇంటర్‌ఫేస్, టూల్‌బార్, Options Bar, Palettes, Preferences గురించి, కొత్త ఇమేజ్ సైజ్, ఫొటోషాప్ టూల్స్ గురించి, ఫ్లోటింగ్ ప్యాలెట్లు, నేవిగేషన్ టూల్స్, సైజ్, రిజల్యూషన్‌ల గురించి చెప్పుకున్నాం.

## Channelని డిలీట్ చేయాలంటే..

ఏదైనా ఇమేజ్‌ని ఫొటోషాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎడిట్ చేసే సమయంలో ఆ ఇమేజ్‌లోని వివిధ కలర్ ఛానెళ్ల నుండి అవసరంలేని కలర్ ఛానెల్‌ని డిలీట్ చేయనూవచ్చు. Channels Paletteలో నుండి మీరు డిలీట్ చేయదలుచుకున్న ఛానెల్ పేరుని ఎంచుకుని మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి ప్రక్క చిత్రంలో విధంగా Delete Channel అనే ఆప్షన్‌ని ఎంచుకుంటే సరిపోతుంది. డిలీట్ చేయదలుచుకున్న ఛానెల్‌ని ఎంచుకున్న తర్వాత Channel Palette క్రింది భాగంలో ఎడమచేతి వైపు మూలన Trash ఐకాన్‌ని క్లిక్ చేసినా ఆ ఛానెల్ తొలగించబడుతుంది. ఏదైనా తప్పనిసరిగా ఇమేజ్‌లో ఉండవలసిన ఛానెల్ active గా ఉన్నప్పుడు.. లేదా ఒకటి కన్నా ఎక్కువ channels ఎంచుకోబడి ఉన్నప్పుడు delete channel ఆప్షన్ మనకు లభించదు.




## Spot Color ఛానెళ్లని క్రియేట్ చేయడం

మనం ఎడిట్ చేసే ఇమేజ్‌కి అవసరం అనుకుంటే కొత్తగా spot channelsని జతచేసుకునే సదుపాయాన్ని ఫొటోషాప్ కల్పిస్తోంది. క్వార్క్ ఎక్స్‌ప్రెస్, అడోబ్ ఇల్లస్ట్రేటర్ వంటి ప్రోగ్రాముల్లోని spot colors మాదిరిగా ఫొటోషాప్‌లో ఇమేజ్‌లకు మనం జతచేసే ప్రతి spot channel ప్రత్యేకమైన కలర్ ప్లేట్‌పై ప్రింట్ చేయబడుతుంది. Channel Palette వద్ద ఉండే arrow బటన్‌ని క్లిక్ చేసినప్పుడు ప్రత్యక్షమయ్యే ఆప్షన్లలో New Spot Channel అనే ఆప్షన్‌ని ఎంచుకున్న వెంటనే New Spot Channel పేరిట ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో Name అనే ప్రదేశంలో ఆ కొత్త ఛానెల్‌కి మనం సెట్ చేయదలుచుకున్న పేరుని టైప్ చేయాలి. క్రింది భాగంలో కావలసిన కలర్‌ని, solidityని సెట్ చేసుకోవాలి. Channel Palette డైలాగ్‌బాక్స్‌లోని page ఐకాన్ ద్వారా కూడా కొత్త spot channelని క్రియేట్ చేసుకోవచ్చు. కీబోర్డ్‌పై ఉండే Ctrl కీని ప్రెస్ చేసి పట్టుకుని ఈ page ఐకాన్‌ని క్లిక్ చేస్తే వెంటనే New spot Channel విండో స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది.




## Spot ఛానెల్‌ని ఇతర ఛానెళ్లతో జతకలపడం

ఫొటోషాప్‌లో మనం ఎడిట్ చేస్తున్న ఇమేజ్‌కి ఏదైనా spot color ఛానెల్‌ని జతచేసినప్పుడు దానిని అప్పటికే ఆ ఇమేజ్‌లో ఉన్న RGB లేదా CMYK వంటి ఇతర కలర్ ఛానెళ్లతో మిశ్రితం చేసే సదుపాయం కూడా ఫొటోషాప్‌లో లభిస్తోంది. అధికశాతం spot ఛానెళ్లకు RGB, CMYK కలర్ మోడ్‌లలో తగిన ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల ఇలా merge చేసినప్పుడు కొంత కలర్ డేటాని నష్టపోయే అవకాశముంది. మనం ఏ spot ఛానెల్‌ని అయితే merge చెయ్యాలనుకుంటున్నామో దానిని సెలెక్ట్ చేసుకుని Channels Palette ఆప్షన్ల జాబితాలో ఉండే Merge spot channel అనే ఆప్షన్‌ని క్లిక్ చేసిన వెంటనే ఆటోమేటిక్‌గా ఆ స్పాట్‌ఛానెల్ ఇతర కలర్ ఛానెళ్లతో మిశ్రితం చేయబడుతుంది. ఎలాంటి మెసేజ్ చూపించబడదు. Channels Paletteలోని ఆప్షన్లలో 'Channel Options' అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నప్పుడు మనం ప్రస్తుతం ఎంపిక చేసుకున్న mask, spot color ఛానెల్ యొక్క ప్రాపర్టీల బాక్స్ స్క్రీన్‌పై కన్పిస్తుంది.




## మీ పేరు టాటూగా మార్చుకోవచ్చు..

ప్రేయసీప్రియులు శరీరంపై పచ్చబొట్లు పొడిపించుకోవడం.. ఆకర్షణీయమైన tattooలను అంటించుకోవడం చాలాచోట్ల చూస్తూనే ఉన్నాం. ఇదే మాదిరిగా ఏ అందమైన అమ్మాయి తన వంటిపై మీ పేరు టాటూగా ధరిస్తే చూడాలని ఉందా.. సహజంగా తీరే అవకాశం లేని మీ కోరిక www.crustydemons.co.uk/UK/tattoo_parlour/ అనే వెబ్‌సైట్ ద్వారా తీరడం ఖాయం. ఈ సైట్‌లోకి అడుగుపెట్టిన వెంటనే ఓ అందమైన మోడల్ దేహంలోని నాలుగు భాగాలు ఓ వైపు, ఓ ఖాళీబాక్స్ మరోవైపు కన్పిస్తాయి. ఏదోఒక భాగాన్ని ఎంచుకుని ఖాళీబాక్స్‌లో మీ పేరు టైప్‌చేసి Apply బటన్ క్లిక్ చేస్తే కొద్ది క్షణాల్లో ఆ పిల్లదేహంపై మీ పేరుతో కూడిన టాటూ ప్రత్యక్షమవుతుంది. ఆ వీడియో క్లిప్‌ని మీ స్నేహితులకు పంపించుకోవచ్చు కూడా! అది చూస్తే తప్పకుండా వారు ఈర్ష్యపడతారు. ఇదంతా సరదాగానే తీసుకోండి సుమా!




Mac వంటి వేరే ప్లాట్‌ఫారంపై ఫార్మెట్ చేసిన ఠరైటబుల్ డిస్క్‌లని Full Erase చేస్తేనే తిరిగి పిసిలో వాడుకోవడానికి వీలుపడుతుంది.

## ఛానెల్‌లని వేర్వేరుగా స్ప్లిట్ చేయడం..

ఫొటోషాప్ Channels Paletteలోని > బటన్‌ని క్లిక్ చేసినప్పుడు ప్రత్యక్షమయ్యే వివిధ ఆప్షన్లలో Split Channels అనే ఆప్షన్‌ని క్లిక్ చేసిన వెంటనే క్రింది చిత్రంలోని విధంగా ప్రస్తుతం మనం ఓపెన్




చేసి ఉన్న ఇమేజ్‌లోని వివిధ కలర్ ఛానెల్లు వేర్వేరు విండోలుగా విడదీయబడతాయి. ప్రతీ విండోలోనూ ఒక్కో కలర్ ఛానెల్ పొందుపరచబడుతుంది. ఉదా.కు.. RGB కలర్ మోడ్‌లో Red, Green, Blue ఛానెల్లకి ప్రాతినిధ్యం వహించే 3 విండోలు ప్రత్యక్షమవుతాయి. విండో టైటిల్ వద్ద ఆ ఛానెల్ ఏ కలర్‌కి ప్రాతినిధ్యం వహిస్తుందో R, G, B వంటి అక్షరాలతో ప్రదర్శించబడుతుంది.

## వేర్వేరుగా ఉన్న ఛానెల్లని కలపడం

Channels Palette ఆప్షన్లలో Merge channels అనే మరో ఆప్షన్ లభిస్తుంది. వేర్వేరుగా ఉన్న ఇమేజ్‌లను ఒకే మల్టీఛానెల్ ఇమేజ్‌గా సృష్టించదలుచుకున్నప్పుడు ఈ ఆప్షన్ ఉపకరిస్తుంది. ఏయే ఇమేజ్‌లనైతే మనం merge చేయదలుచుకుంటున్నామో అవి ఓపెన్ చేయబడి ఉండాలి, ప్రతీ ఇమేజ్ తప్పనిసరిగా greyscale మోడ్‌లో మాత్రమే ఉండాలి, అలాగే ఆ ఇమేజ్‌లన్నిటిలోనూ పిక్సెల్ల సంఖ్య సమానంగా ఉండాలి.




అలా ఉన్నప్పుడు మాత్రమే merge channels అనే ఆప్షన్ మనకు కన్పిస్తుంది. సహజంగా split channels అనే ఆప్షన్ ద్వారా మనం ఏదైనా ఇమేజ్‌లోని వివిధ కలర్ ఛానెల్లని వేర్వేరుగా split చేసినట్లయితే వాటన్నింటినీ తిరిగి ఒకే మల్టీఛానెల్ ఇమేజ్‌గా merge చెయ్యడానికి ఈ ఆప్షన్ ఉపయోగపడుతుంది. ఈ ఆప్షన్‌ని ఎంచుకున్న వెంటనే పై చిత్రంలో విధంగా Merge Channels పేరిట ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో Mode అనే ప్ర




దేశంలో ఆయా కలర్ ఛానెల్లని RGB, CMYK, LAB వంటి వివిధ కలర్ మోడ్‌లలో ఏ మోడ్‌లోకి మార్చదలుచుకున్నదీ ఎంచుకోవాలి. ఉదా.కు.. RGB కలర్ మోడ్‌లోకి మార్చదలుచుకున్నప్పుడు ఆ ప్రకారం ఎంపిక చేసుకున్న వెంటనే తిరిగి ప్రక్క కాలమ్‌లోని చిత్రంలోని విధంగా Merge RGB Channels పేరిట మరో డైలాగ్ బాక్స్ ప్రత్యక్షమవుతుంది. ఇక్కడ ఏ కలర్ ఛానెల్‌కి ఓపెన్ చేయబడి ఉన్న ఇమేజ్‌లలో ఏ ఇమేజ్‌ని సెట్ చేయాలో ఎంచుకోవాలి. OK బటన్ ప్రెస్‌చేస్తే ఆయా ఛానెల్లు merge చేయబడతాయి.

## ఛానెల్ ఎడిటింగ్ వల్ల ప్రయోజనాలు

ఒక కలర్ ఇమేజ్‌లోని Red, Green, Blue, Cyan, Megenta, Yellow, Black వంటి వేర్వేరు కలర్ ఛానెల్లని వేర్వేరుగా విడదీసుకోవడం ఎలాగో, వాటిని తిరిగి మల్టీకలర్ ఛానెల్‌గా కలుపుకోవడం ఎలాగో తెలుసుకున్నాం కదా! వాస్తవానికి కలర్ ఛానెల్లతో పనిచేయవలసిన అవసరం ఎప్పుడు ఏర్పడుతుంది.. అన్న సందేహం మీకు వచ్చే ఉంటుంది. మీవద్ద స్కానర్ ఉందనుకోండి.. దాని ద్వారా ఏదైనా ఫొటోని స్కాన్ చేసినప్పుడు అందులోని కలర్స్ సరిగ్గా రాకపోతే... ఇంకేం చేద్దాం.. అని సరిపెట్టుకుంటుంటారు కదా! ఆ అవసరం లేదు. ఫొటోషాప్‌లో కలర్ ఛానెల్లతో పనిచేయడం ఎలాగో తెలిస్తే ఫొటోలు సరిగ్గా స్కాన్ అవకపోయినా వివిధ ఛానెల్లని ఎడిట్ చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు. అలాగే వేర్వేరు కలర్ ఛానెల్లని ఎడిట్ చేయడం తెలిస్తే.. ఆల్రెడీ మీవద్ద ఉన్న ఫొటోలతో అద్భుతాలు సృష్టించవచ్చు.

## సరిగ్గా స్కాన్ అవని వాటిని సరిచేయడం

స్కానర్ ద్వారా మీరు స్కాన్ చేసిన ఇమేజ్ సరిగ్గా రాలేదా.. అయితే వర్రీ అవకండి. కొద్దిపాటి శ్రమతో వాటిని సరిచేయవచ్చు. ముందు ఆ ఫొటోని ఓపెన్‌చేసి View మెనూలోని New View అనే ఆప్షన్‌ని ఎంచుకోండి. దీనివల్ల ఒరిజినల్ ఇమేజ్ ఓ ప్రక్కా, మనం ఎడిట్ చేసే ఇమేజ్ మరో ప్రక్కా పొందుపరచబడి మనం చేసే మార్పులు చూపించబడుతుంటాయి. మళ్లీ కలుద్దాం.

## ఉచితంగా ఆన్‌లైన్‌లోనే బ్యాకప్ తీసుకోవడం

మీ కంప్యూటర్‌లోని ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సిడి/డివిడిల్లోకి బ్యాకప్ తీసుకోవడం మంచిది. అవీ సురక్షితం కాదు అని భావించేవారు ఇంటర్నెట్‌పై ఉచితంగా బ్యాకప్ సదుపాయాన్ని అందించే www.mozy.com అనే వెబ్‌సైట్‌ని ఆశ్రయించవచ్చు. ఈ సైట్‌లో ఉచితంగా రిజిస్టర్ చేసుకుని ఓ క్లయింట్ ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఇప్పుడు ఆ క్లయింట్ ప్రోగ్రామ్ ద్వారా మీ సిస్టమ్‌లోని కీలకమైన ఫైళ్లని, ఫోల్డర్లని ఇతర బ్యాకప్ ప్రోగ్రాములతో బ్యాకప్ తీసుకున్నంత సులభంగా ఆన్‌లైన్‌లోని mozy సర్వర్‌లోకి బ్యాకప్ తీసుకోవచ్చు. ప్రతీ యూజర్‌కీ 2GB వరకూ స్టోరేజ్ స్పేస్ కల్పిస్తోంది ఈ వెబ్‌సైట్. ఆల్రెడీ మీరు బ్యాకప్ తీసిన ఫైళ్లకి ఏవైనా మార్పులు చేర్పులు చేసినట్లయితే మీ ప్రమేయం లేకుండానే మార్పులతో కూడిన ఆ సరికొత్త ఫైళ్లని సైతం ఈ క్లయింట్ ప్రోగ్రామ్ రిమోట్ సర్వర్‌లోకి బ్యాకప్ తీస్తుంది. 2GB కన్నా ఎక్కువ స్టోరేజ్ స్పేస్ కావాలంటే రుసుము చెల్లించాలి.




డాస్ బూటబుల్ సిడితో బూట్ అయినప్పుడు వర్చ్యువల్ RAM డ్రైవ్ క్రియేట్ చేయబడి ఫైళ్లు అందులోకి కాపీ అవుతాయి.

# లైటింగ్ తక్కువగా ఉందా?




ధరలు తగ్గేసరికి పలువురి చేతుల్లో DV కామ్‌కోడర్లు దర్శనమిస్తున్నాయి. హైఎండ్ కెమెరాల రిజల్యూషన్ ఎక్కువగా ఉండడం వల్ల మామూలు సందర్భాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోపోయినా వీడియో నాణ్యత భేషుగ్గానే వస్తుంది. అయితే రాత్రి సమయాల్లో వీడియో షూట్ చేసేటప్పుడు మాత్రం లైటింగ్ తగినంత లేకపోవడం వలన వీడియో నాణ్యత క్షీణిస్తుంది. ఈ నేపథ్యంలో కొన్ని ఫొటోగ్రాఫిక్ మెళుకువలను పాటించడం ద్వారా రాత్రిళ్లూ వీడియో వీలైనంత మెరుగ్గా వచ్చేలా చూసుకోవచ్చు. వీడియో కామ్‌కోడర్లని still cameraలతో పోలిస్తే లైటింగ్ తక్కువగా ఉన్నప్పుడు స్టిల్ కెమెరాల్లో apertureని పెంచుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. ఇదే తరహా టెక్నాలజీతో కూడిన low-light మోడ్ ఒకటి దాదాపు ప్రతీ కామ్‌కోడర్‌లోనూ పొందుపరచబడి ఉంటుంది. ఎక్కువ కాంతివంతమైన ఇమేజ్‌ని పొందే ప్రయత్నంలో భాగంగా ఈ low-light మోడ్ sensor నుండి లభించిన సిగ్నల్‌ని ఏంప్లిఫై చేస్తుంది. దీనివల్ల ఇమేజ్ బ్రైట్‌నెస్ కొంత వరకూ పెరిగినా.. ఇమేజ్‌లో noise, రంగులు చెల్లాచెదురు కావడం వంటి దుష్పరిణామాలు కలుగుతాయి. అలాంటప్పుడు..

## Aperture సైజ్‌ని మేన్యువల్‌గా సెట్ చేయండి

Low-light వంటి మోడ్‌ల కన్నా కామ్‌కోడర్‌లో వీలైనంత ఎక్కువ aperture సెట్టింగ్‌ని చేయండి. ఇక్కడొక విషయం గుర్తుంచుకోవాలి. మీరు 1x, 2x.. ఇలా జూమ్‌ని పెంచుకుంటూ పోయే కొద్దీ లభ్యమయ్యే aperture సైజ్ తగ్గిపోతుంది. కాబట్టి apertureని గరిష్ఠంగా పెంచుకోవడానికి జూమింగ్‌ని త్యాగం చేయాల్సిందే!




## షట్టర్‌స్పీడ్ సెట్టింగులు

రాత్రి సమయాల్లో షూటింగ్ చేసేటప్పుడు shutter speedని తగ్గించుకోవడం ఉత్తమం. వాస్తవానికి షట్టర్‌స్పీడ్ ఎక్కువ ఉండడం వల్ల మామూలు సందర్భాల్లో మనకు మేలే జరుగుతుంది. వీడియో జెర్క్‌లు లేకుండా సక్రమంగా ప్లే అవాలంటే సెకనుకు 25 ఫ్రేమ్‌ల చొప్పున కేప్చర్ చేయబడాలి. ఎక్కువ షట్టర్‌స్పీడ్ ఉన్నప్పుడే ఇది సాధ్యపడుతుంది. అయితే రాత్రి సమయాల్లో మాత్రం ఈ లాజిక్ వికటిస్తుంది. అసలే.. స్పష్టత లేని చీకటి ఎక్కువభాగం ఆక్రమించుకుని ఉంటుంది కాబట్టి ఎక్కువ షట్టర్‌స్పీడ్ సెట్ చేయబడి ఉన్నప్పుడు ఆ noiseతో కూడిన దృశ్యాలే కెమెరాలోకి ఎక్కుతాయి తప్ప.. స్పష్టత లభించదు కదా, అందుకే రాత్రి సమయాల్లో షూట్ చేసేటప్పుడు మాత్రం shutter speed తగ్గించండి. అలాగే మీ కామ్‌కోడర్‌లో gainనీ మేన్యువల్‌గా సెట్ చేసుకోండి.

## White Balance కీలకపాత్ర పోషిస్తుంది..

లైటింగ్ తక్కువగా ఉండే రాత్రి సమయాల్లో white balance, focus సెట్టింగులు చాలా కీలకపాత్ర పోషిస్తాయి. మీ కామ్‌కోడర్‌లో white balanceని మేన్యువల్‌గా సెట్ చేసుకోవడానికి ఆప్షన్ లభిస్తున్నట్లయితే.. ఓ తెల్లని గోడని వేర్వేరు white balance సెట్టింగులతో షూట్‌చేసి మెరుగైన ఫలితాలు లభించిన white balance విలువను సెట్ చేసి వాడండి.

## Infra-red మోడ్ ఉంటే వాడండి

అసలు కొద్దిపాటి లైటింగ్ కూడా లేని చిమ్మ చీకటి ప్రదేశాల్లోని దృశ్యాలను చిత్రీకరించడానికి Sony DCR-HC40E వంటి కొన్ని కెమెరాల్లో Infra red మోడ్ అనే ఓ ఆప్షన్ లభిస్తోంది. ఈ కెమెరాలో ఈ మోడ్‌ని Super Night Shot మోడ్ అని పిలుస్తారు. ఇలాంటి కెమెరాల్లో కెమెరాకి ముందు భాగంలో ఓ చిన్న infrared లాంప్ పొందుపరచబడి ఉంటుంది. మనం ఆ మోడ్‌ని ఆన్ చేసి కెమెరా ద్వారా చిత్రీకరించే సమయంలో ఆ లాంప్ ఎదురుగా ఉన్న దృశ్యం మీద infrared కిరణాన్ని ప్రసరింపజేసి.. ఆ దృశ్యాన్ని రికార్డ్ చేస్తుంది. ఆ లైట్ కాంతి మన కళ్లకు కన్పించదు. కానీ దృశ్యం మాత్రం రికార్డ్ అవుతుంది. టార్చ్‌లైట్‌లో మన కళ్లకు దృశ్యాలు ఎలా కన్పిస్తాయో ఆ విధంగా దృశ్యనాణ్యత లభిస్తుంది ఈ మోడ్‌ని ఉపయోగించినప్పుడు! క్రింది చిత్రంలో infrared మోడ్ ద్వారా చిత్రీకరించబడిన ఓ దృశ్యం ప్రచురించాం.. చూడండి. ఈ మోడ్‌



Infrared మోడ్‌తో చిత్రీకరించబడిన దృశ్యం

లో బ్లాక్ అండ్ వైట్ దృశ్యం మాత్రమే లభిస్తుంది. అలాగే మనం చిత్రీకరించదలుచుకున్న దృశ్యం 2 మీటర్ల పరిధిలో, కెమెరాకి ఎదురుగా ఉన్నప్పుడు మాత్రమే కొద్దిపాటి ఫలితం ఉంటుంది.

## పగలు చిత్రీకరించి రాత్రిగా మార్చడం

కొన్ని దృశ్యాలను రాత్రిపూట జరిగిన సంఘటనలుగా చిత్రీకరించవలసి వస్తుంది. ఉదా.కు.. మనం రోజూ చూసే టీవీల్లోని క్రైమ్ సీరియళ్లలో కొన్ని సంఘటనలు రాత్రిపూట జరిగినట్లుగా చెప్పబడుతుంటాయి. అయితే అలాంటి సంఘటనలను రాత్రిపూట చిత్రీకరించడానికి వెసులుబాటు లేనప్పుడు, స్పష్టంగా రానప్పుడు.. ఆయా దృశ్యాలను ముందు పగటిపూట చిత్రీకరించుకోండి. ఇప్పుడు Adobe Permiere, Avid Studio, After Effects వంటి వీడియో ఎడిటింగ్ ప్రోగ్రాముల్లో day for night ఫిల్టర్లని ఉపయోగించి నిజంగా రాత్రిపూటే ఆయా దృశ్యాలను చిత్రీకరించినట్లు మాజిక్ చేయవచ్చు. www.digitalfilmtools.com/55mm అనే వెబ్‌సైట్‌లో ఇలాంటి పలు రకాల ఫిల్టర్లు లభిస్తున్నాయి. వీడియో ఎడిటింగ్‌కి సంబంధించి కలర్ కరెక్షన్, క్రాస్-ప్రాసెసింగ్, Faux film, bleach bypass వంటి ఫిల్టర్లూ ఈ సైట్‌లో లభిస్తాయి.

- వల్లమోతు శ్రీధర్

Folder Properties>Sharing అనే విభాగం ద్వారా కావలసిన ఫోల్డర్లు నెట్‌వర్క్‌లో Privateగా ఉండేటట్లు కాన్ఫిగర్ చేసుకోవచ్చు.



# పోర్టబుల్ పవర్

**అడోబ్ ఫొటోషాప్, నీరో బర్నింగ్‌రామ్.. వంటి అనేక పాపులర్ సాఫ్ట్‌వేర్లు సైతం ఈ చిన్ని డివైజ్‌లో పట్టేస్తున్నాయి!**

డీవిడిలు, సిడిల కన్నా హాట్‌కేకుల్లా వినియోగించబడుతున్న పరికరాలేమైనా ఉన్నాయంటే అవి USB Flash Driveలే! సులభంగా USB పోర్ట్‌కి గుచ్చి, తొలగించడానికి అనువుగా ఉండడం వల్ల ఇవి బాగా పాపులర్ అయ్యాయి. 256MB, 512MB, 1GB, 2, 4GB వరకూ భారీ స్టోరేజ్ కెపాసిటీ కలిగిన ఈ తరహా డ్రైవ్‌లు ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్నాయి. కేవలం డేటా స్టోరేజ్ అవసరాలకే కాకుండా కొద్దిపాటి పరిజ్ఞానం ఉంటే ఈ డ్రైవ్‌ల ద్వారా మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.

## డేటా బ్యాకప్ తీసుకోవడానికి..

మీ కంప్యూటర్లో ఉన్న ముఖ్యమైన సమాచారాన్ని బ్యాకప్ తీసుకోవడానికి Flash Driveలను ఉపయోగించవచ్చు. దీనికోసం www.tanagra.com వెబ్‌సైట్‌లో లభించే Memeo Auto Backup అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీనిని మీ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత, రన్ చేసినప్పుడు పై భాగాన ఉండే మెనూ నుండి Re movable Storage Drive అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. దీనితో ఆ సాఫ్ట్‌వేర్ ఏవైనా USB Flash డ్రైవ్‌లు పిసికి కనెక్ట్ చేయబడి ఉన్నాయేమో వెదుకుతుంది. డ్రైవ్‌ని ఎంచుకున్న తర్వాత మనం బ్యాకప్ తీసే ఫైళ్లని ఎన్‌క్రిప్ట్ చేయాలా లేదా అన్నది పేర్కొనాలి. ఆ తర్వాత హార్డ్‌డిస్క్ నుండి బ్యాకప్ తీయదలుచుకున్న ఫైళ్లని సెలెక్ట్ చేసుకుంటూ వెళుతుంటే.. మనం ఎంత సైజ్ ఫైళ్లని ఎంచుకున్నదీ, ఇంకా Flash driveలో ఎంత ఫ్రీస్పేస్ ఉందీ క్రింద మీటర్ కన్పిస్తుంటుంది. ఫైళ్లని సెలెక్ట్ చేసుకున్నాక Next, Done బటన్లని క్లిక్ చేస్తే అవి USB Flash డ్రైవ్‌లోకి బ్యాకప్ తీయబడతాయి. మనం ఫ్లాష్‌డ్రైవ్‌ని సిస్టమ్‌కి కనెక్ట్ చేసి ఉన్నంతసేపు ఒరిజినల్ ఫైళ్లలో ఏవైనా మార్పులుచేస్తే.. అవి బ్యాకప్‌లోనూ అప్‌డేట్ చేయబడతాయి.




## ఏ సిస్టమ్ నుండైనా మెయిల్ యాక్సెసింగ్

www.imaginelan.com సైట్‌లో P.I.Protector అనే సాఫ్ట్‌వేర్‌ని మీ USB Flash Driveలో ఇన్‌స్టాల్ చేసుకుని.. ఆ ఫ్లాష్ డ్రైవ్‌ని ఇంటర్నెట్ కనెక్షన్ ఉండీ, Outlook/Outlook Express మెయిల్ క్లయింట్లు లభించే ఏ కంప్యూటర్‌లోనైనా వాడుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ ద్వారా మీ మెయిల్ ఎకౌంట్ నుండి నేరుగా మెయిళ్లని డౌన్‌లోడ్ చేసుకుని పిసితో పనిలేకుండా ఫ్లాష్‌డ్రైవ్‌లోనే సేవ్ చేసుకోవచ్చు. ఈ సాఫ్ట్‌వేర్‌లోని ఐకాన్ ద్వారా ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్‌ని బ్రౌజ్ చేసినప్పుడు ఎలాంటి కుకీలు, టెంపరరీ ఫైళ్లు మనం తాత్కాలికంగా వాడుతున్న పిసిలో స్టోర్ అవకుండా నెట్‌ని బ్రౌజ్ చేయవచ్చు.




## సిడిరైటింగ్ సాఫ్ట్‌వేరూ కుదించుకుపోయింది..

సిడి/డివిడిలను రైట్ చెయ్యడానికి మనం ఉపయోగించే Nero Burning ROM పోర్టబుల్ వెర్షన్ కూడా లభిస్తోంది. దీనిని USB Flash డ్రైవ్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకుని ఆ డ్రైవ్‌ని ఏ కంప్యూటర్ యొక్క USB పోర్ట్‌కి కనెక్ట్ చేసైనా, అందులోని సిడి/డివిడి రైటర్ ద్వారా డేటాని రైట్ చేసుకోవచ్చు. టార్గెట్ సిస్టమ్‌లో రన్ చేసిన వెంటనే ఆ సిస్టమ్‌లో లభించే వివిధ సిడిడ్రైవ్‌లని ఇది గుర్తిస్తుంది.




## పోర్టబుల్ వెర్షన్లు ఎలా తయారుచేయబడతాయి?

వాస్తవానికి కొద్ది సాఫ్ట్‌వేర్ కంపెనీలు మాత్రమే తమ ఉత్పత్తుల పోర్టబుల్ వెర్షన్లని అధికారికంగా విడుదల చేస్తుంటాయి. కొంతమంది EXE Packer ప్రోగ్రాములతో స్వయంగా వివిధ సాఫ్ట్‌వేర్ల పోర్టబుల్ వెర్షన్లని తయారు చేస్తుంటారు. Nero BurningROM మీ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ అయి ఉన్నట్లయితే ఇలాంటి ఏదైనా ప్యాకర్ ప్రోగ్రామ్‌ని Nero ఫోల్డర్‌లో రన్ చేస్తే.. NERO.EXE ఫైల్‌ని, అది ఆధారపడి ఉన్న ఇతర DLL ఫైళ్లని ఆ ప్యాకర్ ప్రోగ్రామ్ ఒకే ఫైల్‌గా కంప్రెస్ చేస్తుంది. అంతే పోర్టబుల్ వెర్షన్ రెడీ అన్నమాట! అయితే కొన్ని రకాల సాఫ్ట్‌వేర్లు మాత్రమే ఇలా పోర్టబుల్‌గా రూపొందించడానికి అనువుగా ఉంటాయి. అలాంటివే నెట్‌లో రెడీగా ఉన్నాయి.




## నెట్‌లో లభిస్తున్న కొన్ని పోర్టబుల్ వెర్షన్లు

Acronis TrueImage, Firefox, Opera, Google Talk, Windows Live Messenger, FTP Commander, Web Downloader, BitComet, TinyIRC, Portable RSSOwl, 3GP Converter, RoboForm, Audiograbber, CDBurnerXP Pro, MP3Direct Cut, VLC Media Player వంటి అనేక ప్రముఖ సాఫ్ట్‌వేర్ల యొక్క పోర్టబుల్ వెర్షన్లు నెట్‌లో వివిధ సైట్లలో లభిస్తున్నాయి. ●

డిజిటల్ కెమెరాల్లో జూమ్‌ని పెంచుకున్నప్పుడు aperture వీలైనంత తగ్గిపోతుంది, aperture అవసరం అనుకుంటే జూమ్ తీసేయండి.



# సెల్ కాలమ్

## Symbianలో ఎన్ని రకాల సిరీస్‌లున్నాయంటే

మన విండోస్ ఎలాగో Symbian కూడా ఓ ఆపరేటింగ్ సిస్టమ్ అని గతంలోనే చెప్పుకున్నాం కదా! ఇందులో Series 40, Series 60, Series 80, Series 90, UIQ 2, UIQ 3 అని మళ్లీ పల రకాలుగా వర్గీకరిస్తారు. వీటిలో సిరీస్ 60 ఫోన్లలో 1, 2, 3 అని మూడు జనరేషన్ల ఫోన్లు ఉన్నాయి. వివరంగా చూస్తే..




**Series 40**: Nokia 7210, 6230, 6800, 3300.

**Series 60 మొదటితరం**: Nokia 7650, 3650/3600, 3660/3620, Siemens SX1, sendo X, Samsung SGH-D700.

**Series 60 రెండవ తరం**: Panasonic X700, 800, Samsung SGH-D 710, 720, Nokia 6600, 6620, 7610, 6260, 6630, 6680, 6681/66 82, 6670, N70, N90, Samsung SGH-Z600, SGH D-730, Nokia 3230, Sendo X2.

**Series 60 మూడవ తరం**: Nokia 3250, N91, N92, N93, N71, N80, E60,E61, E70. ఈ మూడు తరాలు Series 60 అన్నమాట.

**Series 80 ఫోన్లు**: Nokia 9500, 9300, 9210, 9210i.

**Series 90 ఫోన్లు**: Nokia 7710. ఇకపోతే Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌లో UIQ అనే మరో ప్లాట్‌ఫారం కూడా ఉంది. అందులో:

**UIQ 2.x ఫోన్లు**: Sony Ericsson P800, 802, 900, 908, 910/910i, Arima U300, Arima ASP 805 Motorola A1000/1010, A920, A925 BenQ P31, P30 మోడళ్లు ఈ కోవకు వస్తాయి.

**UIQ 3.x**: Sony Ericsson P990, M600, W950. చూశారా.. Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగించుకునేవి ఎన్ని మోడళ్లు ఉన్నాయో? అయితే వీటిలో ఒక సిరీస్‌ని దృష్టిలో ఉంచుకుని డెవలప్ చేసిన సాఫ్ట్‌వేర్లు వేరే సిరీస్‌కి పనిచేయవు. పై సమాచారం ఆధారంగా మీవద్ద ఉన్న సెల్‌ఫోన్ మోడల్ ఏమిటో తెలుసుకోండి.

## N-Gage గేమ్‌లు 6600/7610లోకి..




Nokia N-Gage ప్లాట్‌ఫారం కోసం రూపొందించబడిన గేమ్‌లను 6600, 7610, 3650, 3660 మోడళ్లలో ప్లే చేసుకోవడానికి ఓ మార్గముంది. సహజంగా N-Gage గేమ్‌లు .blz ఫార్మేట్‌లో ఉంటాయి. వాటిని ఇన్‌స్టాల్ చేయడానికి blzinstaller.sis అనే ప్రోగ్రామ్‌ని ముందుగా మీ 6600 ఫోన్‌లోకి ఇన్‌స్టాల్ చేసుకోండి. ఇప్పుడు ఇప్పుడు గేమ్‌కి సంబంధించిన .blz ఫైల్‌ని e: (మెమరీకార్డ్)లోకి ట్రాన్స్‌ఫర్‌చేయండి. ఇప్పుడు మీ ఫోన్‌లో blz installer ప్రోగ్రామ్‌ని రన్ చేస్తే ఇంతకుముందు మీరు ట్రాన్స్‌ఫర్ చేసిన గేమ్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. blz గేమ్‌లను పిసి నుండి ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చెయ్యడానికి Nokia PC Suiteని వాడండి. దీని ద్వారా మాత్రమే నేరుగా ఫోన్‌లోని ఏ ఫోల్డర్‌లోకి కావాలంటే ఆ ఫోల్డర్‌లోకి ఫైళ్లని ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు.

## P910 ఫోన్ యొక్క ఫాంట్‌ని మార్చడం ఇలా

P900/910i ఫోన్లు కలిగినవారు ఫోన్‌లోని సమాచారం తమకు నచ్చిన ఫాంట్‌లో చూపించబడే విధంగా ఏర్పాటు చేసుకోవచ్చు. Sman 1.3/1.4 ప్రోగ్రామ్‌ని మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. ఆ తర్వాత మీ కంప్యూటర్‌లో మీకు నచ్చిన ఏదైనా TTF ఫాంట్‌ని ఫోన్‌లోని C:\system>Fonts అనే ఫోల్డర్‌లోకి Epocware File Manager వంటి ప్రోగ్రామ్ ద్వారా కాపీ చేసుకోండి. ఇప్పుడు ఫోన్‌లోని SMan ప్రోగ్రామ్‌లో Fn>Uti lities>Set system font అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకోండి. వెంటనే పై చిత్రంలోని విధంగా డైలాగ్‌బాక్స్ వస్తుంది. అందులో Font అనే డ్రాప్‌డౌన్ మెనూ వద్ద stylusతో క్లిక్‌చేస్తే ఇంతకుముందు మనం ట్రాన్స్‌ఫర్ చేసుకున్న కొత్త ఫాంట్ కన్పిస్తుంది. దానిని సెలెక్ట్ చేసుకుని ఫోన్‌ని రీస్టార్ట్ చేస్తే. కొత్త ఫాంట్ వచ్చేస్తుంది.




## సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ల సిడి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్లు దాదాపు కంప్యూటర్లలా పనిచేయగలుగుతున్నాయి. కంప్యూటర్లో మాదిరిగానే భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్లని సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడానికి వీలు కలుగుతోంది. అయితే చాలామంది ఖరీదైన సెల్‌ఫోన్లు అయితే కొంటున్నారుకానీ ఇలాంటి సాఫ్ట్‌వేర్ల గురించి తెలియక కేవలం ఫోన్‌గా వాడుతున్నారు తప్ప చిన్నపాటి కంప్యూటర్‌గా ఉపయోగించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో Series 60 కోవకు చెందిన Nokia 6600, 7610, 6620, 3650, NGage, 7650, 3660, 6630, 6260, 6680, 3230, 3250, N91, N70, N90, 6682, 6681, N71, N80, E61, E70, E60, Samsung SGH, Panasonic X800/700 వంటి పలు ఫోన్ మోడళ్లపై పనిచేసే 226 అత్యంత పవర్‌ఫుల్ ప్రోగ్రాములు, 100కు పైగా గేమ్‌లతో కూడిన సిడిని 'కంప్యూటర్ ఎరా' తాజాగా విడుదల చేసింది. ప్రారంభ ఆఫర్ క్రింద ఈ సిడిని రూ.300/- లకే అందిస్తున్నాం. మీవద్ద పై మోడల్ ఫోన్లు ఉంటే ఈ సిడి ఉంటే చాలు.. మీ సెల్‌ఫోన్ కంప్యూటర్‌గా మారిపోతుంది. సిడి కావలసిన వారు రూ. 300/-లను M.O ద్వారా N. Sridhar, 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyderabad చిరునామాకు పంపండి. ఫోన్: 9848227008.

DivX ఫైళ్లని ప్లే చెయ్యగలిగే టివి డివిడి ప్లేయర్లు ప్రస్తుతం లభిస్తున్నాయి. వీటితో AVI (DivX Codec) ఫైళ్లని ప్లే చేసుకోవచ్చు.

## 6600లో ఆపరేటర్ లోగో మార్చడం..

ఫోన్‌స్క్రీన్ పైభాగంలో Idea, Airtel, CellOne అని కన్పించే ప్రదేశాన్ని 'ఆపరేటర్ లోగో' అంటారు. ఆ ప్రదేశంలో మనకు నచ్చిన ఫొటోని ఆపరేటర్ లోగోగా సెట్ చేసుకోవడానికి ఓ టెక్నిక్




ఉంది. ముందు Nokia PC Suite సహాయంతో ఫోన్‌లోని C:\System\Apps\Phone అనే ప్రదేశంలో Oplogo పేరిట ఓ ఫోల్డర్ ఉందోలేదో గమనించండి. ఫోల్డర్ లేకపోతే కొత్తగా క్రియేట్ చేయండి. ఇప్పుడు ఫొటోషాప్ వంటి సాఫ్ట్‌వేర్ సాయంతో 97x25 పిక్సెల్ల సైజ్ గల మీ స్వంత ఇమేజ్‌ని క్రియేట్‌చేసుకుని దాన్ని BMP ఫైల్‌గా సేవ్‌చేసి ఆ BMP ఫైల్‌ని మీ ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసుకోండి. ఇప్పుడు మీ ఫోన్‌లో FExplorer లేదా SeleQ సాఫ్ట్‌వేర్ల సాయంతో ఇంతకుముందు మీరు పిసి నుండి ఫోన్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసిన BMP ఫైల్‌ని ఆపరేటర్ లోగోగా సెట్ చేసుకోవచ్చు. పాత లోగో తొలగిపోయి కొత్తది వస్తుంది.

## Samsung Z500 ఫోన్‌ని అన్‌లాక్ చేయడం

మీవద్ద Samsung Z500 మోడల్ ఫోన్ ఉన్నట్లయితే అది లాక్ అయినప్పుడు.. ఫోన్ నుండి సిమ్‌కార్డ్‌ని తొలగించి *7465625*28782# అనే కోడ్‌ని కీప్యాడ్ ద్వారా టైప్ చేయండి. వెంటనే ఫోన్ స్క్రీన్ మీద Auto Subset Lock: activated! అనే మెసేజ్ ప్రత్యక్షమవుతుంది. మళ్లీ కీప్యాడ్ ద్వారా *7465625*28638# అనే కోడ్‌ని ఎంటర్ చేయండి. ఈసారి ఫోన్ స్క్రీన్ మీద Auto Network Lock: Activated! అనే మెసేజ్ ప్రత్యక్షమవుతుంది. ఇప్పుడు ఫోన్‌ని ఆఫ్ చేసి SIM కార్డ్‌ని పెట్టి ఆన్ చేయండి. ఇప్పటివరకూ పనిచేయకుండా ఉన్న ఫోన్ తప్పకుండా పనిచేస్తుంది.

## 6600లో ప్లే అయ్యే N-Gage గేమ్‌ల వివరాలు

మనం ఇంతకుముందు పేజీలో N-Gage గేమ్‌లను 6600 ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం ఎలాగో టెక్నిక్ తెలుసుకున్నాం. అయితే కొన్ని N-Gage గేమ్‌లు 6600లో ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్లే అవుతాయి. ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ప్లే అవడం లేదని బాధపడే కంటే మేము ప్రచురిస్తున్న జాబితా ఆధారంగా ఏవి పనిచేస్తాయో వాటినే ఇన్‌స్టాల్ చేసుకోండి. 6600లో ప్లే అయ్యే గేమ్‌లు:

Bomberman, Crash Nitro Kart, FIFA 2004, NCAA Football 2004, Rayman 3, Spiderman 2, MLB Slam, Moto GP, Pandemonium, Red Faction, Sonic N, Tomb Raider, Tony




Hawk's Pro Skater, Virtual Tennis, Puzzle Bobble VS, Super Mokey Ball, Pocket Kingdom, Operation Shadow, Requiem of Hell, King of Fighters Extrime, FIFA 2005, SSX Out of Bounds, The Elder Scrolls, Worms World Party, WWE Aftershock, Xanadu NEXT. ఈ గేమ్‌లు తప్పకుండా 6600 మోడల్‌లో ప్లే అవుతాయి.

## బ్యాటరీ బ్యాకప్‌ని ఆదా చేసుకోవాలంటే..

మీ smartphone బ్యాటరీ down అయిపోతోందా.. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించండి. పూర్తి సిగ్నల్ ఉన్న ప్రదేశం నుండి మాత్రమే ఫోన్‌కాల్స్ చేయండి. అలాగే కేవలం నెట్‌ని వాడేటప్పుడు మాత్రమే GPRSని ఎనేబుల్ చేయండి. 6600లో Tools>Settings>




Connection>GPRS మెనూలో Always Online అనే సెట్టింగ్‌కి బదులు When Needed ఆప్షన్‌ని సెట్ చేసుకోండి. ఇ-మెయిల్ క్లయింట్, వెబ్‌బ్రౌజర్, MMS క్లయింట్ వంటి నెట్‌వర్క్‌తో నేరుగా సంబంధం ఉన్న అప్లికేషన్లు ఎక్కువ బ్యాటరీ శక్తిని హరిస్తుంటాయి. అవసరం లేనప్పుడు వాటిని వాడకండి. స్క్రీన్ యొక్క బ్రైట్‌నెట్‌ని తగ్గించి, contrastని పెంచుకోవడం ద్వారా కూడా బ్యాటరీ కొద్దిమొత్తంలో ఆదా అవుతుంది. ఎల్లప్పుడూ Keypad లాక్ చేయడం ద్వారా బ్యాక్‌లైట్ చీటికీమాటికీ రాకుండా బ్యాటరీ సేవవుతుంది.

## Airtel కనెక్షన్ ఉందా.. పిసిలో నెట్ పొందండి

Airtel మొబైల్ ఫోన్ కనెక్షన్ ఉండీ, Dialup Modemగా పనిచేసే స్మార్ట్‌ఫోన్ కలిగినవారు INTERNET ON అనే మెసేజ్‌ని 121 నెంబర్‌కి పంపించడం ద్వారా నెట్ సదుపాయాన్ని పొందవచ్చు. దీనిని బ్లూటూత్ ద్వారా పిసి నుండి బ్రౌజ్ చేసుకునేలా కాన్ఫిగర్ చేసుకోవచ్చు. రోజుకి రూ. 15 ఛార్జ్ చేయబడుతోంది.


## సబ్‌స్క్రైబ్ చేయండి..కాపీ మిస్ అవకండి!!

కంప్యూటర్ పత్రికారంగంలోనే మరెవ్వరూ సాటిలేనంత అమూల్యమైన సమాచారాన్ని ప్రతీ నెలా క్రమం తప్పకుండా అందిస్తున్న 'కంప్యూటర్‌ఎరా'ని ఒక్కోసారి తాము పొందలేకపోతున్నామంటూ పలువురు పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిలీజైన వెంటనే బుక్‌స్టాల్స్‌లో హాట్‌కేక్స్‌లా అమ్ముడుపోతున్న 'కంప్యూటర్‌ఎరా' పత్రికను కొనడానికి కొద్దిగా ఆలస్యం చేసినా ఆ నెల బుక్ మిస్ అయినట్లే! ఈ విషయం చాలామంది పాఠకులకు తెలుసు. ఈ నేపథ్యంలో ఏ ఒక్క సంచికనూ మిస్ అవకుండా కలెక్ట్ చేసుకునే పాఠకులు మార్కెట్లో ప్రతీ నెలా కాపీ కోసం హైరానా పడేకన్నా చందా చెల్లిస్తే నేరుగా మీ ఇంటికే పోస్ట్ ద్వారా పంపిస్తాం కదా! ఎలాంటి కమర్షియల్ ఎలిమెంట్లూ, ఎందుకూ పనికిరాని సబ్‌స్క్రిప్షన్ స్కీమ్‌లను 'కంప్యూటర్‌ఎరా చందా'తో మేము ముడిపెట్టలేం. ఎందుకంటే మేం కంటెంట్ క్వాలిటీని నమ్ముతున్నాం తప్ప స్కీమ్‌ల ద్వారా చందాదారులను ఆకర్షించడం కాదు. కాబట్టి ఒక్క ఇష్యూ కూడా మిస్ అవకూడదనుకున్న జెన్యూన్ రీడర్స్ రూ.150 చందా మొత్తాన్నీ క్రింది చిరునామాకు పంపించి చందాదారులుగా చేరవచ్చు.

**Computer Era, 2-2-1130/24/1/D/1, 305, Beside Indian Bank, ShivamRoad, NewNallakunta, Hyderabad-44. Ph:27673494.**


మీకు GMail ఎకౌంట్ ఉన్నట్లయితే ఆ ఎకౌంట్‌ని ఉపయోగించి www.orkut.com సైట్‌లో Orkut ఎకౌంట్‌ని క్రియేట్ చేసుకోవచ్చు.

క్లాస్‌రూమ్

# పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి.. FLOPPY

**ఇంతవరకూ..**

మదర్‌బోర్డ్‌పై పొందుపరచబడి ఉండే వివిధ పరికరాలు, టెక్నాలజీల గురించీ, మదర్‌బోర్డ్ టైప్‌ని ఎలా తెలుసుకోవాలో మొదలుకుని, మదర్‌బోర్డ్‌పై ఉండే ప్రాసెసర్ ఇంటర్‌ఫేస్, వివిధ రకాల చిప్‌సెట్‌లు, ఇంటర్‌ఫేస్ స్లాట్లు, RAM స్లాట్లు, Memory/ Cache/ Local I/O Bus వంటి వివిధ రకాల BUSల గురించీ, AGP సపోర్ట్ గురించి, మదర్‌బోర్డ్ సెలక్షన్/అప్‌గ్రేడేషన్ వంటి అంశాల గురించి తెలుసుకున్నాం. CMOS సెటప్, BIOS అప్‌గ్రేడేషన్, ప్రాసెసర్‌లోని పార్ట్‌లు, ప్రాసెసర్ ఆర్కిటెక్చర్, దాని స్పెసిఫికేషన్లని గుర్తించడం, మెమరీల్లోని రకాలు, మెమరీ ట్రబుల్ షూటింగ్, IDE ఇంటర్‌ఫేస్‌ల్లోని వైరుధ్యాలు, వివిధ ఇంటర్‌ఫేస్‌ల్లోని ఆదనపు సదుపాయాల గురించి వివరంగా తెలుసుకున్నాం.

ఫ్లాపీ డ్రైవ్‌లో హెడ్‌కి సరిగ్గా క్రిందిభాగంలో ఉండే ఫ్లాపీడిస్క్‌పై ఉండే స్టోరేజ్ భాగాన్ని cylinder అని పిలుస్తుంటారు. ప్రతీ ఫ్లాపీ డిస్క్‌లోనూ ఒక్కోవైపు 80 tracks చొప్పున, రెండువైపులా కలిపి 160 tracks, 80 cylinders లభిస్తుంటాయి. ఫ్లాపీలోని హెడ్ ఎలక్ట్రో మాగ్నటిక్ కాయిల్స్‌తో కూడిన సున్నితమైన ఇనుపభాగంతో తయారు చెయ్యబడుతుంది. Tunnel erasure అనే ప్రక్రియ ద్వారా ఫ్లాపీడిస్క్ డ్రైవ్‌లలో సమాచారం రికార్డ్ చెయ్యబడుతుంది. ఫ్లాపీడ్రైవ్‌లో ఉండే రెండు heads కొద్దిపాటి వత్తిడిని ఉపయోగించి డ్రైవ్‌లో మనం ఇన్సర్ట్ చేసిన ఫ్లాపీడిస్క్‌పై పట్టి ఉంచుతాయి. అయితే ఈ 'వత్తిడి' వల్ల డిస్క్ నుండి డేటా రీడ్/రైట్ చెయ్యబడేటప్పుడు డిస్క్ ఉపరితలం దెబ్బతినడం వంటి దుష్పరిణామాలేవీ ఉండదు. కారణం.. ఫ్లాపీడిస్క్ డ్రైవ్‌లు కేవలం 300 rpm లేదా 360 rpm స్పీడ్‌లో మాత్రమే తిరుగుతుంటాయి. తాజాగా మార్కెట్లో లభిస్తున్న ఫ్లాపీల్లో అయితే Teflon కోటింగ్ చేయబడుతోంది. దీనివల్ల spinning సమయంలో హెడ్‌కీ, ఫ్లాపీకి మధ్య పెద్దగా ఒరిపిడి జరగదు. ఫ్లాపీడ్రైవ్‌ల తయారీచేసే Sony వంటి కంపెనీలు ప్రతీ 40 గంటల వినియోగం తర్వాత ఒకసారి డ్రైవ్‌లోని హెడ్‌లను క్లీనింగ్ డిస్క్‌లతో శుభ్రపరచమని సలహా ఇస్తుంటాయి. అయితే మనం సంవత్సరాల తరబడి ఫ్లాపీడిస్క్‌ల క్లీనింగ్ జోలికే వెళ్లమన్న సంగతి మనకు తెలుసు కదా! ఇప్పుడైనా పాటించండి.



## రీడ్/రైట్ ఎర్రర్లు ఎందుకు వస్తాయంటే..

ఫ్లాపీడిస్క్ నుండి డేటా రీడ్, రైట్ చెయ్యబడేటప్పుడు ఆ డిస్క్ యొక్క ఉపరితలానికి, headలకు మధ్య ఎలాంటి గ్యాప్ లేకుండా హెడ్ నేరుగా ఉపరితలాన్ని తాకుతుండాలి. అయితే డ్రైవ్ లోపలికి తుప్పు, దుమ్ము, వెంట్రుకలు వంటివి చేరినప్పుడు.. అవి హెడ్‌కీ, డిస్క్ ఉపరితలానికీ మధ్య అడ్డుగా నిలుస్తాయి. అలాంటప్పుడే మనకు స్క్రీన్‌పై Disk read error వంటి మెసేజ్‌లు చూపించబడుతుంటాయి. డిస్క్ ఉపరితలానికీ, ఫ్లాపీడ్రైవ్ హెడ్‌కీ మధ్య అంగుళంలో 32 మిలియన్ వంతు గ్యాప్ ఏర్పడినా రీడ్/రైట్ ఎర్రర్లు తలెత్తడం ఖాయం. అందుకే ఫ్లాపీడిస్క్‌లను చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయవలసి ఉంటుంది. కొంతమంది స్లైడర్‌ని ప్రక్కకు లాగి ఉపరితలంపై వేళ్లతో తాకుతుంటారు. దీనివల్ల ఉపరితలంపై వేలిముద్రలు ఏర్పడి సమస్యలు ఉత్పన్నం అవుతుంటాయి.

ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న 3 1/2" ఫ్లాపీలకు సురక్షితమైన డిస్క్ కవర్‌ని ఉపయోగించడం వల్ల పెద్దగా ఇబ్బంది ఉండదుకానీ పాతకాలం 5 1/4" ఫ్లాపీడిస్క్‌ల విషయంలో వాటి కవర్లు చాలా పలచగా సులభంగా వంగిపోయేలా ఉండడం వల్ల లోపలి డిస్క్ దెబ్బతిని read/write ఎర్రర్లు చీటికీమాటికీ వస్తుంటాయి.



## Floppy Head Actuator

సమాచారాన్ని రీడ్/రైట్ చేసేటప్పుడు ఫ్లాపీడిస్క్ మీద హెడ్‌లను మూవ్ చెయ్యడానికి ఉపకరించేదే Head Actuator. ఇది stepped motor అనే భాగంచే నియంత్రించబడుతుంటుంది. హార్డ్‌డిస్క్‌లో మాదిరిగా 'స్టెప్డ్‌మోటార్' నిరంతరం తిరుగుతుండదు. కొంతదూరం కదిలి ఆగిపోతుంటుంది, ఒకసారికి ఒక నిర్దిష్టమైన దూరం మాత్ర

## YouTube నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలా?

YouTube, Google, iFilm, break.com, Putfile, FindVideos వంటి అనేక వీడియో హోస్టింగ్ వెబ్‌సైట్లలో అనేక అంశాలకు సంబంధించిన వీడియో క్లిప్‌లను ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేకమంది పిసి యూజర్లు ఇతరులతో షేర్ చేస్తున్నారు. ఈ సైట్లలోకి ప్రవేశించినప్పుడు ఓ ప్లేయర్ ఓపెన్ అయి మనం ఎంచుకున్న వీడియో ప్లే అవుతుంది తప్ప డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఆప్షన్ కన్పించదు. అయితే ఆయా సైట్ల నుండి వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి కొన్ని టెక్నిక్‌లు ఉన్నాయి. YouTubeనే ఉదా.గా తీసుకుంటే, మీరు డౌన్‌లోడ్ చేయదలుచుకున్న వీడియో లింక్‌ని ఆ సైట్ నుండి క్లిప్‌బోర్డ్‌లోకి కాపీ చేసుకుని http://keepvid.com అనే సైట్‌లోని అడ్రస్‌బార్‌లో పేస్ట్‌చేసి Download అనే బటన్ క్లిక్‌చేస్తే డైరెక్ట్ లింక్ లభిస్తుంది. Firefox బ్రౌజర్‌ని వాడుతున్న యూజర్లు https://addons.mozilla.org/firefox/2390/ అనే వెబ్‌సైట్ నుండి VideoDownloader Extensionని డౌన్‌లోడ్ చేసుకుని దానిద్వారా వివిధ సైట్లలోని వీడియో క్లిప్‌ల వంటి ఎంబెడెడ్ ఆబ్జెక్టులను సిస్టమ్‌లోకి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ అయిన .flv క్లిప్‌లను http://www.videospark.com/index.php?ssp=24 అనే వెబ్‌సైట్‌లో లభించే FLV Player అనే ప్రోగ్రామ్‌తో ప్లే చేసుకోవచ్చు.

వివిధ మీడియా ఫైళ్లని ఓపెన్ చెయ్యడానికి ఉపకరించే iTunes ప్రోగ్రామ్‌ని www.apple.com/itunes సైట్ నుండి పొందవచ్చు




స్టెప్పర్ మోటార్, హెడ్ ఏక్చ్యువేటర్ యొక్క సమగ్ర స్వరూపం

మే అది మూవ్ అవుతుంటుంది. డిస్క్‌పై ఉండే ట్రాక్‌ల వద్దకు సులభంగా వెళ్లడానికి ఈ మెకానిజం ఉపయుక్తంగా ఉంటుంది. ఎన్ని steps మూవ్ అవ్వాలన్నది డిస్క్ కంట్రోలర్ Stepped Motorకి ఎప్పటికప్పుడు రీడ్ చెయ్యవలసిన సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని ఆదేశం ఇస్తుంటుంది, దాన్ని అది పాటిస్తుంది.

## మోటార్ ఒకసారికి ఎంత దూరం ప్రయాణిస్తుంది

ఫ్లాపీడిస్క్‌లోని వివిధ ట్రాక్‌లకు మధ్య ఉన్న ఖాళీస్థలాన్ని దృష్టిలో ఉంచుకుని stepped motor ఒకసారికి ఎంతదూరం ప్రయాణిస్తుంది అన్నది ఆధారపడి ఉంటుంది.



పాతకాలం డిస్క్‌ల్లో అంగుళానికి 48 ట్రాక్‌లు ఉండేవి. దానికి తగ్గట్లుగా stepped motor ఒకసారికి 3.6° కోణంలో కదులుతుంటుంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఫ్లాపీ డిస్క్‌లలో అంగుళానికి 96 లేదా 135 ట్రాక్‌లు పొందుపరచబడి ఉంటున్నాయి. సో..ఈ తరహా డిస్క్‌లలో stepped motor ఒకసారికి 1.8° కోణంలో కదులుతుంటుంది. సహజంగా ఒకసారికి ఎంతదూరం మూవ్ అవుతుంటుందన్నది స్టెప్డ్‌మోటార్‌పైనే ప్రింట్ చేయబడి ఉంటుంది. ఎప్పుడైనా ఫ్లాపీడ్రైవ్‌ని ఓపెన్ చేస్తే పరిశీలించండి.

## Spindle Motor

ఫ్లాపీడ్రైవ్‌లో మనం ఫ్లాపీడిస్క్‌ని ఇన్‌సర్ట్ చేసినప్పుడు ఆ డిస్క్‌ని తిప్పే మోటార్‌నే spindle motor అంటారు. డ్రైవ్‌ని తరహాని బట్టి ఇది నిముషానికి 300 లేదా 360 చుట్ల చొప్పున డిస్క్‌ని తిప్పుతుంటుంది.



ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న 3 1/2" డ్రైవ్‌లలో 300 rpm చొప్పున ఈ మోటార్ డిస్క్‌ని స్పిన్ చేస్తుంది. గతంలో ఈ మోటార్ బెల్ట్ సాయంతో డిస్క్‌లను తిప్పుతుండేది. అయితే ప్రస్తుతం బెల్ట్ వినియోగించబడడం లేదు. బెల్ట్‌ల వలన రొటేషన్ స్పీడ్‌లో మార్పులు చోటుచేసుకోవడం వల్ల వాటికి స్వస్తిపలికారు.

## ఫ్లాపీడ్రైవ్‌లోని సర్క్యూట్‌బోర్డులు

ఫ్లాపీడ్రైవ్‌పై ఉండే Head actuator, read/write హెడ్‌లు, స్పిండిల్ మోటార్, డిస్క్ సెన్సార్లు, ఇతర



ఫ్లాపీడ్రైవ్ సర్క్యూట్ బోర్డ్

భాగాలను నియంత్రించడానికి అవసరం అయిన సర్క్యూట్లు ఫ్లాపీడ్రైవ్‌లోని లాజిక్‌బోర్డ్‌పై పొందుపరచబడి ఉంటాయి. 1970వ సంవత్సరంలో ఆవిష్కరించబడిన Shugart Associates SA400 లాజిక్‌బోర్డ్ ఇంటర్‌ఫేస్‌నే ఇప్పటికీ ఫ్లాపీడిస్క్ లాజిక్ బోర్డులు వాడుతున్నారు. వీటిలో NEC 765 మోడల్ కంట్రోలర్ చిప్‌ని ఉపయోగిస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న అన్ని రకాల ఫ్లాపీడిస్క్ కంట్రోలర్ సర్క్యూట్‌బోర్డులు ఈ NEC 765 కంట్రోలర్ చిప్‌ని సపోర్ట్ చేసేవై ఉంటాయి. కాబట్టి ఏ బోర్డులోనైనా దీనిని వాడవచ్చు.

## ఫ్లాపీడ్రైవ్ కంట్రోలర్

ప్రస్తుతం ఫ్లాపీడ్రైవ్ కంట్రోలర్లు మదర్‌బోర్డ్‌పై పొందుపరచబడి ఉంటున్నాయి. ఇది మదర్‌బోర్డ్‌పై Super IO చిప్‌లో లభిస్తుంది. వాస్తవానికి ఈ ఫ్లాపీడ్రైవ్ కంట్రోలర్ ISA Bus ఆధారంగా పనిచేస్తుంటుంది. ఇలా మదర్‌బోర్డ్‌పై ఉండే కంట్రోలర్‌ని BIOS ద్వారా డిసేబుల్‌చేసి అదనంగా ఫ్లాపీడ్రైవ్ కంట్రోలర్ కార్డుని అమర్చుకోవచ్చు. మరింత సమాచారంతో వచ్చే సంచికలో కలుద్దాం.

## ఫిషింగ్ వార్నింగ్ ఎక్స్‌టెన్షన్ వాడండి.

అచ్చం వివిధ బ్యాంకుల వెబ్‌పేజీల మాదిరిగానే కనిపించే లింక్‌లని మన మెయిల్ ఎకౌంట్లకి పంపించడం ద్వారా ఆయా వెబ్‌పేజీలో మన క్రెడిట్‌కార్డ్ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లను టైప్‌చేసిన వెంటనే ఆ సమాచారాన్ని ఎవరైతే మనకు ఆ మెయిల్‌ని పంపించారో వారికి చేరవేసే Phishing స్కామ్‌ల గురించి గతంలోనే చెప్పుకున్నాం. వీటిని అడ్డుకోవడానికి Google సంస్థ Google Safe Browsing పేరిట ఓ ఫైర్‌ఫాక్స్ ఎక్స్‌టెన్షన్‌ని రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా పలువురు యూజర్లు తమకు తారసపడిన ఫిషింగ్ వెబ్‌సైట్ల గురించి googleకి తెలియజేయడం వల్ల ఆయా సైట్ల డేటాబేస్, తాము పరిశోధించి కనుక్కొన్న ఫిషింగ్ సైట్ల వివరాల ఆధారంగా మనం ఏదైనా ఫిషింగ్ సైట్‌ని ఓపెన్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఈ ఎక్స్‌టెన్షన్ మనల్ని అప్రమత్తం చేస్తుంది. అయితే ప్రస్తుతం US పౌరులకే అందుబాటులో ఉన్న ఎక్స్‌టెన్షన్‌ని http://anon.free.anonymizer.com/http://sb.google.com/firefox/google-safebrowsing.xpi అనే వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడింగ్ పూర్తయ్యాక ఆ ఫైల్‌ని firefox బ్రౌజర్‌లోకి డ్రాగ్ చేస్తే అది ఇన్‌స్టాల్ చేయబడుతుంది.

మీ సిస్టమ్‌లో డివిడి మూవీలను ప్లే చేసేటప్పుడు జెర్క్‌లు వస్తున్నట్లయితే ఓసారి డిస్క్ డీఫ్రాగ్‌మెంట్ చేసిన తర్వాత ప్రయత్నించండి.

క్లాస్‌రూమ్

# మైక్రోసాఫ్ట్ WINDOWS

**విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాథమిక అంశాలను నేర్పే శీర్షిక!**

## ఇంతవరకూ..

Start, Programs మెనూలలోని వివిధ అంశాలు, విండోస్‌లోని వివిధ డైలాగ్‌బాక్స్ కంట్రోళ్ల గురించి, ఫోల్డర్లు, ఫైళ్లు విండోస్‌లో ఎలా పరిగణించబడతాయన్నది, సిస్టమ్ ఫోల్డర్ల గురించి, విండోస్‌లో File Types, ఫైళ్లకు పేర్లు పెట్టడం, Taskbar, దాని సదుపాయాలు, దానిపై ప్రోగ్రాములకు లింక్‌లు క్రియేట్ చేసుకోవడం, Taskbarపై టూల్‌బార్లని కోరిన ప్రదేశానికి మార్చడం, My Computer, Recycle Bin, అప్లికేషన్ ప్రోగ్రాములను రన్ చెయ్యడం, ఫైల్‌సేవింగ్, డిస్క్ మెయింటెనెన్స్ టూల్స్, Network tab గురించి చూశాం.

## Long Date, Short Date కాన్ఫిగరేషన్

ControlPanel>Regional Settings డైలాగ్‌బాక్స్‌లో Date అనే విభాగంలో తేదీలను ఎలా చూపించాలన్న విషయమై పలు ఆప్షన్లు పొందుపరచబడి ఉంటాయని గత సంచికలో తెలుసుకున్నాం. ఇందులో




Short date style అనే డ్రాప్ డౌన్ మెనూలో నెల, తేదీ, సంవత్సరం వివరాలను క్లుప్తంగా వెల్లడించదలుచుకున్నప్పుడు ఏ తరహా ఫార్మేట్‌ని ఉపయోగించాలో ఎంచుకోవాలి. డీఫాల్ట్‌గా M/d/yyyy అనే ఫార్మేట్ ఎంపిక చేయబడి ఉంటుంది. ఈ ఫార్మేట్‌లో ఈరోజు తేదీ ఎలా ఉంటుందన్నది పైన Short date sampleలో చూపించబడుతుంటుంది.

కొన్ని సందర్భాల్లో వారం పేరు, నెలపేరు, తేదీ, సంవత్సరం




వంటి పూర్తి వివరాలను తెలియజేయవలసి వస్తుంది. అలాంటప్పుడు ఏ ఫార్మేట్‌ని అనుసరించాలనుకుంటున్నదీ Long date style అనే డ్రాప్‌డౌన్ లిస్ట్ నుండి ఎంపిక చేసుకోవాలి. ప్రస్తుతం సెట్ చేయబడి ఉన్న స్టైల్‌లో ఈరోజు తేదీ శాంపిల్‌గా కన్పిస్తుంటుంది.

## కొత్త స్కానర్, కెమెరాని Add చేయడానికి..

Win Me ఆపరేటింగ్ సిస్టమ్‌లో Control Panelలో Scanners and Cameras అనే అదనపు ఆప్షన్ ఒకటి కన్పిస్తుంటుంది. సహజంగా Umax, Canon వంటి ఏ కంపెనీకి చెందినదైనా స్కానర్‌ని గానీ, డిజిటల్ కెమెరాని గానీ కొనుగోలు చేసినప్పుడు వాటితోపాటు డివైజ్ డ్రైవర్ల సిడి అందించబడుతుంది. అయితే Win Meలో పొందుపరచబడిన ఈ ఆప్షన్ మన వద్ద ఆయా స్కానర్, డిజిటల్ కెమెరా డ్రైవర్లు మిస్ అయినప్పుడు ఉపకరిస్తుంది. ఈ ఆప్షన్ ని క్లిక్ చేసిన వెంటనే ఓ విండో ఓపెన్ అయి అందులో Add Device అనే ఆప్షన్ లభిస్తుంది. దానిని డబుల్‌క్లిక్ చేసిన వెంటనే Scanner and Camera installation wizard పేరిట ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో Next బటన్‌ని క్లిక్‌చేసిన వెంటనే క్రింది చిత్రంలోని విధంగా ఓ వైపు హార్డ్‌వేర్







పరికరాల కంపెనీల పేర్లు, కుడిచేతి వైపు వివిధ స్కానర్లు, డిజిటల్ కెమెరా మోడళ్ల వివరాలతో కూడిన విండో వస్తుంది. అందులో మీవద్ద ఏ స్కానర్/డిజిటల్ కెమెరా ఉందో ఆ మోడల్‌ని ఎంపిక చేసుకుని Next బటన్ క్లిక్ చేయండి. వెంటనే మన సిస్టమ్‌లో లభించే వివిధ పోర్ట్‌ల జాబితా వస్తుంది. మనం కంప్యూటర్‌కి కనెక్ట్ చేసిన స్కానర్/డిజిటల్ కెమెరా ఏ పోర్ట్‌ని వినియోగించుకుంటోందో ఆ port అడ్రస్‌ని ఇక్కడ ఎంపిక చేసుకోవాలి. ఆ తర్వాతి స్క్రీన్‌లో డివైజ్‌కి పేరు ఇచ్చి Next>Finish క్లిక్ చేస్తే సరిపోతుంది.

> విండోస్‌లో వివిధ కంపెనీలకు చెందిన కొన్ని మోడళ్ల డివైజ్‌డ్రైవర్లు మాత్రమే లభిస్తుంటాయి. ఈ జాబితాలో మీ వద్ద ఉన్న మోడల్ యొక్క డ్రైవర్లు లభ్యం అవకపోతే ఇంటర్నెట్‌పై ఆ కంపెనీకి చెందిన వెబ్‌సైట్‌లో తగిన డ్రైవర్లు వెదికి పట్టుకోండి.


## హార్డ్‌వేర్,నెట్‌వర్కింగ్‌లో జాయిన్ అవాలా?

వైవిధ్యభరితమైన సమాచారంతో పాఠకుల విశేష ఆదరణను చూరగొన్న 'కంప్యూటర్ ఎరా' మరో వినూత్న ప్రయత్నానికి నాంది పలుకుతోంది. మొక్కుబడిగా విద్యార్థులకు సబ్జెక్టులు నేర్పుతున్న కంప్యూటర్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్‌లకు ప్రత్యామ్నాయంగా నిజంగా సబ్జెక్ట్‌ని ఆసాంతం నేర్చుకోవాలన్న అభిలాష కలిగిన అన్ని వయసుల వారికీ నేరుగా 'కంప్యూటర్ ఎరా' పత్రికే క్లాస్‌లు నిర్వహించడానికి పూనుకుంది. ప్రస్తుతం ఈ అవకాశం హైదరాబాద్ నగరానికి మాత్రమే పరిమితం!! కంప్యూటర్ హార్డ్‌వేర్/ నెట్‌వర్కింగ్ రంగాలపై విశేష అనుభవం కలిగిన ఫేకల్టీచే పూర్తి ప్రాక్టికల్ ఓరియంటెడ్‌గా పిసి హార్డ్‌వేర్/నెట్‌వర్కింగ్ తరగతులు నిర్వహించబడతాయి. హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్‌కి సంబంధించి వివిధ సంస్థలు అందిస్తున్న కోర్సులు బేసిక్ స్థాయిలోనే ముగుస్తున్న తరుణంలో ఫీల్డ్ లెవల్‌లో ఒక హార్డ్‌వేర్ టెక్నీషియన్, నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్‌గా మీరు ఎదుర్కోబోయే అనేక అంశాలను 'కంప్యూటర్‌ఎరా' క్లాసులలో కూలంకషంగా బోధించడం జరుగుతుంది. సీరియస్‌గా ఇంట్రెస్ట్ ఉండి, జాయిన్ అవాలనుకునే అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం! ఫీజు రూ. 2,500/-. సంప్రదించవలసిన నెంబర్లు:

**9849054379,9848227008**


ప్రస్తుతం ఎక్కువమంది మక్కువ చూపుతున్న Firefox వెబ్‌బ్రౌజర్‌కి సంబంధించిన ఎక్స్‌టెన్షన్లు .api ఎక్స్‌టెన్షన్‌ని కలిగి ఉంటాయి.

## నిర్దిష్టమైన సమయంలో ఒకే పని చేయబడేలా

కొన్ని పనుల్ని మనం మళ్లీ మళ్లీ చేయవలసి వస్తుంది. ఉదా. కు.. హార్డ్‌డిస్క్‌ని డీఫ్రాగ్ చేయడం వంటివి. అలాంటి పనులు ఆటోమేటిక్‌గా వాటంతట అవే జరిగిపోయేలా ఏర్పాటు చేసుకోవడానికి విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని Task Scheduler అనే టూల్ వీలు కల్పిస్తుంది. ప్రతీరోజూ ఉదయం 10 గంటలకు ఆటోమేటిక్‌గా Disk Defragmenter ప్రోగ్రామ్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ చెయ్యబడా




లంటే ఆ మేరకు ఓ కొత్త Taskని క్రియేట్‌చేస్తే సరిపోతుంది. Control Panelలోని Scheduled Tasks అనే ఐకాన్‌ని క్లిక్ చేయడం ద్వారా పై చిత్రంలోని విధంగా ఓ విండో ప్రత్యక్షమవుతుంది. అందులో ఇప్పటికే ఆల్రెడీ క్రియేట్ చేయబడిన tasks కన్పిస్తాయి.

## కొత్త Schedule Taskని క్రియేట్ చేయడం..

ప్రతీరోజూ ఓ నిర్దిష్టమైన సమయానికి ఏదైనా పని చేయబడేలా కొత్త taskని క్రియేట్ చేయడానికి.. Scheduled Tasks డైలాగ్‌బాక్స్‌లో Add Scheduled Task అనే ఆప్షన్‌ని డబుల్‌క్లిక్ చేయండి. ఇప్పుడు స్క్రీన్‌పై మన కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేయబడిన వివిధ ప్రోగ్రాముల జాబితా కన్పిస్తుంది. వాటిలో ఏ ప్రోగ్రామ్‌ని scheduled taskగా రన్ చెయ్యదలుచుకున్నామో ఎంపిక చేసుకోవాలి. Next బటన్ క్లిక్ చేసిన వెంటనే Type a name for this task అనే బాక్స్ మరొకటి వస్తుంది. అదే బాక్స్‌లో క్రింది భాగంలో Perform this task అనే విభాగం క్రింద, daily, weekly వంటి వేర్వేరు ఆప్షన్లు లభిస్తాయి. వాటిలో మనకు కావలసిన ఆప్షన్‌ని ఎంచుకుని Next button క్లిక్ చేసిన తర్వాత క్రింది చిత్రంలోని విధంగా ఆ taskని ఏ టైమ్‌లో, ఏయే తేదీల్లో రన్ చేయాలన్నది కాన్ఫిగర్ చేయవలసి ఉంటుంది. Start time అనే ప్రదేశంలో ఆ task ఏ సమయంలో ప్రారంభించబడాలన్నది సెట్ చేయాలి, అలాగే ఇంతకు ముందు డైలాగ్‌బాక్స్‌లో Weekly అనే ఆప్షన్‌ని ఎంచుకున్నప్పుడు ఇక్కడ వివిధ weeks పేర్లు కన్పిస్తాయి. మొత్తం weekలోని ఏయే వారాల్లో ఆ task రన్ చేయబడాలో టిక్ చేసి, Next బటన్ క్లిక్ చేయండి. ఇప్పుడు మనం కాన్ఫిగర్ చేసిన taskకి సంబంధించిన అదనంగా మరికొన్ని ప్రాపర్టీలను సెట్ చెయ్యదలుచుకున్నట్లయితే Open advanced properties for this task when I click Finish అనే బటన్‌ని టిక్‌చేసి Finish బటన్ క్లిక్ చేయండి. వెంటనే పై చిత్రంలో విధంగా డైలాగ్‌బాక్స్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది. ఇందులో Task, Schedule, Settings అనే మూడు విభాగాలు కన్పిస్తుంటాయి.










## Schedule Task అదనపు ఆప్షన్లు

ఇంతకుముందు మనం క్రియేట్ చేసిన task యొక్క అడ్వాన్స్‌డ్ ప్రాపర్టీలలో Task అనే విభాగంలో.. Run అనే బాక్స్ వద్ద ఆ టాస్క్ ద్వారా రన్ అవవలసిన ప్రోగ్రామ్ యొక్క పాత్ సెట్‌చేయబడి ఉంటుంది. అవసరం అయితే ఆ పాత్‌ని మార్చుకోవచ్చు. Comments అనే బాక్స్‌లో ఆ task గురించి ఏమైనా క్లుప్తంగా వివరణ పొందుపరచదలుచుకుంటే ఆ వివరణను టైప్ చేయవలసి ఉంటుంది. Task విభాగంలో క్రింద భాగంలో Enabled అనే ఆప్షన్‌ని టిక్ చేసినట్లయితే.. ప్రస్తుతం మనం ఏ టాస్క్ యొక్క ప్రాపర్టీలనైతే చూస్తున్నామో ఆ taskని ఎనేబుల్ చేసినట్లు లెక్క! ఒకవేళ ఈ ఆప్షన్‌ని వద్ద టిక్ తొలగిస్తే దానిని డిసేబుల్ చేసినట్లవుతుంది. మరింత సమాచారంతో మళ్లీ కలుద్దాం.

## రాజకీయాల్లోకి.. Google Earth

ప్రపంచం మారుమూలల్లోని భౌగోళిక స్వరూపాన్ని సైతం కళ్లకుకట్టినట్లు చూపించే Google Earth మన రాష్ట్రంలో పెను సంచలనాన్నే సృష్టిస్తోంది. ఇటీవల రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన ఔటర్‌రింగ్ రోడ్డు అవతకవకలు, గురుకుల భూములు వంటి వివిధ అంశాల్లో పాఠకులకు అవగాహన కల్పించే నిమిత్తం ఓ ప్రముఖ దిన పత్రిక Google Earth ద్వారా తీసిన ఉపగ్రహ చిత్రాలను ప్రధాన పేజీల్లో ప్రచురించడం రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపింది. దీనితో అప్పటివరకూ Google Earth గురించి తెలియని వారికి సైతం దాని శక్తి ఏమిటో ఇట్టే తెలిసిపోయింది. రాజకీయాలు మారొచ్చేమో కానీ ఉపగ్రహ చిత్రాలు మారవుకదా!



badtrans.b అనే వైరస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని కీలకమైన ఫైల్ అయిన Kernel32.exe అనే ఫైల్‌కి ఇన్‌ఫెక్ట్ అవుతుంది.

# పిసి ట్రబుల్‌షూటింగ్

పలువురు పిసి యూజర్లకి తరచుగా ఎదురయ్యే ఇబ్బందులకు పరిష్కార మార్గాలు తెలుసుకుందామా?

## అర్థంపర్థం లేని ఎర్రర్ మెసేజ్‌కి కారణమిది..

Internet Explorer ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేస్తున్నప్పుడు '16 bit MS-DOS Subsystem. C:\WINDOWS\4164341.EXE. The NTVDM CPU has encountered an illegal instruction. CS:053fIP: 01afOP:63 6f 6e 74 65 Choose 'Close' to terminate the application. 2YYUR2YYUBICUR2YY4ME' మాదిరి ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. Netbus అనే ట్రోజాన్‌గానీ, P04n అనే డయలర్ ప్రోగ్రామ్ కానీ మన సిస్టమ్‌కి ఇన్‌ఫెక్ట్ అయినప్పుడు ఇలాంటి ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. ఎర్రర్ మెసేజ్‌లోని చివరి లైన్ ఓసారి




పరీక్షించి చూడండి.. 2YYUR.. అనే లైన్‌ని సరిగ్గా అర్థం చేసుకుంటే 'too wise you are, too wise you be, I see you are too wise for me' అనే అర్థం ధ్వనిస్తుంది. మామూలు సిస్టమ్ ఎర్రర్ మెసేజ్‌లలో ఇలాంటి అర్థంపర్థంలేని వ్యాఖ్యలు ఉండనే ఉండవు. McAfee తాజా వెర్షన్‌తో ఈ వైరస్ తొలగించబడుతోంది.

## HKCMD మాడ్యూల్ వల్ల వచ్చే సమస్య..

WinXP సిస్టమ్‌లో SP2 ఇన్‌స్టాల్ చేసిన తర్వాత పిసిని బూట్ చేసేటప్పుడు ఒక్కోసారి HKCMD module has encountered a problem and needs to close' అనే ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. ఇంటెల్ 810, 815 చిప్‌సెట్‌లకు చెందిన డిస్‌ప్లేకార్డ్ డ్రైవర్లకి సంబంధించిన Hotkey Command Moduleకి ప్రాతినిధ్యం వహించే ఫైలే Hkcmd.exe అనేది. గ్రాఫిక్‌కార్డ్‌కి సంబంధించిన వివిధ ఫంక్షన్లని నిర్వర్తించడానికి HotKeyలను కేటాయించుకోవడానికి ఈ ప్రోగ్రామ్ ఉపకరిస్తుంటుంది. అయితే Win XP SP2తో ఇది కంపాటబుల్ అవలేకపోవడం వల్ల ఇలా ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. అలాంటప్పుడు మైక్రోసాఫ్ట్ వెబ్‌సైట్‌లో Intel Graphics Controllerలకు సంబంధించిన అప్‌డేట్లలో తాజా గ్రాఫిక్‌కార్డ్ అప్‌డేట్‌ని ఇన్‌స్టాల్ చేస్తే సమస్య పరిష్కరించబడుతుంది.




కొన్ని స్పైవేర్ ప్రోగ్రాములు కూడా ఈ Hkcmd.exe ప్రోగ్రామ్‌ని ఆసరాగా చేసుకుని మన సిస్టమ్‌లో సీక్రెట్‌గా పనిచేస్తుంటాయి. ఏంటీస్పైవేర్ ప్రోగ్రాములతో సిస్టమ్‌ని స్కాన్‌చేసి వాటివల్ల సమస్య వస్తుందేమో గుర్తించి ఆ స్పైవేర్‌లను తీసేస్తే సరిపోతుంది.

## Addons లేకుండా IE 7 ట్రబుల్‌షూటింగ్

Internet Explorer 7 ప్రోగ్రామ్‌లో బ్రౌజర్ యొక్క పనితీరుని మెరుగుపరిచే విధంగా పలు addonsలను జతచేసుకునే సదుపాయం లభిస్తోంది. IE చీటికీమాటికీ క్రాష్ అవుతున్న సందర్భాల్లో దానిని పరిష్కరించడానికి ఒక్కోసారి addonsని ప్రక్కనబెట్టి కేవలం IE ప్రోగ్రామ్‌ని మాత్రమే లోడ్ చెయ్యవలసి ఉంటుంది. మనం విండోస్‌ని Safe మోడ్‌లో ఎలా బూట్ చేస్తామో అలాగన్నమాట. ఇలా Addons లేకుండా లోడ్ చెయ్యాలంటే Accessories/System Tools/Internet Explorer (No Add-ons) అనే ఆప్షన్‌ని ఎంచుకోవాలి. మరో




మార్గమూ ఉంది. Start>Run కమాండ్‌బాక్స్‌లో "C:\Program Files\Internet Explorer\iexplore.exe" -extoff /OK కమాండ్ వాడండి.

## కొత్త బ్రౌజర్‌తో కొన్ని సైట్లు ఓపెన్ కావట్లేదా?

Microsoft సంస్థ తాజాగా విడుదల చేసిన IE7 బ్రౌజర్ ద్వారా




## Office 2007లో డీఫాల్ట్‌గా PDF సపోర్ట్

Word, Excel, Powerpoint, Access వంటి వివిధ మైక్రోసాఫ్ట్ ఆఫీస్ అప్లికేషన్ల ద్వారా రూపొందించిన డాక్యుమెంట్లని PDF ఫైళ్లగా కన్వర్ట్ చేసుకోవడానికి ప్రస్తుతం మన సిస్టమ్‌లో Adobe Acrobat (Acrobat Reader కాదు) అనే సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చేయబడి ఉండాలి. అప్పుడు మాత్రమే Convert to Adobe PDF అనే అదనపు ఆప్షన్ ఒకటి ఆయా ఆఫీస్ అప్లికేషన్లలో లభిస్తుంది. ఆఫీస్ యూజర్లు PDF ఫైళ్లని క్రియేట్ చేసుకోవడానికి ఇలా థర్డ్ పార్టీ సాఫ్ట్‌వేర్లపై ఆధారపడవలసిన అవసరం ఇకలేదు. తాజాగా విడుదల కాబోతున్న Microsoft Office 2007 వెర్షన్ కోసం ఓ ప్రత్యేకమైన addon లభిస్తోంది. http://www.microsoft.com/downloads/details.aspx?FamilyID=f1fc413c-6d89-4f15-991b-63b07ba5f2e5&DisplayLang=en అనే వెబ్‌సైట్‌లో లభించే Save As PDF అనే ఈ addonని మన సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత Word, Excel వంటి వివిధ ఆఫీస్ అప్లికేషన్లలో మనం రూపొందించుకున్న డాక్యుమెంట్లని PDF ఫైళ్లగా కన్వర్ట్ చేసుకోవడానికి Export As PDF అనే ఆప్షన్ లభిస్తుంది, ఆ PDF ఫైళ్లని ఆఫీస్ అప్లికేషన్ నుండే మెయిల్ మెసేజ్ రూపంలో పంపుకోవచ్చు.

Firefox 2.0 వెర్షన్‌లో ప్రతి టాబ్‌కి సంబంధించిన Close బటన్ ఆ టాబ్ మీదే పొందుపరచబడి సులువుగా ఉంటోంది.

నెట్ బ్రౌజ్ చేసేటప్పుడు కొన్ని వెబ్‌సైట్లు ఓపెన్ అవకుండా ఇబ్బంది పెడుతుంటాయి. అలాంటప్పుడు ఓ పరిష్కారముంది. http://go.microsoft.com/fwlink/?LinkID=70356 అనే సైట్ నుండి User Agenet String Utility అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని మీ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని రన్ చేస్తే Report URL to Microsoft, Just change my settings అనే రెండు ఆప్షన్లు వస్తాయి. రెండవ ఆప్షన్‌ని ఎంచుకోవడం ద్వారా తాత్కాలికంగా మీ బ్రౌజర్ IE 6 వెర్షన్‌గా పరిగణించబడి ఆ సైట్ ఓపెన్ అవుతుంది.

## సర్వీస్‌ప్యాక్ తర్వాత బూటింగ్ నిలిచిపోతే..

WinXPలో SP2, SP3లను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత రీస్టార్ట్ చేసేటప్పుడు బూట్ అవకుండా నిలిచిపోతే Safe Modeలో బూట్‌చేయడానికి ప్రయత్నించండి. 'సేఫ్‌మోడ్'లోకి కూడా వెళ్లలేకపోతే XP Set up సిడితో సిస్టమ్‌ని బూట్‌చేసి R బటన్‌ని ప్రెస్ చేయడం ద్వారా Recovery Console ఎంచుకుని.. ఆపరేటింగ్ సిస్టమ్‌ని సెలెక్ట్‌చేసు




కుని అడ్మినిస్ట్రేటర్ పాస్‌వర్డ్‌తో లోపలికి ప్రవేశించండి. ఇప్పుడు C:\Windows\<ServicePackUninstall>\spuninstl అనే ఫోల్డర్‌లోకి వెళ్లి *batch spuninst.bat* అనే కమాండ్‌ని టైప్‌చేసి Enter బటన్ ప్రెస్ చేయండి. చివరిగా సిస్టమ్‌ని రీస్టార్ట్‌చేసి సేఫ్‌మోడ్‌లో (ఇప్పుడు తప్పకుండా బూట్ అవుతుంది) బూట్‌చేసి Add/Remove Programsకి వెళ్లి ప్రాబ్లెమ్ ఇచ్చిన సర్వీస్‌ప్యాక్‌ని uninstall చేసేయండి.

## ప్లేయింగ్‌లో కొడెక్ ప్రాబ్లెమ్స్ వస్తున్నాయా?

వీడియోని అత్యంత నాణ్యవంతంగా చూపించే DivX, xViD వంటి అధునాతనమైన ఫార్మేట్లతోపాటు తక్కువ సైజ్‌లో ఎక్కువ వీడియోని పట్టించే RM, MOV వంటి ఫార్మేట్లు అనేకం ప్రస్తుతం




వినియోగంలో ఉన్నాయి. ఆయా ఫార్మేట్ల codecలు మన సిస్టమ్‌లో లేకపోతే వివిధ మీడియాప్లేయర్లు ఎర్రర్ మెసేజ్‌లు చూపిస్తుంటాయి. ఈ నేపథ్యంలో మీ వద్ద లభ్యం కాని codecలను నెట్‌పై www.free-codecs.com, www.k-litecodecpack.com వంటి వెబ్‌సైట్ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే అంతవరకూ ప్లే అవని వీడియో ఫైళ్లు కూడా నిరభ్యంతరంగా ప్లే అవుతాయి.

## irprops.cpl ఎర్రర్ మెసేజ్ కన్పిస్తుంటే..

XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని బూట్ చేసే సమయంలో స్క్రీన్‌పై RUNDLL Error loading irprops.cpl అనే ఎర్రర్ మెసేజ్ కన్పిస్తోందా.. అయితే మీ సిస్టమ్‌లో Bluetooth Authentication Agent ప్రోగ్రామ్‌కి సంబంధించిన ఏదైనా DLL ఫైల్ కరప్ట్ అయినట్లు భావించాలి, లేదా ఆ ఏజెంట్ ప్రోగ్రామ్ uninstall చేయబడి ఉండి కూడా దానికి సంబంధించిన ఏవైనా ఎంట్రీలు విండోస్ రిజిస్ట్రీలో ఇంకా మిగిలి ఉన్నట్లయితే ఇలాంటి మెసేజ్ వస్తుంది. Start>Run కమాండ్‌బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\Run అనే విభాగంలో కుడిచేతి వైపున కన్పించే BluetoothAuthenticationAgent అనే అంశాన్ని డిలీట్ చేసి సిస్టమ్‌ని రీస్టార్ట్ చేయండి, ప్రాబ్లెమ్ సాల్వ్ అయిపోతుంది.

## Delayed Write Failedఎందుకు వస్తుందంటే

ఫైళ్లని సేవ్ చేసేటప్పుడు ఒక్కోసారి క్రింది చిత్రంలో విధంగా ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. BIOSలో Enable Write Caching




On the Disk అనే ఆప్షన్‌ని ఎనేబుల్ చేసినా, మీవద్ద ఉన్న UDMA హార్డ్‌డిస్క్‌కి 80-wire, 40-pin కేబుల్‌ని కనెక్ట్ చెయ్యడానికి బదులు 40-wire కేబుల్‌ని కనెక్ట్ చేసి వాడుతున్నా ఈ సమస్య ఉత్పన్నం అవుతుంది. 80-wire IDE కేబుల్‌ని కొని హార్డ్‌డిస్క్‌ని దానికి కనెక్ట్ చేయండి. అప్పటికీ సాల్వ్ అవకపోతే BIOSలో Enable Write Caching ఆప్షన్‌ని డిసేబుల్ చేయండి.

## 'పిసి పవర్'లో భాగస్వాములు కావాలంటే..

ఓ ఉన్నత ఆశయంతో 'కంప్యూటర్‌ఎరా' ప్రారంభించిన 'పిసి పవర్' ఉద్యమానికి అనునిత్యం తమ వివరాలు పంపిస్తున్న పాఠకులందరికీ ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌ని కంప్యూటర్ లిటరసీ స్టేట్‌గా తీర్చిదిద్దడంలో 'కంప్యూటర్‌ఎరా' తన వంతు త్రికరణశుద్ధిగా కృషి చేయడానికి నిశ్చయించుకుంది. రాష్ట్రంలోని కంప్యూటర్ యూజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు, జరుగుతున్న మోసాలు, ఐటి రంగంలో ఉన్న విద్యార్థుల భవితవ్యం తదితర పలు అంశాలపై విభిన్న మార్గాల్లో ఉద్యమించబోతున్నాం. మీరూ, మేమూ, మనమందరం కలిసి ఈ లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో మీ వంతు సహాయసహకారాలు చాలా కీలకమైనవి. ఈ నేపథ్యంలో కంప్యూటర్ రంగంపై ఆసక్తి ఉన్న ప్రతీ వ్యక్తీ తమ పేరు, చిరునామా, ఇ-మెయిల్, ఫోన్ నెంబర్లని క్రింది చిరునామాకు ఒక చిన్న పోస్ట్‌కార్డ్‌పై రాసి పంపించండి. మరింత మెరుగ్గా మీకు అందుబాటులోకి రావడానికీ, సేవలు అందించడానికీ, ఎప్పటికప్పుడు పాఠకులతో అభిప్రాయాలు పంచుకోవడానికీ మీరు పంపించే వివరాలు సహాయపడతాయి:

**'PC POWER', 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyderabad.**

ప్రింటర్ స్పూలర్ సెట్టింగులు కరప్ట్ అయినప్పుడు ప్రింట్ చేసే డాక్యుమెంట్లలో junk క్యారెక్టర్లు చోటుచేసుకుంటుంటాయి.

# పదాలు చెప్పే కథలు

**RAM Cache:** Random Access Memory Cache అనే పదానికి సంక్షిప్తరూపమిది. RAM మాడ్యూళ్లలో సమాచారాన్ని భద్రపరచడానికి, ఆల్రెడీ భద్రపరిచిన సమాచారాన్ని తిరిగి పొందడానికి కంప్యూటర్ ఓ తాత్కాలికమైన స్టోరేజ్ ప్రదేశాన్ని వినియోగించుకుంటుంది. దీన్నే RAM Cache అని వ్యవహరిస్తుంటారు. తరచుగా మనం యాక్సెస్ చేసే సమాచారం ఇక్కడ స్టోర్ చేయబడుతుంటుంది.

**RAM Card:** Random Access Memory Cardని ఇలా పిలుస్తారు. RAM మెమరీ కలిగి ఉండడంతోపాటు వివిధ మెమరీ అడ్రస్‌లను డీకోడ్ చెయ్యడానికి ఉపకరించే లాజిక్ కూడా ఈ తరహా కార్డులలో పొందుపరచబడి ఉంటుంది.

**RAM Compression:** పరిమిత మొత్తంలో మాత్రమే RAMలో మెమరీ లభిస్తున్నప్పుడు.. అందులో భద్రపరచబడే సమాచారాన్ని కంప్రెస్ చేయడం ద్వారా వీలైనంత ఎక్కువ RAM ఫ్రీస్పేస్ లభించే టట్లు చేయవచ్చు. దీనివల్ల సిస్టమ్ హార్డ్‌డిస్క్‌పై ఉండే వర్చ్యువల్ మెమరీపై ఆధారపడవలసి అవసరం తగ్గుతుంది. ఇలా మెమరీలోని డేటాని కంప్రెస్ చేసే టెక్నాలజీనే RAM Compression అంటారు. అయితే ప్రస్తుతం RAM ధరలు తక్కువగా ఉండడంతో దాదాపు ప్రతీ పిసిలోనూ 256MB, 512MB వంటి ఎక్కువ స్టోరేజ్ కెపాసిటీ కలిగిన మెమరీ మాడ్యూళ్లని అమర్చుకుంటున్నారు. ఈ నేపధ్యంలో RAMలోని డేటా కంప్రెస్ చేయబడవలసిన అవసరం లేదు.

**RAMDAC:** VGA, SVGA డిస్‌ప్లే కార్డులలో పొందుపరచబడి ఉండే ఓ రకమైన చిప్ ఇది. కంప్యూటర్ ప్రాసెసర్ ఉత్పత్తి చేసిన డిజిటల్ ఫార్మేట్‌లో ఉన్న పిక్సెల్ యొక్క విలువను కంప్యూటర్ మోనిటర్ అర్థం చేసుకోగలిగే అనలాగ్ ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేస్తుంది ఈ చిప్. RAMDAC చిప్ అన్ని డిస్‌ప్లేకార్డులలో ఉంటుంది.

**RAM Disk:** మన కంప్యూటర్‌లో C,D,E వంటి వివిధ హార్డ్‌డ్రైవ్‌లు ఉంటాయి కదా.. వాటిలోని సమాచారం RAMలో స్టోర్ చేయబడి ఉన్న సమాచారం కన్నా స్లోగా ఉంటుంది. ఈ నేపధ్యంలో ముఖ్యమైన సమాచారం వేగంగా యాక్సెస్ అయ్యేలా వివిధ డిస్క్‌లలోని డేటాని RAMలోకి తాత్కాలికంగా పొందుపరుస్తుంటారు. ఇలాంటి ఏర్పాటునే RAM Disk అంటారు. ఎంత సమాచారాన్నయితే మనం RAM Diskలో పొందుపరుస్తామో ఆ మేరకు RAMలో ఖాళీస్థలం తగ్గిపోతుంది. అలాగే అనుకోకుండా కరెంట్ పోతే అప్పటివరకూ RAM Diskలో స్టోర్ చేయబడి ఉన్న సమాచారం తుడిచిపెట్టుకుపోతుంది, కాబట్టి డేటా జాగ్రత్తగా చూసుకోండి.

**Random:** అనూహ్యంగా చోటుచేసుకునే సంఘటనలని random అంటారు. ఉదా.కు.. 1, 2.. 10 వరకూ పది ఫైళ్లు ఉన్నాయనుకుందాం, అందులో మొదటి ఫైల్ తర్వాత రెండవ ఫైల్ ప్లే చేయబడుతుంటే అది మనం ఊహించినట్లే జరిగినట్లు! అలాకాకుండా 1 తర్వాత 8వ ఫైల్, ఆ తర్వాత 5వ ఫైల్ ఇలా అర్థం పర్థంలేని క్రమంలో ప్లే అవుతున్నప్పుడు randomగా ప్లే చెయ్యబడుతున్నాయని వ్యవహరిస్తుంటారు. WinAmp వంటి ప్రోగ్రాముల ప్లేలిస్ట్‌లోని పాటలను ఏ క్రమంలో ప్లే చెయ్యాలన్నది సెట్ చేసేటప్పుడు ఈ ఆప్షన్ మనకు ఆ ప్లేయింగ్ సెట్టింగుల్లో లభిస్తుంటుంది.

**Random Access:** హార్డ్‌డిస్క్‌లో మనం ఏదైనా ఫైల్‌ని ఓపెన్ చేయమని కంప్యూటర్‌ని ఆదేశించినప్పుడు.. మొదటి ఫైల్ నుండి మొదలుపెట్టుకుని మనం కోరిన ఫైల్ కోసం వెదుక్కుంటూ పోకుండా నేరుగా మనకు కావలసిన ఫైల్ ఎక్కడ ఉందో ఆ ప్రదేశానికి చేరుకునే ప్రక్రియని random access అని అంటారు. సహజంగా RAM, ROM వంటి మెమరీ మాధ్యమాలు ఇలాంటి Random accessing ప్రక్రియని సపోర్ట్ చేస్తుంటాయి.

**Random Noise:** టైమ్, amplitudeలతో ఏమాత్రం సంబంధం లేకుండా.. అర్థం పర్థం లేని అనేక ఫ్రీక్వెన్సీలు చోటుచేసుకునే సిగ్నల్‌ని random noise అని వ్యవహరిస్తారు.

**Random number generation:** ఒక క్రమపద్ధతిలో కాకుండా ఒక దానికొకటి పొంతన లేకుండా విభిన్నంగా సంఖ్యలను ఉత్పత్తి చేయడానికి random number generation అంటారు. ఎవరూ అంచనా వేయలేని విధంగా పాస్‌వర్డ్‌లను తయారు చెయ్యడానికి ఈ తరహా రాండమ్ నెంబర్ జనరేషన్ ప్రోగ్రాముల్ని వాడుతుంటారు.

**Range:** మైక్రోసాఫ్ట్ Excel ప్రోగ్రామ్‌లో ఒకే విధమైన లక్షణాలను ఆపాదించడానికి స్ప్రెడ్‌షీట్‌లోని వివిధ cellsని ఒకేసారి ఎంపిక చేస్తుంటారు. ఇలా ఒకేసారి సెలెక్ట్ చేయబడే వివిధ cells సముదాయాన్ని range అని వ్యవహరిస్తారు. Rangeలో భాగంగా ఉండే ప్రతీ cell కామన్ బోర్డర్‌ని కలిగి ఉండాలి. వేర్వేరు ప్రదేశాల్లో ఎంచుకోబడిన cellsని రేంజ్‌గా పిలవడానికి ఆస్కారం లేదు.

**Range Check:** ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ల ద్వారా ప్రోగ్రాములను రాసేటప్పుడు ఒక విలువ అటు గరిష్ట, ఇటు కనిష్ట హద్దులకు లోబడి ఉందా లేదా అన్నది తనిఖీ చెయ్యడాన్ని range check అనే పేరుతో పిలుస్తారు. ఉదా.కు.. యూజర్ 1 నుండి 255 మధ్య మాత్రమే ఏదైనా విలువను ఇచ్చేలా ఏర్పాటు చేయాలంటే యూజర్ ఇచ్చిన ఇన్‌పుట్‌ని స్వీకరించి అది 1, 255ల మధ్య ఉందో లేదో రేంజ్ చెకింగ్ జరుపబడవలసిందే కదా!

**RARP:** Reverse Address Resolution Protocol అనే పదానికి సంక్షిప్తరూపమిది. ఇది ఓ TCP/IP కోవకు చెందిన ప్రొటోకాల్.

## వీడియో ఎందుకు ప్లే అవడం లేదు..

మీరు ఇంటర్నెట్ నుండి ఓ వీడియో ఫైల్‌ని డౌన్‌లోడ్ చేసుకున్నారు, లేదా మీ ఫ్రెండ్ మెయిల్ అటాచ్‌మెంట్‌గా ఓ క్లిప్‌ని పంపించాడనుకుందాం. అయితే ఆ వీడియో ఫైల్‌ని మీ వద్ద ఉన్న Windows Media Player ఓపెన్ చేయలేకపోతోందా? అయితే ఓసారి VLC Player అనే సాఫ్ట్‌వేర్ ద్వారా ఓపెన్‌చేయడానికి ప్రయత్నించండి. ఆ ప్లేయర్‌లో కూడా ప్లే అవకపోయినట్లయితే.. ఆ వీడియో క్లిప్‌ని ప్లే చెయ్యగలిగే వీడియో codec మీ ఆపరేటింగ్ సిస్టమ్‌లో లేనట్లు లెక్క! ఒక్కోసారి codec లేదు డౌన్‌లోడ్ చేయమంటారా' అని మీడియాప్లేయర్ మెసేజ్ చూపించి కూడా డౌన్‌లోడ్ చేయమని కోరినప్పుడు నెట్‌లో సరైన codec లభించలేదని నిరుత్సాహపరుస్తుంది. ఇలాంటి ఇబ్బందులను అధిగమించడానికి Video Inspector అనే ఓ చిన్న సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకోండి. ఈ ప్రోగ్రామ్ మనం ప్లే చెయ్యడానికి ఉపక్రమించే వీడియో క్లిప్‌ని విశ్లేషించి అది ఏ codecతో ఎన్‌కోడ్ చేయబడిందో గుర్తించి, ఆ codec మన సిస్టమ్‌లో ఉందో లేదో తెలియచేస్తుంది. మన కోరిక మేరకు ఇంటర్నెట్ నుండి అవసరం అయిన కొడెక్‌ని డౌన్‌లోడ్ చేసి వీడియోని ప్లే చేస్తుంది కూడా!

విండోస్‌లోకి ఫాంట్లని ఇన్‌స్టాల్ చేయాలంటే ControlPanel>Fonts ఫోల్డర్ ద్వారా ఇన్‌స్టాల్ చేయడమే సరైన మార్గం!

# రీడర్స్ టాలెంట్ టెస్ట్

**డిసెంబర్-2006**

కంప్యూటర్ రంగంలోని వివిధ అంశాలపై ప్రియపాఠకులకు ఏ స్థాయిలో అవగాహన ఉందో అంచనా వెయ్యాలన్న ఉద్దేశ్యంతో 'కంప్యూటర్ ఎరా' నిర్వహిస్తున్న ఈ శీర్షికకు పాఠకులు విశేషంగా స్పందిస్తున్నందుకు ధన్యవాదాలు. ఈ టెస్ట్‌కి ఆన్సర్స్ పంపించడం చాలా సులభం. ఇందులో అడగబడే అన్ని ప్రశ్నలకూ సరైన సమాధానాలు రాసిన ఇద్దరు పాఠకులకు 1 సంవత్సరం పాటు 'కంప్యూటర్ఎరా' పత్రికను ఉచితంగా అందించాలని నిర్ణయించాం. ఒకవేళ ఇద్దరికన్నా ఎక్కువమంది పాఠకులు సరైన సమాధానాలు రాసిన పక్షంలో లక్కీడ్రా ద్వారా ఇద్దరు వ్యక్తులను ఎంపికచేసి ఈ బహుమతిని అందించడం జరుగుతుంది. సో.. వెంటనే పెన్నూ,పేపర్ పట్టుకుని సమాధానాలు రాయడానికి ఉపక్రమించండి.

1. కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే మన వద్ద ఉన్న ఫైళ్లని, ఫొటోలను ప్రపంచంలో మారుమూల ప్రాంతాల్లోని వ్యక్తులతో కూడా షేర్ చేసుకోవచ్చు. నిన్న P2P ఫైల్ షేరింగ్, పిక్చర్ షేరింగ్‌లు సంచలనం సృష్టిస్తే ప్రస్తుతం ఏకంగా వీడియో క్లిప్‌ల షేరింగ్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల Google కొనబోతోందని వార్తలు వచ్చిన వీడియో షేరింగ్ సైట్ ఏది?

2. MP3, WMA, Ogg వంటి వివిధ ఆడియో ఫార్మెట్ల మాదిరిగానే AAC అనే ఓ ప్రముఖ ఆడియో ఫార్మెట్ కూడా వాడుకలో ఉంది. ఏపిల్ సంస్థ రూపొందించే iTunes, iPod డివైజ్‌లు ఈ ఫార్మెట్‌ని ఎక్కువగా సపోర్ట్ చేస్తాయి. దీని పూర్తి పేరేమిటి?

3. సాధారణంగా మన సిస్టమ్‌లోని డిస్‌ప్లే కార్డ్ ద్వారా ఉత్పత్తి చేయబడిన దృశ్యాలు పిసి మోనిటర్ ప్రదర్శించగలిగే అనలాగ్ ఫార్మెట్‌లోకి కన్వర్ట్ చేయబడిన తర్వాత మోనిటర్‌కి ప్రసారం అవుతాయి. అయితే ఇటీవల బాగా వాడుకలోకి వస్తున్న TFT మోనిటర్లు, డిస్‌ప్లే కార్డ్‌లు డిజిటల్ కనెక్షన్లని కలిగి ఉంటున్నాయి. ఈ డిజిటల్ కనెక్షన్లని ఏ పేరుతో పిలుస్తారో తెలుసా?

4. కంపెనీల డాక్యుమెంట్ల మీద, చెక్‌బుక్‌లోని చెక్కుల మీద ఆయా సంస్థల లోగోలు బ్యాక్‌గ్రౌండ్‌లో అస్పష్టంగా కన్పించేలా పొందుపరచబడి ఉంటాయి. MS Wordలో మనం డిజైన్ చేసే ఏ డాక్యుమెంట్‌లో అయినా ఇలా ఏదైనా ఇమేజ్ బ్యాక్‌గ్రౌండ్‌లో ప్రదర్శించబడేలా సెట్ చేయవచ్చు. ఇలా బ్యాక్‌గ్రౌండ్‌లో లోగోల వంటి బొమ్మలని పొందుపరచడాన్ని ఏమని పిలుస్తారు?

5. ఛాట్‌రూముల్లోనూ, వివిధ ఆన్‌లైన్ ఫోరమ్‌లలోనూ రిజిస్టర్ చేసుకున్న యూజర్లు మాత్రమే ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ఎక్కువగా ఆయా ఫోరమ్‌లలో గడిపే యూజర్లు తమ ఉనికిని ప్రత్యేకంగా చాటుకోవడం కోసం తమ User IDకి జతగా తమ ఫొటోని గానీ, ఏదో ఒక రెడీమేడ్ రూపాన్ని ఎంచుకుంటుంటారు. ఇలా ఒక యూజర్‌నేమ్‌కి ప్రత్యేకతని ఆపాదించి పెట్టే అటువంటి చిన్న చిన్న ఫొటోలకూ ఓ పేరుంది. అదేమిటి?

6. news.com వంటి అనేక పాపులర్ వెబ్‌సైట్లు తాజా వార్తలని చదవడానికి యూజర్లు ప్రత్యేకంగా తమ సైట్లని విజిట్ చేయవలసిన పనిలేకుండా యూజర్ల కంప్యూటర్ స్క్రీన్ మీదే ఆటోమేటిక్‌గా ముఖ్యాంశాలు పోస్ట్ చెయ్యబడేలా RSS ఫీడ్‌లను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో RSS అనే పదానికి పూర్తి రూపమేమిటో తెలుసా?

7. Google అడుగుపెట్టని రంగమంటూ, అందించని సర్వీస్ అంటూ ఏదీ లేదని చెప్పవచ్చు. సరికొత్త ఐడియాలను ఆచరణలో పెట్టే Google వివిధ రంగాల గురించి మనం అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పే ఓ సర్వీస్‌ని కూడా అందిస్తోంది. ఆ సర్వీస్ ఏమిటి?

8. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో kernel అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నట్లే linux ఆపరేటింగ్ సిస్టమ్‌లోనూ కెర్నల్‌తో పోల్చదగిన ఓ ముఖ్యమైన కోడ్ ఉంటుంది. దానిని ఏమంటారు?

9. టివి ట్యూనర్‌కార్డ్, LAN కార్డ్ వంటివి సిస్టమ్‌లో అమర్చుకోవడానికి PCI స్లాట్లు పొందుపరచబడి ఉంటాయి కదా. ప్రస్తుతం PCI స్లాట్లకు బదులుగా అదే కోవకు చెందిన మరింత వేగవంతమైన మరోరకం స్లాట్లు ప్రాచుర్యం చెందాయి. వాటి పేరేమిటి?

10. విండోస్, లినక్స్ వంటి వేర్వేరు ప్లాట్‌ఫారంలపై పనిచేసే విధంగా కొన్ని అప్లికేషన్ ప్రోగ్రాములు సాఫ్ట్‌వేర్ డెవలపర్ల చేత డెవలప్ చేయబడుతుంటాయి. అటువంటి అప్లికేషన్లని ఏమంటారు?

11. My Computerలో ఏదైనా ఫైల్‌పై రైట్‌క్లిక్ చేస్తే కొన్ని ఆప్షన్లు ప్రత్యక్షమవుతాయి.. అలాంటి కాంటెక్స్ట్ మెనూలో కొత్త ఆప్షన్లని చేర్చడానికి ఉపయోగించే ప్రోగ్రాముల్ని ఏ పేరుతో పిలుస్తారు?

12. ఫింగర్‌ప్రింట్‌లకు బదులుగా యూజర్ యొక్క కంటి లక్షణాలు, స్పర్శ.. వంటి అనేక భౌతికమైన అంశాల్ని పరిగణనలోకి తీసుకునే ఐడెంటిఫికేషన్ టెక్నాలజీని ఇటీవల వివిధ రంగాల్లో అమలుపరుస్తున్నారు. ఈ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీ ఏది?

13. భారీ మొత్తంలో సమాచారాన్ని స్టోర్ చెయ్యడానికి Blue Ray అనే టెక్నాలజీ ఉపయోగపడుతుంది. హార్డ్‌డిస్క్‌లు, సిడిరామ్, డివిడిల వంటి ఏ స్టోరేజ్ మాధ్యమాల కోసం ఈ స్టోరేజ్ టెక్నాలజీని అభివృద్ధి చేసి పరిశీలిస్తున్నారో మీకు తెలుసా?

14. మోడెమ్‌కి ప్రత్యామ్నాయంగా ఒకటి కంటే ఎక్కువ పిసిలను ఇంటర్నెట్‌కి కనెక్ట్ చెయ్యడానికి ఉపయోగించబడే పరికరం ఏమిటి?

15. Premeire అనేది ఏ తరహా ఎడిటింగ్ ప్రోగ్రామ్?

## నవంబర్-2006 సరైన సమాధానాలు

1. EXPLORER.EXE 2. Internet Connection Sharing 3. Spoofing 4. FAT32 5. Plug-ins 6. Services.msc 7. Google Earth 8. పెయిరింగ్ 9. Shared Memory 10. Windows Media Player 11 11. Ports 12. Plug-n-Play Devices 13. పేమెంట్ గేట్‌వేలు 14. వెబ్ మెయిల్ చెకింగ్ 15. Firewire. కంప్యూటర్ ఎరా నిర్వహిస్తున్న ఈ రీడర్స్ టాలెంట్ టెస్ట్‌కి భారీమొత్తంలో సమాధానాలు వస్తున్నాయి. మాకు ముందుగా చేరిన సమాధానాలను ఎంపికలో పరిగణనలోకి తీసుకుంటున్నాం. నవంబర్ సంచిక క్విజ్‌కిగాను మాకు అందిన కరెక్ట్ సమాధానాల నుండి లక్కీడ్రా ద్వారా 1. ఎస్.కె.హొలాలి (చినగంజాం), 2. కె. నాగేష్ (రాజోలు) ఎంట్రీలను ఉచిత సబ్‌స్క్రిప్షన్ ఆఫర్‌కి ఎంపిక చేయడం జరిగింది. మీ సమాధానాలకు ఒక పోస్ట్‌కార్డ్‌పై రాసి *Readers Talent Test, 303, Sai Pavan Nivas, Navodaya Colony, Kukatpalli, Hyd*కి పంపండి.

Windows XP ఆపరేటింగ్ సిస్టమ్‌లో Reg_SZ అనే రిజిస్ట్రీ ఎంట్రీ టైప్‌ని రిజిస్ట్రీ స్ట్రింగ్ ఎంట్రీగా పరిగణించవలసి ఉంటుంది.

**Edited, Printed, Published&Owned by Badla Lavanya, Bandla Publicatons, H.No.2-2-1133/7/1, New Nallakunta, Hyderabad-44 and Printed at Kala Jyothi Process Ltd., Near Saptagiri Theatre, RTC 'X' Roads, Hyderabad-20.**


బేసిక్ నుండి అడ్వాన్స్‌డ్ పిసి యూజర్ల వరకు ప్రతి ఒక్కరికీ పనికొచ్చే అత్యద్భుతమైన
వ్యాసాలను, టిప్స్‌ని అందిస్తూ తెలుగు కంప్యూటర్ పత్రికా రంగంలో
సంచలనంగా నిలుస్తూ వేలాది పాఠకుల ఆదరాభిమానాలు చూరగొంటున్న
విజేతకాంపిటీషన్స్
కంప్యూటర్ ఎరా
మాస పత్రిక
మిస్ కాకుండా ప్రతినెలా రెగ్యులర్‌గా ఫాలో అవండి.
కంప్యూటర్ ఎరా స్పెషల్ బుక్స్
కంప్యూటర్ కల్పవృక్షం
ఏమాత్రం కంప్యూటర్ నాలెడ్జ్ లేని కొత్త వారు మొదలు కంప్యూటర్ రంగంలో ఇప్పటికే స్థిరపడ్డవారి వరకు అందరూ మెచ్చే విధంగా సమగ్ర సమాచారంతో తీర్చిదిద్దబడిన విశిష్ట గ్రంథం కంప్యూటర్ కల్పవృక్షం. కంప్యూటర్ గురించి సామాన్యులకు అంతగా కొరుకుడు పడని క్లిష్టతరమైన అంశాలు సైతం అచ్చ తెలుగులో ఎంతో సరళమైన పద్ధతిలో ఈ పుస్తకంలో విశదీకరించబడ్డాయి.
Rs.159
ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉపయోగించబడుతున్న విండోస్, యునిక్స్, లినక్స్ మరియు మ్యాక్ ఆపరేటింగ్ సిస్టమ్‌ల గురించి, వాటిలో లభ్యమయ్యే విభిన్న సదుపాయాల గురించి, ఇంటర్‌ఫేస్‌ల గురించి ఈ 'ఆపరేటింగ్ సిస్టమ్స్' పుస్తకంలో కూలంకషంగా చర్చించబడింది.
Rs.79
ఆపరేటింగ్ సిస్టమ్స్
Windows95
Windows98
Windows2000
DOS
UNIX
Linux
ఫైల్ టిప్స్
డెకరేట్ యువర్ పిసి
పోర్టబుల్ డాక్యుమెంట్స్
Tips
Tricks
డిజిటల్ కెమెరా
డిజైనింగ్ టిప్స్
భారతీయ వెబ్‌సైట్లు
కంప్యూటర్ ఎరా మాసపత్రికకు సంవత్సర చందా (రూ.160) తో పాటు రూ.79 విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్ బుక్, 2 సం॥ల చందా (రూ.320) తో పాటు రూ.159 విలువైన కంప్యూటర్ కల్పవృక్షం పుస్తకం ఉచితం.
చందా పంపవలసిన చిరునామా
BANDLA PUBLICATIONS
2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta,
Hyderabad - 500 044.
Ph: 27673494, Cell: 9848043787

M.R. Choudary

COMPUTER ERA - MONTHLY No. R&D/RNP/HSE-793(2006-2008) RNI NO: AP Tel/2001/7726

